TIGHT BINDING BOOK

UNIVERSAL
LIBRARY
OU_204433
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 82 S94K   Accession No. T 834

Author [illegible]

Title [illegible]

This book should be returned on or before the date last marked below.

శ్రీ

కృష్ణలీల నాటకము.

ఇయ్యది

సంపూర్ణమహాభారతము, లవకుశ నాటకములు రచియించిన

బళ్లారి పండిత, కె. సుబ్రహ్మణ్యశాస్త్రులుగారిచే

రచియింపఁబడినది.

ప్రకటనకర్త:

కుదుకూరి సుబ్బారావు,

సరస్వతీ బుక్కు డిపో,

బెజవాడ-కృష్ణాజిల్లా.

అయిదవకూర్పు 1000 ప్రతులు.

కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1929

కాపీరైటు రిజిష్టరు. పోస్టేజీ ప్రత్యేకము. వెల రు 1—4—0

ప్రకటన.

ఇందువలన సూచించుట యేమనగా నాచే విరచింపఁబడి ప్రకటింపఁబడిన ఈ శ్రీకృష్ణలీలా నాటకమునకు గల సర్వస్వాతంత్ర్యములు క్రొత్తకాపీరైటు ఆక్టుప్రకారము నాకుఁజెందియున్నవి. దీనిని భాషాంతరీకరణ మొనర్పవలయునన్నను లేక ఖేలన మొనర్పయునన్నను నాయనుమతిని వ్రాతమూలమున పొందవలెను. అటుగా స్వతంత్రించినవారలు నానష్టమునకు పాత్రులగుదురు.

బళ్ళారి,
1—7—1929. } పండిత కె. సుబ్రహ్మణ్యశాస్త్రి

శ్రీగోపాలకృష్ణాయనమః

నాంది.

శా॥ శ్రీరాజిల్ల యశోదయంకమున వాసింగాంచి కంసాదులన్
పేరారంగను జేసి పార్థసఖుఁడై వేదాంతతత్త్వంబు నే
పారన్ దెల్పుచు గోపకాంతలకు నిత్యామోదసంధానుఁడౌ
నీరేజాక్షుఁడు గోపబాలుఁ డొసఁగున్ నిత్యాయురైశ్వర్యము

శ్రీ

కృష్ణలీలనాటకము.

ప్రథమాంకము—ప్రథమరంగము

క్షీరసాగరము.

[విష్ణువు పరుండియుండును—ఇరుప్రక్కల బ్రహ్మాదిదేవతలు నిలిచి స్తుతించుచుందురు.]

(అనుబంధము 1.)

విష్ణువు—కమలాసనా! దేవనాథా! మీకందఱికిని గుశలమా? స్వర్గరాజ్యమే యంతరాయమును లేక పాలింపఁబడుచున్నదా? నీవజ్రధార దానవుల శిక్షించుటయం దజాగ్రతఁ బొందియుండదుగదా? బృహస్పతియుపదేశము నీ కామోదము నిచ్చుచున్నదా? రాకరాక మీఅందఱు నిచ్చటికివచ్చుట యేదో యొకవిశేషమును సూచించుచున్నది.

మ సురలారా! కుశలంబె మీకు, శుభమే చుట్టాలకున్, సేమమే
తరుణీవారములకున్, ప్రమోదులెసుతుల్, దైత్యుల్ నిరోధింపరే
అరుదయ్యెన్గద మీరువచ్చుట మనోహాసంబు చేకూరె భా
సురవాంఛన్వచియింపుఁ డిచ్చెద మనస్స్ఫూర్తిన్ వరాజ్ఞాసనా.

సీసమాలిక.

విష్ణు—ధరణీసురాదత్తవరహవిర్భాగముల్ గొనుచు మోదింతురే
యనఘులార?

బ్రహ్మ—క్రతువులుండినగదా క్రతుభాగములుగల్గు క్రతుకర్తలునీటి
లో హుతములయ్యె.

విష్ణు—ఏకోర్కెకై మీరలిచటికేతెంచితి రెలమి శంకింపక దెలుపుఁడయ్య.

ఇంద్రు—నిన్నుఁజూచుటకంటె నున్నదే వేరొక్క కోరిక మాకెందు నీరజాక్ష ?

విష్ణు—ఎంతప్రార్థించిన నేగుదేరని మీర లరుదేరనాశ్చర్య మమె నాకు.

నారదు—ఆశ్చర్యమంతయు నమరునీయందె, నీవెఱుగని యాశ్చర్యమేమి కలదు.

విష్ణు—పురుహూత! వేఁడుము మోక్షమైననునిత్తు నీ భక్తి మదినాకు మెప్పునించె.

మీస్తుతిజాలముల్ మీదుమిక్కిలి నన్ను అలరించెగా నేఁడు అమరులార !

నారదు—గీ. అధిపమోక్షమునింద్రుని కపుడుగలిగె,

విష్ణు—ఎట్లు నీమాట నారదా ?

నారదు—యేమిచెప్ప, తనర నా కంస శిశుపాల దంతవక్త్రులిచ్చిరి కపాలమోక్షంబు నిందిరేశ.

బ్రహ్మ—దేవా! నీపరిపూర్ణానుగ్రహము మనుష్యుల నెపుడు బాలించుచుండ మా కశుభమెక్కడినుండి రాఁగలదు ? అయినను భూలోకమున కంసాదిరాక్షసులు పెల్లుపెరిగి చెలరేగి గోబ్రాహ్మణుల హింసించుచున్నవారు, అందువలన యజ్ఞయాగాదిక్రతువు లొక్కటియు లేక మేమందరము హవిర్భాగంబులు లేక యున్నవారము.

భూదేవి—దేవా! నీయాజ్ఞచే నేను సకలపర్వతసరిత్సముద్రములవహించుచున్నదానగాని యీదుష్టకంసాదిమహాపాపులను వహిం

పంజాలను. లోకనాథుండవగు నీవే యిట్లు కన్నులుమూసికొని యున్న నింకెవ్వరికిశరణొందువారము.

(అనుబంధము 2)

వేంద్రి — రమారమణా! ఈ పితామహుండును, నీభూదేవియు నిటుల దోనలేనిచింతలపాలైయుండ నింక నాగతియేమని విన్నవించువాండను? కంస, శిశుపాల, దంతవక్త్రాదులెల్లప్పుడును నాదేవపురిపై దండెత్తుటకై యెంతయు నాలోచించుచున్నవారు. అందున కంసుండనురక్కసుండు ప్రపంచమునంతయు బాధించుచున్నవాండు. వానిదాడికి వెఱచి యహోరాత్రములు వజ్రాయుధము చేనుంచుకొని కనుఱెప్పవలె నాలోకమును రక్షించుకొనుచున్నవాండ. దేవా! నీ వీయిడుముల బాపకున్న మాకు మనుగడ కలుగదు. ఇందుకై యీకమలాసనునివేండి యతనిపురస్కరించుకొని నిను శరణొందవచ్చియున్నారము. అలనాండు హిరణ్యకశిపురావణాదుల పొలియించి మమ్మెట్లుగాపాడిన నీదయారసము మాపై బ్రసరింపఁజేయుము. నీవుగాకున్న మమ్మెవ్వరింక గాపాడుదురు?

చ. కనులకునిద్రరాదు భయకంపితమానస మూరడిల్ల దా
ఘనసురరాజ్యసౌఖ్యములు కానఁగరా వటయజ్ఞభాగముల్
వినుటకునైన లేవు బలువేడుకలేదు రమాపతీ! జగం
బనయము కంసురాయుడికి నక్కటచిక్కి తలంచిబోవ వే.

ము — పురందర శతానందులారా! భూదేవి! యూరడిల్లుఁడు. నేనిదివఱకే యాలోచించియున్నవాండను. నారదునివలన నీవృత్తాంతములనెల్ల నెఱింగి యున్నాండను. నాభక్తులై భూలోకమున నుదయించిన దేవకీ వసుదేవులమనోరథము నీడేర్ప వారినందనుండనై శ్రీకృష్ణుండనుపేర భూమియందుదయించి మీకష్ట

ముల బాపువాఁడను. మీరేమియు నాలోచింపకుఁడు. కుమారా! నాయంశమున నీయాదిశేషుఁడు బలభద్రుఁడై జనించువాఁడు. నీనిర్వాణానముదయంబునంతయు యాదవులుగ జనించునట్లుఁ జేయుము. ప్రేయసీ! ఇందిరా! యేమిట్లూరకున్నదానవు? నీసంకల్పమునగదా నామనోరథము లీడేరును? నీవు లేకున్న నాకవతారములే ఘటిల్లఁజాలవు. కావున నాకెంతయు నైదోడుగనుండి యీదేవతలపరితాపము మాన్పుము. నీవు నందగోకులమున నందుని భార్యయగు యశోదయందు జనింపుము. నీమాయచే నాకంసుని కన్నులగప్పి నన్నెత్తింగించి నాటనుండి భూలోకమున శక్తిస్వరూపిణివై నానాభక్తుల పూజలఁగైకొనుచుండుము. మఱియు రుక్మిణివై జనించి నా వామభాగ మలంకరింపుము.

బ్రహ్మ—భాగ్యము. దేవతలారా! మనమీదేవదేవుని నింతప్రార్థింతము.

(అనుబంధము 3)

ప్రథమాంకము—ద్వితీయరంగము.

మ ధు రా ప ట్ట ణ ము.

వివాహమంటపము.

[ఉగ్రసేనుఁడు, మంత్రులు, విప్రాదిసజ్జనులొకప్రక్కను, పౌరులొకప్రక్కనను కూర్చొనియుందురు. దేవకీవసుదేవులుపీఠమునకూర్చొనియుందురు. కంసుఁడు ప్రక్కన నిలిచియుండును. బ్రాహ్మణులు మంత్రాదినియమముల నాచరించుచుందురు]

కంస—బ్రాహ్మణులారా! చాలింపుఁడు మీయధికప్రసంగములు, మంత్రులారా! యీబ్రాహ్మణులకుఁ దగినబహుమతులిచ్చి యనుపుఁడు.

గాలవ—కంసప్రభూ! నేను చిరకాలమునుండి నీపురోహితుఁడను. ఇట్టి లగ్నకాలమున నాకెక్కువ బహుమానము రావలయు.

కంస—అందునకే నీకేబహుమానము నీనాఁడు రాఁజాలదు. ఊరక మాటాడకపొమ్ము.

గాలవ—చిత్తము.

బ్రాహ్మ—దేవా! నేనధ్యాపకుఁడను. నాకు—

కంస—వెఱ్ఱిబాపఁడా! నీకేమిచెప్పుడా? నీకెక్కువబహుమానము వేఱ కావలయునా?

బ్రాహ్మ—మహాస్వామీ! ఏమియువలదు.

ఉగ్రసేన—(దేవకియొద్దకు వచ్చి) అమ్మాయీ! నేఁడు నీవు నీవలచినపతితోడఁగూడి యీడులేనిమోదమందుట మాకందఱికిని సంతసమే యగు. తల్లీ! నీపతియింట పరమసాధ్వీగుణముల నెట్లు చాటించెదవో, నీ సౌశీల్యము నెట్లు ప్రకటించెదవో, కులసతీమహిమంబును వెలిపరచి పుట్టినయింటికిని మెట్టినయింటికిని మైలైనలేని కీర్తిని ఘటించెదవో? తనయా! పతినే దైవముగభావించి పతిశుశ్రూషయే మోక్షమార్గముగనెంచి, పరమపతివ్రతాశిరోమణివై వెలుఁగొందుము. అత్తమామలఁగాంచిన మముఁగాంచినట్లు కడుగారాబమున బరిచర్యం జేయుము. మఱందులయెడ పుత్రవాత్సల్యముంచి వారిఁగరుణచేనరయుము. బంధువులయందు, సంపద కలిగినప్పుడును, వారి బీదఱికము సంభవించినపుడును, సమభావనచే సహోదరప్రేమంబును ఘటింపుము.

దేవకీ! భర్త నీయెడ నెంతకోపగించినను, యెంతదూషించినను, యెంతబాధించినను పతిభక్తిని మఱువకుము. భామలకు లోకమున పతియే దైవము; పతియే వ్రతము; పతియేతపము; పతియే సర్వధర్మములని వేదములు బోధించుచున్నవి. కావున పతిభక్తిపరాయణవై యుండుము. పతి శయనించినతఱువాత శయనించి, పతి నిద్రలేవకమునుపు నిద్రలేచి, పతిభక్తిభావనమున మెలంగుకులాంగనలకు జపతపాదులన్నియు నిరర్థకములగుఁగదా? కుమారీ! రేపు తొలిజాముననే పయనము కావలయు నిన్నిదినములు బోషించితిమి. పెంచిపెద్దజేసితిమి. ఇపుడు నీపతివెంటఁ బంపుచున్నారము ఇఁక మమ్ములమఱచిపొమ్మా. పుత్రికావాత్సల్యమున నిన్ననుపజాలకున్నను మన సనాతనధర్మముచే పుట్టినింట నుంచికొనగూడమిచే నిన్నుఁ బంపుటకెంతయో మనసు రాయి జేసికొని పంపుచున్నారము. అమ్మా! నిన్ను మేమెంత కోపగించియుండినను మఱచిపొమ్ము. బుద్ధిగఱపుటకై యెంతశిక్షించియుండినను వాటినెల్ల మనసునుంచకుము. నీజన నీజనకుల నప్పుడప్పుడు స్మరింపుము. పోయిరమ్ము. మఱల పుత్రవతివై మధురాపట్టణమునకుఁ జేరుదువఁట లెమ్ము. మాయన్న కంసుఁడు నిన్ను బదిలముగా వీడ్కొని రాగలఁడు.

సీ. ఘనభక్తినిండార కని యుత్తమామల
కెలమి శుశ్రూషల సలుపుమమ్మ
పతిని దైవముగాగ భావించి యెప్పుడు
పతియాజ్ఞజవదాట వలవదమ్మ
తోడికోడండ్రు నీ తోబుట్టువులఁబోలె
సుదతిరో! బలుప్రేమఁ జూడుమమ్మ

పరిచారికలఁగన్న నిరుపేదలనుఁగన్న
కన్నపుత్రునిఁబోలెఁ గాంచవమ్మ
గీ. అతిథిపూజల మదినెందు నరయుమమ్మ
పరుషభాషలనెవ్వఁడు పలుకకమ్మ
దేవకీ! మాకు సత్కీర్తి తేగదమ్మ
పోయిరావమ్మ శుభముల పొందుమమ్మ.

వసుదేవా! ఈబిడ యేమియు తెలియని ముగ్ధ, బాల, కావున దీని కరుణచే నరయుము.

వసుదేవ—అయ్యా! తమయానతిమేరకు వర్తించెద. గృహస్థాశ్రమ ధర్మములఁ గొన్నిటి మీవుఁబోలు ధర్మజ్ఞులవలన వినియున్నాఁడను. మీయుపకారము నే నెన్నఁడును మఱువను.

చ. కరుణను బ్రోచితయ్యా, యుపకారము మీరెగదయ్యా, నీవు నా
దరమున కన్యనిచ్చి గృహదానము చేసితివయ్యా, నీకృతజ
మఱతునెటయ్యా? నీతనయ మన్నన ప్రేమను పెంతునయ్యా మ
మ్మిరుపుర నాశిషంబులను నిచ్చి మహోన్నతిపంపు మయ్యరో!

దేవకి—అయ్యా! మీ యుపదేశము నన్నెంతయు కృతార్థునఁ జేసెను. నే నెటు మిము బాసిపోవఁగలను? ఆత్మసుఖంబుల నించుకైన గణింపక, యాయాసముల లెక్కింపక, కడుప్రేమచే పోషించి, విద్యాబుద్ధుల నేర్పిన జనకుల బాసి యెట్లు పోవుదును? తండ్రీ! నే నెంతయు ముద్దుగా పెంచుచున్న నామ ద్రుమలతింక గర్భవతిగా నున్నదిగదా? దాని నెట్లు డించిపోవుదును? ఓసఖులారా! రా యంచలారా! నా కిఁక సెలవిండు.

సీ. కడుప్రేమ నన్నింత కాలంబు పాలించి
దయను పెంచిన తల్లిదండ్రులార!

తోడునీడలఁబోలె తోఁబుట్టువులఁబోలె
నను బ్రోచిన సఖీజనంబులార!
నేభుజించినగాని నిర్మలదాడిమీ
ఫలములఁగొనని యోచిలుకలార!
నడయాడు నేర్పుల నాకుబోధించిన
న్నలరించు నో రాజహంసలార!

గీ. నేఁడు మిముఁ బాసి పతియింటి కేగుదాన
మమతమరువంగవలదు నో మాన్యులార!
హరిణశిశులార! గురులార! యమలులార!
కరగ నాకింక సెలవిచ్చి పనుపుఁడయ్య.

ఉగ్రసేన—కుమారీ! మఱల కొలదికాలములోనే నిన్నుఁ గాంచెదము కదా? యోచింపకుము. నీ పెంపుడుజింక ప్రసవించినవెంటనే నీ కావృత్తాంతముఁ దెలియపరచెదను లెమ్ము. శుభముగ పోయిరమ్ము. మీగురువులకును వందనీయులగువారి కందరికిని నమస్కరింపుము. నీవును జక్కనికుమారునితోఁ గూడి నీజింక నాదరింతువఁట లెమ్ము.

దేవకి—(అందఱికిని నమస్కరించును, ఆశీర్వదింతురు.)

(అనుబంధము 4)

ప్రథమాంకము—తృతీయరంగము.

అ ర ణ్య ము.

[ప్రవేశము: కంసుఁడు సైన్యముతో. రథముపై దేవకీవసుదేవులు.]

(అనుబంధము 5)

కంస—సైనికులారా! మీమీశిబిరముల నిచ్చట నే నిలుపుఁడు. ఇదె మధ్యాహ్నముకావచ్చెను. చండభానుఁడు చండతరకిరణుండై

పాంథులను, వనతరుబృందములను నెంతయు బాధింపఁజొచ్చెను. ఆతపము కనులకు మిఱుమిట్లుగొలుపుచు తేఱిచూడ రాకయున్నది. సమస్తదిశలు శూన్యములై కానవచ్చుచున్నవి. ఎండమావులు తమనడబెడంగుచే పైపైఁ బాఱుచు బాటసారుల నెంతయు వంచించుచున్నవి. కానిండు, ఈసూర్యుఁడు మిగులపొగ డెక్కి మింటవిఱ్ఱవీఁగుచున్నవాఁడు. తొల్లి హిరణ్యకశిపు రావణాదులు వాని కండకావర మణఁచియున్నను మిడిదేరి మఱల మఱల "మత్సమోనాస్తి" యని నన్నింతయైన లెక్కగొనకున్నవాఁడు. మీమీరథతురఁగపదాతుల నందలి విస్తారవృక్షచ్ఛాయలయందు విడియునట్లుచేయుఁడు. వెనుక వచ్చుచున్నరథమునను న్న దేవకీవసుదేవుల నదె యక్కడ గాన్పించుచున్న లేమావికాంతారమ్మునడించి వారికి యనువగు నుపచారములఁ జేయ తగినసేవకుల నియోగింపుఁడు. నాశిబిరముసైతము వారి విడిదిదాపున నుండునట్లు చేయుఁడు. పొండు. నే నీవృక్షచ్ఛాయలఁ గొంచెము విశ్రమించివచ్చెదను.

సైనికులు—భాగ్యము.

(నిష్క్రమము.)

కంస—ఆహా! నాపేరు విన్నమాత్రమున సకలగీర్వాణబృంద మదే జగత్ప్రళయమని భావింతురు. ఇఁక భూలోకమన్ననో నా కరతలమునకుఁజిక్కి సముద్రమందలి తరంగములవలె తల్లడిల్లుచున్నది. ఆదేవేంద్రునిఁ గడతేర్పవలయునని యతిదృఢప్రయత్నముల నేఁజేసియున్నను నావిష్ణువు వానికి సైదోడుగ నుండుటచేత నాయుద్యమ మంతటితో నెఱవేఱదయ్యె. ఇంక నచిరకాలములో మొదట నాహరిని హరించుటకై దండు

విడలవలయునని యున్నవాఁడ. అపుడిందుఁకు మృతప్రాయుఁడే కాగలఁడు. ఏప్రయత్నముచేతగాని కార్యము నెఱవేర్చినగదా పురుషసింహుఁ డనఁబోలును? అయిన, నన్ను లోకులందఱు దుష్టకర్ముఁడని పరిపరి నిందింతురు. నాచెయిదములకై నాయెదుట నాడకున్నను లోలోననొచ్చికొనుచు నన్నెంతయో నాడికొందురు. వదరికొననీ, శునకములూళలు సింగంబును ప్రతారించునే? ఇఁక నాముదుసలితండ్రియో ఇదిధర్మము, ఇదియధర్మము, న్యాయము, అన్యాయ మని యెప్పుడుచూచినను మూలనుఁగూర్చొని వదరుచుండును. ధర్మమనఁగనేమి? అధర్మమనఁగనేమి? మంచిమాటలకు మామిడికాయలురాలునే? మత్తేభేంద్రపరంపరలపై నెక్కిన హార్యక్షుంబుపగిది లోకులపైనెత్తి కసిదీరచక్కాడి, బాధించి, వేధించి, సంహరించి, తల్లడిల్లునట్లుచేసినఁగదా కంసుఁడన్న లోకంబులన్నియు నిర్విణ్ణములగును? "మెనకేనాప్యుపాయేన ప్రసిద్ధః పురుషోభవ" యనిగదా నీతిశాస్త్రము ఘోషించుచున్నది.

(లోపలధ్వని-అనుబంధములోనిపల్లవి. 6)

అహా! ఇదియేమి? నారదుఁడు వచ్చుచున్నట్లున్నది? రానీ చూచెదనుగాక.

[ప్రవేశము—నారదుఁడు హరిగానముఁజేయుచు]

(అనుబంధము. 7)

నారద—ఆహా! ఏమి యీకంసుఁడు క్రోధానలమూర్తియైయున్నవాఁడు? వీనితో మాట్లాడ వలయునన్న భయమగుచున్నది. అట్లైన నా కార్యము సఫలమగుటెట్లు? కాని.

(అనుబంధము. 8)

కంస—నారదా! రమ్ము. కూర్చొనుము. (అనఁగా నారదుఁడు దూరముగా కూర్చొనును) నారదా! సమీపమునకు రమ్ము.

నారద—కంసరాజేంద్రా! దూరమేమియు లేదు. ఇక్కడనే యుండెదను. నీకు సేమమా ?

కంస—"సేమమా?" యేమట్లడిగెదవు? క్షేమముగాక అక్షేమము కలిగించువాఁడెవఁడు ?

నారద—భాగ్యము. ఇంకే కస్తూరియడుగను. ఏమి కడుసంతోషముతో కూర్చొనియున్నావు.

కంస—నారదా! సంతోషము నాయదిగాక యింకెవరికి గలుగునా ?

నారద—నిజము సంతోష మొక్కటియే గాదు. ప్రపంచమే నీయది. కాని యెచ్చటికి నీప్రయాణము ?

కంస—నా చెలియలగు దేవకిని మా మేనత్తయగు వసుదేవుని పురముఁ జేర్చివచ్చెదను.

నారద—(నవ్వును)

కంస—నారదా! ఏమి నవ్వెదవు ?

నారద—నవ్వువచ్చిన నవ్వితిని.

కంస—అకారణహాస్యమా ?

నారద—అకారణమేల ? సకారణమే.

కంస—ఎవరు కారణము?

నారద—నీవు.

కంస—నేను కారణమా? ఎట్లు?

నారద—నీవుగాకపోయిన నీబుద్ధి.

కంస—నాబుద్ధియా?

నారద—అదియుగాకపోయిన నీయవివేకము.

కంస—నారదా! ఏమి నీమాటలు చిత్రముగానున్నవి! నా యువివేక మేమి?

నారద—చంపు పగవానినిఁ దానై వెతకి కొనిపోవుట యవివేకము కాదా?

కంస—నాకు పగవాఁడెవఁడు?

నారద—ఇంకెవ్వరు? నీ చెలియలగు దేవకియే.

కంస—నా చెలియలు నాకు పగదాయి యెట్లు?

నారద—ఆమె కాకున్న నామెగర్భమున జనించు నష్టమపుత్త్రుఁడు నీకు పగవాఁడు కాఁగలఁడు.

కంస—నారదా! మానవుఁ డనఁగ నేమి? నాకు శత్రు వనఁగ నేమి? పురందరాదులు తమయాండ్రమంగళసూత్రముల చేతనంచుకొని యనవరతము నన్ను స్మరించుచుందురు. నిర్భీతిగ చెలరేగి భువనసముదయంబుల నదమదమొనర్చు నీమత్తగజేంద్రమున కొకపగవానిఁ గల్పించితివా? నీబుద్ధి నీస్వాధీనమైయున్నట్లు లేదు.

నారద—నాకు బుద్ధిస్వాధీనము లేదా? నీయదృష్టము నీకు స్వాధీనమున లేదా? నీకు శత్రువై జనించువాఁడు మానవుఁ డనుకొంటివా? అతఁడు మానవుఁడు కాఁడు. రాక్షసుఁడు కాఁడు. వాచామగోచరుఁడు. దుష్టశిక్షకుఁడు. శిష్టరక్షకుఁడు. వేదాంతవేద్యుఁడు. దేవుఁడు. నీకొఱకయ్యె మీ దేవకిగర్భమున జనించువాఁడు.

కంస—వానిపే రెయ్యది? వాఁ డేల నాకొఱకై జనించును? సవిస్తరముగాఁ దెల్పుము.

నారద—నాకు దీర్ఘసంవాదమున కవకాశము లేదు. నేను బ్రహ్మలోకమునకు పితామహుఁ జూచుట కేగవలయు, ఒక్కరహస్యము

చెప్పెదవినుము. ఏమన దేవతులందఱు నారాయణునితోఁ మొఱపెట్టుకొనగా నాదేవదేవుఁడు నిన్నును, నిన్నుఁబోలిన వారిని సంహరించుటకై నీసహోదరీమణియగు దేవకిగర్భమున జనించువాఁడంట. నేను మొన్ననే వైకుంఠమున నీయుదంతము వింటిని. విన్నసంగతి నీకుఁ జెప్పితిని.

కంస—నారదా! నన్ను బెదరించెదవా? నారాయణుఁడా నన్ను సంహరించువాఁడు? వాఁడు చెప్పినమాత్రముననే యీకర్ణకంటకములగుమాటల నీ వెట్లు వింటివి? నీవును నాప్రతిపక్షులతోఁ జేరితివా? నీకేల బుద్ధి చాలదయ్యె? అప్పుడే యీజలమ్మగ్రమగు కేశవునికి మదీయ ప్రతాపప్రభావంబు నేల యెఱిఁగింపకపోయితివి? నిన్నుపేక్షించినందుకుగదా నీ వింత నిర్లక్ష్యభావమున సంచరించెదవు?

(అనుబంధము 9)

సీ. క్రతుసంతతులనార్చి వ్రతసంతతులనోర్చి
ఘనతమించుట యింతకనెనో లేదో?
కలవాణులనమించు లలనామణులమించి
వెలనారులనుసేత వినెనో లేదో?
ఖలవాదములమీరి యిలవేదములదారి
నడలింప బలువంతకడెనో లేదో?
అలపొంద జనబృందముల సందరానట్టి
యిడుములబడద్రోయ తెలుఁగ లేదో?

గీ. నన్నుఁగన్నాఁడొ యేమంచునున్నవాఁడొ?
తెలియకన్నాఁడొ తెలిసియే పలికినాఁడొ?
పుట్టనున్నాఁడొ యీహరి పుట్ట లేదొ?
బుద్ధిచెప్పుము నారదా! యుద్ధమేల?

నారద—(స్వగతము.) అయ్యో? ఇది యేమి గ్రహచారము నాకు? చెప్పవచ్చిన వీఁడు నన్నే కోపగించుచున్నవాఁడు. (ప్రకాశముగా) ప్రతాపశిరోమణీ! నావలన తప్పేమియు లేదు. నేనా విష్ణువుతో నీవిషయమంతయు స్తోత్రముఁజేసి చెప్పియున్నాను. నీమహిమ యెట్టివారికిఁ దెలియునా?

చ. జలమట వానియిల్లు జలజాతమటంచు మరివానియూలు నా
జలజభవుండటంచు సుతుఁడు పారజలంబట వానియంగ మా
జలజవినేత్రు డాజలవిచారుఁడు నీఘనవిక్రమంబునన్
తెలియఁగజాలునే మదిని దివ్యపరాక్రమ కంసచంద్రమా.

కంస—భళిరే నారదా! నీవుకదా నామెచ్చునకు వచ్చువాఁడవు.

నారద—నే నిఁక వెడలివచ్చెదను.

(అనుబంధము 10)

(నిష్క్రమించును)

కంస—(కొంచెమాలోచించి) ఆహా! నేఁడెట్టి యుదంతము వినఁగంటిని? ఇన్నిదినములు సముంచితవిఖ్యాతమై లోకశాసనమును కొనవ్రేలియుందిడుకొని సకలరాజరాజకిరీటమణిదీధిత పాదారవిందుఁడనై యున్న నాకు నేఁడు కర్ణకంటకములగు "శత్రు" వనురెండక్షరములు వినఁగలిగెగా? అందును నెందో యెచ్చటనో కాక నాప్రియసోదరియందు నాశాత్రవుఁ డుదయించుచున్న నిదియేమి విపరీతమనవలయు? ఆగీర్వాణులు తన సన్నిధానమున మొఱయిడినమాత్రముననే యా నారాయణుఁడు నన్ను సంహరింప సమకట్టెగా? వాని నామిత్రులిదివఱకే సమయించియుండిన నాకింత భీతియుండదుగదా? లేక నారదుఁ డేమైన నాకనలేని భయవిభ్రాంతిగలిగించుటకై యీకల్పనాకథను పన్నియుండునా? ఇట్టి యుపోహావార్త కల్పించుట కితని కేమియక్కర? ఇదియథార్థమనుటకు సందియము

లేదు. ఆహా! ఈదురంతశాత్రవచింతారోగము కుదుర్చుకొన్నఁ
గదా నామది కించుకయూరటగలుగును? నే నిప్పుడే నాశత్రు
సర్పమున కాధారమగు నాదేవకీవల్మీకము నట్టె ధ్వంసముఁ జేసి
నామనశ్చింతబాపికొందునా? అయ్యో! నాకెట్టిపాపబుద్ధి
కలిగెను? నాకుఁ దోఁబుట్టువై నే కడుగారాబమున బెంచిన చెలి
యలై నే నెంతయుఁగూర్చు సోదరియైన మాదేవకిని నేను కడ
తేర్పవలయు ననెడిబుద్ధికలిగెగా? అకటా! యెంతపాపమున
కొడిగట్టితిని? ఔరా! ఈతుచ్ఛమగు పిచ్చిపామరమనువిష
మును వెదఁజల్లి నాజీవితమును పాడుఁజేసికొనఁబోలునా? చెల్లెల
గుఁగాక తల్లియగుఁగాక! తనయాపదలకు మూలమగువస్తువును
పరిమార్పకుండుట ధీమంతునిలక్షణమగునా? కట్టా! నాయొ
క్కని మనుగడకై యెవరో చెప్పినయొకకల్లవృత్తాంతమును విని
నాముద్దుసోదరిని ఖండింపఁబూనుట యగునే? ఆవెతకై తల్లి
దండ్రిలోకక్షణమైనజీవింపఁగలుగుదురే? నారదునివాక్యములు
తథ్యములైనను నాశత్రువును తుదముట్టించుటకై వేఱొకయు
పాయముగలుగదా? (కొంచెమాలోచించి) ఆహా! వేరేమియు
నాలోచన పాల్పడదుగదా? ఏమిసేయుదు? ఔరా! దాక్షిణ్య
మును,గరుణను యోచించిన ప్రయోజనముండునే? మాయింట
నుంచక పరునియింటికిఁబంప యోగ్యమైన యొకయాడపడు
చుకై తుదలేనిదుఃఖసాగరమును నీదవలయునా? ఇతరులయిం
టికి బంపుటకుమారుగా యమునియింటికే పంపెదనుగాక. నా
కెంతయు బల్లెముఁబోలె బాధించుచెల్లెలున్న నేమి? చన్న నేమి?
ఇదియేనిర్ధారణము. మున్ముందురానున్న నాప్రాభవకీర్తిచంద్రిక
కింతరాయకరధ్వాంతసముదయ మేమివచ్చినను, మేరుమం
దరము లడ్డపడినను మత్కార్యసాహసము ను వదలను. మాన

వ. హీనములై మానవుని యభ్యుదయలక్ష్మీలతాలవిత్రము లై, ప్రసిద్ధబాలికావిమర్దనమునకై యొక్క కరుణా, దాక్షిణ్య, ప్రేమములను తుచ్ఛభూతములను మదీయ ధైర్యవిజ్ఞానఖడ్గంబుచే నాశనమొనర్చెదను. కార్యసాఫల్యసంతోషరాజ్యమేలెదను. క్రౌర్యసాహసపరాక్రమములను కరతలామలకముగాఁ గొనెదను. దిఙ్మండలాంతరాళంబుల నెందును కంసుఁడను నామమంత్రంబును జాటెదను. సకల గీర్వాణస్తోమంబుల దుఃఖద్యుమంబుల నాపాదామాతి నలచెదను. మత్క్రోధ ప్రళయానలజ్వాలలకు నీభువనంబుల నాహుతిఁ జేసెదను. ఇదే వెళ్ళెదను.

(అనుబంధము 11)

(పాడుచు నిష్క్రమము.)

ప్రథమాంకము—తురీయరంగము.

అ దే య ర ణ్య ము.

[ఒక వృక్షచ్ఛాయయందు దేవకీ వసుదేవులు కూర్చొనియుందురు.]

(అనుబంధము 12)

వసుదేవ—ప్రేయసీ! దేవకీ! చూచితివే యీ కాంతారము? చూపరులకు నెంతయో వింతఁగొలుపుచున్నది. ఈ గిరికందరముల నుండి ప్రవహించెడి సెలయేర్లు తమ జలబిందువులచే మార్గశ్రాంతులకు కడుంగడు శీతలసుఖ మొసంగుచున్నవిగదా? లోకమున బుద్ధిశక్తి లేని యీ నదీనదములే పరోపకారమొనర్చి తాము కటికటాలఁ బడియైనను ప్రజలకు సంతసముఁ గలిగించుచుండ నీ లోకు లెంతయేని పరోపకారముఁ బూనరుగదా?

దేవకి—నాథా! నిజము. లోకమున దైవమిచ్చిన బుద్ధిగలవారికంటె బుద్ధిలేని వస్తువులే మేలుగాఁ దోచుచున్నవి. అంతయేల? మనమిప్పుడు కూర్చొనియున్న మఱ్ఱివృక్షమునుఁ జూడుము. మనము మధురాపట్టణమునుండి యెంతదవ్వరుదెంచినను మనకు మార్గాయాసము నింతేనిఁ దోపనీయక యాసూర్యాని రాయిసికిఁ దనపర్ణములసాచి మనలను గాపాడుచున్నది.

వసుదేవ—బాగుగానుగ్గడించితివి రమణీ! ఏమి సూర్యుఁ డపరాంబుధిఁ గ్రుంకుచున్నవాఁడు కంటివే?

సీ. అపరదిక్కామినీ విపులకేశభరంబు
పై నొప్పునరుణంపు పద్మమనఁగ
గగనరామామణి సొగసారు మొగముపైఁ
బొలుపారు కుంకుమబొట్టనంగ
భూసతి కనకాద్రి పుత్త్రికునాడింప
ప్రక్కఁగట్టిన కెంపుపతకమనఁగ
దేవాంగనలుచూడ దివి యందుకట్టిన
ముద్దారు మాణిక్యముకుర మనఁగ

గీ. సర్వకాలంబు వెలిపెడి చక్రమనఁగ
మంత్రియోగులు పూజించు యంత్రమనఁగ
పరగుబలుకెంపుదీపు భరణియనఁగ
పశ్చిమాంబుధిఁ గ్రుంకెడు భానుఁగంటె.

దేవకి—ఔను. అప్పుడే సాంధ్యరాగము కనుపించుచున్నది.

వసుదేవ—ఇఁక మనము పయనము సాగించుట మేలనితోచుచున్నది. ఏల మీయన్న కంసుఁడింకను రాలేదు?

దేవకి—(అటునిటుచూచి) అదిగో! దూరమున వచ్చుచున్నట్లున్నది.

[ప్రవేశము:—కంసుఁడు ఖడ్గము నెత్తి మహాకోపముతో పాడుచు.]

(అనుబంధము 13)

[కంసుఁడు దేవకీదేవిని జడపట్టి యీడ్చి ఖడ్గముపై కెత్తి చంప ప్రయత్నించును. వసుదేవుఁడు భయభ్రాంతుఁడగును.]

దేవకి—(గడగడ వణఁకుచు) అన్నా! అయ్యో! అయ్యో! ఏమిః నన్నుఁ జంపసాహసించితివి ?

కంస—నీవు చెల్లెలైననేమి? నీగర్భమునుండి నాకు శత్రుఁడగువాఁడొకఁడు జనింపఁగలఁడఁట. కావున నిన్ను సంహరించి శాత్రవబాధ లేకుండఁ జేసికొనియెద.

దేవకి—అన్నా! ఎవరుచెప్పిరి? ఏ బాలిశుఁడు చెప్పెను? అట్టివారి మాట విని నన్ను సంహరింపఁజూచెదవా ?

(అనుబంధము 14)

కంస—ఎవ్వరననేల? ఎవ్వరో యాకసమునుండి చెప్పియున్నారు. నేనేమిసేయుదు? నీ ప్రాప్తి యిట్లున్నది. నిన్ను మానను.

(అని ఖడ్గము పైకెత్తును. దేవకి "నాథా; నాథా" యని మూర్ఛఁ బోవును.)

వసుదేవ—బావా! ఏమి యీ విపరీతము? నీ ముద్దుసోదరిని సంహరింపఁజూచితివే? ఇప్పుడేగదా, అతి సంతోషమున మమ్ము ఉపరిని నూఁగుదేర్చుటకై నీతండ్రి నిన్నంపెను? ఇంతలో పిట్టపిడుగున నీ కిట్టి దుర్బుద్ధి రాఁజెల్లునే? ఇదెక్కడి మాట? ఆబైలుమాటలనా నీవు నమ్మినది? అట్టిమాటలకై యెంత ఘోరకృత్యముఁ జేయఁ బాల్పడితివి? అయ్యో! అన్నవైన నీవు చెల్లెలికి మాడలిచ్చుటో, వస్త్రముల నొసంగుటో, కనక భూషణంబు లర్పించుటో, యివన్నియుమాని వాటికన్నిఁటికిని

ప్రతిఫలముగా నీ చేవేత యీ సుకుమారికంఠంబు ద్రెంపఁ జూచెదవా ?

ఉ. అన్నవు నీవు చెల్లెలికి నక్కట మూఁడలు చీరలిచ్చుటో !
మన్ననసేయుటో, మధురమంజులభాషల నాదరించుటో
మిన్నులమోప్రతే నిజము మేలని చంపకుమన్న, మానిరా
వన్న, సహింపుమన్న, తగదన్న, వధింపకుమన్న వేడెదన్.

కంసు—ఛీ ! వేమాటలేల ? తన్ను బాధించు పగవాఁడు జనించుచుండఁ నేను దాఁకి యుండి వానిఁగడతేర్చుసాహసోద్యమముఁ జేయక యూరకుండుదునంటివా ? కావున నవశ్య మీమెను వధించెదను. నీవేమి చెప్పెనది ?

వసుదేవ—(కంసుని చేతులు పట్టుకొని) కంసరాజేంద్రా ! నామాట లాలించి పిదప నీయిష్టము వచ్చినట్లు చేయుము. మేమిఱువురము నీచేతిలోని వారము గదా ? మృత్యువనునది వచ్చు వేళ యెవ్వరడ్డపడినను రాకమానదు రానివేళ యెందఱెంతలు దానినిఁ బ్రోత్సాహపఱచినను రాఁజాలదు. ఇట్టిదానికై స్త్రీహత్యాపాతకమునకు నీవుఁబోలువివేకశిఖామణు లొడిగట్టుదురే? అంతను యెందో యూరుపేరులేని సామాన్యకామినినిఁ జంపుటయా ? ఏకోదరమున రక్తము నర్థము గాఁ బంచుకొని నీమేనితోఁడఁబుట్టిన సహోదరినిఁ జంపుటయే ? అయ్యో ! యిట్టి వెడఁగుమాటల విశ్వసించెదవే ! యెవరోయొకరు ప్రమాణపద్ధతిలేక, కారణముఁజెప్పక, వ్యర్థప్రలాపంబు లాడినమాత్రమున నే యామాటలు వేదవాక్యములనుకొని "నాకొక శత్రువు జనించు"నని భవాదృశధీరశిఖామణి పరితపింపఁబోలునే? అట్టిశత్రువు జనించుననియే నమ్మెను. అట్టివానితో సమసంగ్రామంబున ఘోరాహవోర్విఁ బోరాడి శాత్రవునిఁ దునుమాడి

జగన్నుతమైన సత్కీర్తిని వడయుటగదా ధీరశిఖామణుల కెన లేని భూషణము? ఆ చెప్పినవారిమాటలు తథ్యములని దేనిఁబట్టి నమ్మవలయు? అట్టిసందేహాస్పదవాక్యములను చెవినిడి కన్ను లారఁ మన్నింపుమని వేఁడెడి నీచిన్ని చెలియలిని కన్నాకు వధింప నెంచుట నీకు పిదప పశ్చాత్తాపముఁ గలుగఁజేయదా? కావున నీకార్యము మానుము. వివేకము తెచ్చుకొనుము. కోపముచేఁ జేసినకార్య మెట్టివానినైనను వగనొందింపక మానదు.

మ. చెలియల్, కన్నియ, ముద్దరాలు, అబలా సీమంబె చింతించు ని
ర్మల, దీనిం బయలాడు మాటలకునై మర్యాదఁబోఁగొట్టి, స
త్కులజాతుండవు, పుణ్యమూర్తి వకటా! కోపంబు పాపంబు నె
చ్చెలి నోహో తెగ వ్రేయ పాడియగునే చింతించు భోజేశ్వరా?

కంస—వసుదేవా! నాకా నీతి నేర్పెదవు? నీయట్టివారికి పదివేవురకు నీతి నేర్పెదను. బయలాడు వాక్యములని యెంచకుము. చెప్పనేవలయు నన్నఁ జెప్పెదను. ఆ నారదమహామునీంద్రుఁడే యీ యుదంతము నాకు దెలిపెను ఇది విశ్వసనీయమో యవిశ్వసనీయమో నీవే తెలిసికొనుము. ఎక్కడిచెల్లెలు? కార్యసాధకులగువారికి బంధు వావి వరుసలు, మానావమానములు నెంచఁదగునే? ఇట్టియొకయాఁడుదానికై చింతించిన నాప్రాభవ జీవితఫలవృక్షము మంటికో నశింపదా? పొమ్మూరక.

వసుదేవ—ఆహా! నీయట్టినీతి నీయట్టివారికే తెలియును. తల్లి, తండ్రి, చెల్లెలు, అన్న, తమ్ములని భేదములేక చరించు మహానీయునకు నేనేమి చెప్పగలను? ఇప్పుడు శత్రుబాధకు తాళలేనివాఁడవు రేపు దండధరునిబాధ కెట్లు తాళుదువు? కటిక సాయిమైన నీఘోరకృత్యమునుఁ జూచి మార్దవము వహించును గాని నీమానసము మార్దవము వహింపదయ్యె. ఈ ధర

ణీ రాజ్యము శాశ్వతమని నమ్మకొని, ఘోరరౌరవనరక దాయకమని యెంచక, పరమహేయహింసాకార్యమని గణింపక, దీనిఁగాంచిన నీతలిదండ్రుల మనస్సంతాపదవానలంబు నించుకయైన శంకింపక, చెలువారు సిందుపేరిమంపు చుట్టములలో నెక్కుడగు గారాబుతోఁ బుట్టువేయని యొక్కింత సంశయింపక, మహాపాతకావాచ్యనిందాకృత్యమని గణింపక, సకలజనభూషణాయమానంబగు కరుణారసంబును మదినింతయేనిఁ గొనక, దురాశాపిశాచావేశితుఁడవై కన్ను మిన్నుఁ గానక, యస్మదీయనీతివాక్యంబులఁ బాటింపక, కట్టా! యంతకంతకు దుర్మదక్రోధావిష్టుఁడవై, "పాహి" యని పాదంబులపైఁబడిన పరమసాధ్వీమతల్లియగు నీ ఇల్లాలినిఁ జంపనెంచితివే? నీరాజ్యమును, నీప్రభుత్వమును, నీసంపదయు, నీదేహప్రాణంబులును స్థిరంబులని నమ్మితివా? ఇది నీ వెంటవచ్చునా? మాంధాత హరిశ్చంద్రాదు లెందరీభూమి నేలిరి. వారొక్కరైన నీభూమిని వెంటఁగట్టుకొని పోవలేదు గాని నీవుమాత్ర మీ సకలభూమండలము నెచ్చటనుఁ గదలాడకుంట నీవెంటఁ బెట్టుకొనిపోయెదవు గాఁబోలు !

సీ. నిరతసత్యప్రౌఢి ధరణి నేలిన హరి
శ్చంద్రుఁ డీధరఁ బాసి చనఁగలేఁడె
ఎల్లలోకము లేలి యెసఁగు శ్రీనలరాజు
తనవెంట భూమినిఁ గొనుచు చనెనె
కృతయుగంబున కలంకృతిఁ జేయు మాంధాత
శిరిమూటఁగట్టుక సరుగఁగనెనె
జలధి సేతువుఁగట్టి యలరారు శ్రీరాముఁ
డుర్విపై నిప్పుడు నున్నవాఁడె

గీ. ఎందఱెందఱో రాజులు నేగినారు
ఒక్కరును వెంటఁగొనిపోవ రుర్వితలము
నీవు మాత్రము రాజ్యంబు నీకు శిరియు
తలను కట్టుక పోదువో ధర్మహృదయ॥

ఎవ్వరుతేరని నిర్జనారణ్య ప్రదేశమునందు నెంచి నీ వెంట నమ్మి వచ్చిన చుట్టంబుల నట్టేట ద్రోసెదవే? నీవు బలిష్ఠుఁడవైనఁ గానిమ్ము, నీకు నే వెఱువను. ధర్మపద్ధతిని నీతిమార్గమును చెప్పకమానను. ఇంతకుమీఱివచ్చిన మాయిరువురిప్రాణంబులఁ గదా నీవుకొనెదవు? అవి తృణప్రాయములు. నేఁడుగాకున్న మఱునాఁడైన చనఁగలవు. ఇంకేమిచేసెదవు? నామాట లిప్పుడేల గ్రహించెదవు? పరలోకంబున యమయాతనలఁబడి ప్రాణంబులుపోక పరితపించి పరితపించి తనకులాడునప్పుడైన యెఱుఁగఁగలవు ఈపాపకార్యము నివొక్కఁడవాచరించినను, యెవ్వరెఱుఁగకుందురని యోచింపకుము. సత్యమార్గమవలంబించిన సూర్యుఁడును, సకలదిక్కులును ధర్మదేవతలైన నెఱుఁగరా? కానిమ్ము. మమ్మిరువురను వధింపుము.

సీ. నమ్మివచ్చినవారి నట్టడివిఁ జంప
తెలియ దెవ్వరికంచుఁ దలపకయ్య
కలుషకార్యముకోడి, చలియించి తపియించి
దీపించుఖడ్గంబు తెలియ లేదె
నీచేత కార్యముల్ నిత్యంబుచేయించు
తొలిజన్మకర్మంబు తెలియ లేదె
జగముల రక్షించి సర్వంబు భరియింపఁ
గల ధర్మదేవత తెలియ లేదె

తే. గీ. పరగ నీయాత్మ, నాయాత్మ, పావనాత్మ
నిత్యజీవాత్మ, సగుణాత్మ, నిర్గుణాత్మ
అఖిలదేవాత్మ, సత్యాత్మ, అంతరాత్మ
నిరతకాలాత్మ, పరమాత్మ, యెఱుఁగ లేడె.

కంస— ఈగుడ్డిబెదరింపులకు నే బెదరెదననితలంచితివా? చాటలు కొట్టి పిల్లులబెదరించుట యెన్నడు నేర్చుకొంటివి? యముఁడఁట! నరకమఁట! వాఁడెవఁడు? కొత్తయముఁడా? పాతయముఁడా? మత్ప్రౌఢవీక్షణములఁ బరితపించుచు నేఁ జెప్పినట్లు మదీయశాసనమున వర్తించుయమునినా నా ముందర కొనియాడెదవు? ఆ యమునకు యముఁడను నేను కానా? ఇఁక పేలిన మీ పాణములు దక్కవు. నా శత్రువును నేలఁబెట్టి కాలరాచుట నాకెంతయుఁ గర్తవ్యము. దానికై యెట్టిసాహసమైనఁ జేసెదను. ఊరక నిష్ప్రయోజనముగ స్త్రీని వధించెద ననుకొంటివా? యోచించి యోచించి యెందును దాటఁగానక నాకొక దుర్నివారుఁడగు శాత్రవుఁ డుదయించుట కెంతయు సహింపఁజాలక యిట్టిసహోదరీమారణకృత్యమునకు సాహసించితిఁగాక యిట్టి వివేకము తెలియక కాదు. ఏమో బంధువని నీ నీచసల్లాపముల వినగల్గితిఁగాక నాయశక్తియని యెంచకుము.

వసుదేవ—(స్వ.) ఏమో మార్గమునకు వచ్చుచున్నట్లున్నది. చూచెదగాక. (ప్ర.) కంసరాజేంద్రా! ఇదొక్కటియే నీకును నాకునుఁ బ్రథమపరీక్షణము. నీకు శాత్రవబాధ లేకుండునట్లును సహోదరీమారణపాపము రాకుండునట్లును నే నొక్క చిన్ని యుపాయముఁ జెప్పెద. అప్పుడైనను నీవు చేయునది ధర్మమో యధర్మమో బయలుపడగలదు.

కంస—చెప్పుము. తొలుతఁజెప్పుము. మదీయఖడ్గధార దుర్వార వ్రిఠిపక్షకంఠసీమయం దనువఁబడి విజయలక్ష్మిని చేకొనుటకై యెదురుచూచుచున్నది గాని చేతగానియొక్కఁయబలను చక్కడి లోకమున సాటిలేని యపకీర్తి నొందుటకై వేచియున్న దనుకొనకుము. ఏది యాయుపాయము ? వచింపుము. నిర్భీతిగ వచింపుము.

వసుదేవ—ఇట్లడుగుము. యుక్తియున్న గైకొనుము. మూర్ఖ్యము మాత్రము వదలుము. నీచెలియలి యష్టమగర్భముగదా నిన్ను సంహరించునని నారదుఁడు చెప్పెనని చెప్పితివి?

కంస—అష్టమగర్భమనియే చెప్పినట్లున్నది; (ఆలోచన నభినయించి) కాని యది దృఢమని నమ్మఁజాలను. కావున నే గర్భమైనను సరియే.

వసుదే—కానిమ్ము. అయిన నీమెకు జనించు ప్రతిశిశువును జనించినవెంటనే నీకప్పగించెదము. నీవేమైనఁ జేసికొనుము. ఇంతకై నీచెలియలిని వధించునంత యావశ్యకతయేమి?

కంస—సరియే! (కొంచెమాలోచించి) నీయుపాయము బాగుగనే యున్నది. అయిన మీరాశిశువులఁ దప్పక నిత్తురనుట కేమ త్తరవాదము ? కావున నిది యెన్నఁటికిని సరిపడదు.

వసుదేవ—అంతయేల? అంతవఱకు మేమిఱుపురము నీభవనముననే యుండెదము.

కంస—కల్ల. గ్రహచారసమయమున నెవ్వరి కెట్టిబుద్ధికలుగునో యెవ్వరెఱుఁగుదురు?

మ. తనయుఁడు కీడునెంచు, తనధర్మపుపత్నియె యవగించు, తా జనకుఁడె మోసగించు, సహజాతుఁడు దుండగమెంచు తన్నుగాం

చినజనయిత్రి శత్రువు చిక్కులఁబెంచు, విరోధకాలముం
దనరినవేళ బంధువులతాల్మిని నమ్మఁగరాదు ధారుణిన్.

కార్యముపట్ల నేను యడమచేతిని కుడిచేతిని నమ్మువాఁడనుగాను. అందును మీ రాముదుసలియగు నుగ్రసేనునితో మొఱ పెట్టుకొంటిరా నా కార్యమంతయు విఫలమగును. కావున నేన మందు పుత్రులను ప్రసవించువఱకు మాత్రము మిమ్ము కారాగృహమున నుంచెద. పిదప విడిచెద.

వసుదేవ—కంసరాజేంద్రా! ఇది న్యాయమా?

కంస—ప్రేలకుమింక. వచించినది వచించియే యున్నాఁడను. మిన్ను విఱిగి పైబడినను వెనుదీయను. సేవకులారా!

[ప్రవేశము—సేవకులు.]

వీరిద్దరిని మధురాపట్టణమునకుఁ గొనిపోయి కారాగృహమునందుంచునపుడు. వీరిరక్షణమున మిక్కిలి జాగరూకులై యుండుడు. తప్పితిరా మీ మెడలు మీవికావు. కొని పొండు వీరిని.

(నిష్క్రమింతురు.)

శ్రీ

కృష్ణలీలనాటకము.

ద్వితీయాంకము—ప్రథమరంగము.

కారాగృహము.

[శృంఖలాబద్ధులై దేవకీ వసుదేవులుందురు.]

(అనుబంధము 15)

దేవకి—దైవమా! నాయట్టినిర్భాగ్యురా లెవరైన జగతినుందురే? ఎవరైనకష్టముల ననుభవింపవలసివచ్చినఁ దమపగవారినుండికదా యనుభవింతురు ? నా కట్లుగాక నాకూర్మియగ్రజునుండియే వినరాని కనరాని కష్టములుగల్గెగా? పురాకృతపాపఫల మెంతగలదో కన్న కసికందువులఁ గనులారజూచుటకైనం బ్రాప్తిలేదయ్యెగా? అకటా! కంసునిఁ బోలిన కఠినాత్ముఁ డెవ్వడైన నుండునే? ఏమియు నపరాధ మెఱుఁగని నెత్తురుకందుల కన్నుల తెరిచి తెరవని చిన్నిపాపల నించుకైనఁ గనికరంబులేక వధించి యేఫలము ననుభవించెను? నాథా! నాఁడేల నీ వాకంసుని వేడికొంటివి ? ఆనాఁడే వానినిశితఖడ్గధారచే నేవధింపఁబడియుండిన నిట్టి పుత్రశోకము గన్నులారఁ దిలకించుకష్టము నాకు లేకుండుగదా ? ఒక్కరుకాదు. ఆరుగురిని. చిలుక పిల్లల బాపురుగాని కప్పగించినట్లయ్యెనే? ఈపాపాత్మురాలి కిన్నికష్టములు చాలవని, మొన్న యేడవగర్భమునైతము గర్భస్రావరూపమునఁ బోయెనుగదా ? ఇపుడు మాత్రము సంపూర్ణగర్భవతినై

యుండి యేసుఖము లనుభవింప నున్నదానను? కన్నసుతుల ముద్దాడి, వారి ముచ్చట లాలించి, మనసార ముద్దిడుభాగ్యము లేదయ్యెగా? ఇంక నేమనంజాల. గర్భవతినై యీఘోర కష్టముల చూడంజాల. ఈజనించుశిశువును కంసుని కరవాలధార కర్పింపంజాల.

వసుదేవ—ప్రేయసీ! ఏమి చింతిల్లి యేమి ప్రయోజనము? తొలిజన్మంబుల నెన్ని శిశుహత్యలం జేసియుంటిమో యాపాపఫలము నిప్పు డనుభవించుచున్నారము. అయినను నా దేవదేవుం డా శ్రీహరి మనమొర నాలించి మనకష్టముల కంత్యము చేయగలండు. ఊరడిల్లుము.

[ప్రవేశము:—నలుదిక్కుల నుండి, యీశ్వరుండు, బ్రహ్మ
ఇంద్రుండు, నారదుండు మొదలగువారు]

ఈశ్వర—దేవా! శ్రీరమణా! దేవకీదేవిగర్భమునుండి వెలువడుము. నీకై, నీరాకకై యెదురుచూచుచున్న మమ్ము గాపాడుము. జనార్దనా! బ్రహ్మచే లోకముల సృజింపంజేసి యేకంటకంబులు రాకుండ నన్నిజగముల రక్షించు దయామయుండవుగదా నీవు? నిర్గుణుండవై, నిరంజనుండవై, నిస్సహాయుండవై యెల్లవేళల నెల్లదిశల నెల్లలోకములం గుక్షియందిడుకొని మత్స్యకూర్మాదియవతారములొంది పరిపాలించువాండవుగదా నీవు?

మ. గురుపాఠీనమవై, జలగ్రహమవై, క్రోడంబవై, శ్రీనృకే
సరివై, భిక్షుకుండవై, హయాననుండవై, బ్రహ్మదేవతాభర్తవై
ధరణిన్ రాముండవై దయాగుణగణోదారుండవై లోకముల్
పరిరక్షించిన నీకు మ్రొక్కెద మిలాభారంబు వారింపవే.

బ్రహ్మ—కమలానాథా! నిన్నుం గొల్చినవారికి జననమరణములు లేకుండంజేయు నీకు బుట్టుక యొకటిగలదా? లోకవిడంబ

నార్థమై జనన క్రీడావిలాసంబుల నటించెదవుగాక! దుష్టజన దవానలంబున దహింపఁబడుచున్న లోకముల భవత్కరుణాపాంగ వీక్షణ సుధారసమున చల్ల జేయుము.

క. మృచ్ఛిలియున్నది లోకము
నిచ్చలు కంసాదిఖలులు నిర్దయులేపఁ
మచ్చిక కావంగవలయును
విచ్చేయుము తల్లి కడుపు వెడలి ముకుందా.

ఇంద్ర—దేవా! ఇన్నిదినములు హిరణ్యకశిపునిబారినుండి మమ్ము రక్షించితివి. బలిచక్రవర్తి విక్రమ మణచి నాకు స్వర్గరాజ్య మిచ్చిగాపాడితివి రావణకుంభకర్ణాదులచే వధింపరాని యవస్థకు లోనైయున్న సర్వలోకముల దయామతివై పాలించితివి ఇపుడు కంసాదిదానవు లిడు నిడుమలపాలైయున్న మమ్ము నీవుబ్రోవకున్న మరియెవరుబ్రోచువారు! పరమపురుషా! ముకుందా! దేవకిగర్భమునుండి దయచేయుము.

సీ. రాగదే యోదేవ రాజీవదళనేత్ర
రాగదే విమలేందిరావిహార
దయచేయవే దైత్య చయనాశ జగదీశ
వైకుంఠపురవాస మందహాస
అవతరించవె దివ్యనవనీరదశ్యామ
కౌస్తుభమణిధామ కాంతనామ
విచ్చేయు గోవింద వినుతతాపసబృంద
భక్తాభయానంద వరముకుంద
గీ. మాధవా! లోకమంతయు బాధజెందె
కరుణగావవె బ్రోవవే కనులగనవె

ఎంచి యాదుష్టకంసు వధించి మించి
సంచరింపఁగరాగదే సదయహృదయ.

నారద—గోవిందా! సమస్త సురులు యాదవులై జనించియున్నవారు. భూభారము దినదినమునకుఁ గడుహెచ్చుచున్నది. నీరాకకై యెదురుచూచు భూసతీరత్నమును మన్నవచే నారయుట కిదియే తరి. విచ్చేయుము. తల్లీ! దేవకీదేవి! నీభాగ్యవిశేష మెంతశ్లాఘనీయము? కరయోగులకైనను, జ్ఞానులకైనను, జపతపాదులఁజేయు కర్మయోగులకైననుఁ బొందరాని శ్రీహరి సాక్షాత్కారపుణ్యము గంటివి. అమ్మగో! ఆ శ్రీధరుఁడు నీగర్భవాసమున నున్నవాఁడు. ఉదయించి నీదుఃఖముల బాపు వాఁడు. చింతిల్లకుము. ఊరడిల్లుము.

మ. తల్లి నీయుదరంబులోన త్రిధాసపూరుషుఁ డున్నవాఁ
డల్లిపుట్టుడు కంసుచే భయమింత లేదు నిజంబు మా
కెల్లవారికి భద్రమయ్యెడు నింక నీకడు పెప్పుడున్
చల్లగావలె యాదవావళి సంతసంబును పొందగన్.

(అందఱు నిష్క్రమింతురు.)

(ఒక శబ్దము పుట్టును. అనేకవిద్యుత్ప్రకాశములతో గొప్ప వెలుతురు గలుగును. దానియందొక వ్యక్తి శ్రీవిష్ణుమూర్తిగా నుద్భవించును. దేవకీవసుదేవులు దిగ్భ్రమనొంది చూచి, సంతసించి, సాష్టాంగదండప్రణామంబులఁ జేయుదురు.)

వసుదేవ—దేవాధిదేవా! సుప్రభావా! గోవింద! ముకుందా! నీలమేఘశ్యామా! నీదయావలోకనమున మా తాపత్రయముల బాపుము. నేను సంసారసుఖముల నపేక్షింపను. ఐశ్వర్యములఁ గాంక్షింపను. రాజ్యము నాశింపను. నిత్యమై, నిరుపమాన

నై, నిర్దుఃఖమై వెలరారు మోక్షసుఖమొసఁగి కాపాడుము. కాపాడుము.

దేవకీ—లక్ష్మీవల్లభా! లోకవల్లభా! దీనశరణ్యా! కంసునిచే బాధితులమై గత్యంతరము గానక నజస్రము నిన్నే ధ్యానించుచున్న మాపై దయరావించి, చల్లఁగపాసించి, కృపాకటాక్షము నించిగద మాకు సాక్షాత్కరించితివి? పుండరీకాక్షా! భవదీయ సచ్చిదానందస్వరూపమును గన్నులార తిలకించెదమన్న మా యిరువురి నేత్రములకు సాధ్యముగాకయున్నది. శ్రీవరదా! జ్ఞాననేత్రములనొసఁగి తనివిదీర నీమూర్తినిఁ గాంచు పరమభాగ్యము దయచేయుము. దేవా! శ్రీచాంచల్యమునకోరినగోరానిదియైనను నీకోర్కె ఫలింపఁజేయుము. వాచామగోచరముగు, కౌస్తుభభూషితముగు, లక్ష్మీసన్నిధానముగు, నీదివ్యప్రభాదేహమును నొక్కపరి గాంచి మాజన్మ సాఫల్య మొందెదము. నారాయణా! భవద్దర్శనభాగ్యమబ్బుటచే నీచెరసాలయే వైకుంఠధామముగును. ఈధూళీధూసరితప్రదేశమే మణిమయసౌధముగును. త్రివిక్రమా! పురుషోత్తమా! అనాథులమైయున్నవారము. నీవుతప్ప శరణాంతరముఁ గాంచనివారము. బ్రోవుమా. కరుణింపుమా.

విష్ణు—దేవకీవసుదేవులారా! ఇదె మీకు జ్ఞాననేత్రముల నొసంగితి. ఒక్కపరిఁ దిలకింపుఁడు.

వసుదేవ—పరమాత్మా! నీకరుణారసమేమని కొనియాడుదుము? నీదివ్యతేజోమయాంగమునుఁ గాంచితిమి. ధన్యత మించితిమి. సారసలోచనా! భవదీయమూర్తినిఁ గాంచిన యీనేత్రములు మఱల బ్రపంచమునుఁ జూడకుండఁ జేయుమా.

విష్ణు—పావనులారా! మీరు తొలిజన్మమున నన్నంతయో యారాధించితిరి. మీ యిరువురిలో నీవు పృశ్నియను నొక కామిని. నీవు సుతపుండను మహానీయుఁడవు. మీరు ఘోరకాంతారమున నన్నుఁగూర్చి యద్భుతరీతిఁ దప మొనర్చితిరి. మీభక్తికి మెచ్చి నేను మీకు సాక్షాత్కరించితిని. అపుడు మీరు దివ్యమోక్షపదవినిఁ గోరక నాయట్టికుమారుఁడు కావలయు నని వేడితిరి. మూఁడుజన్మములయందు మీకుఁ గుమారుడనై నేనే జనించునటుల మీకు వరం బొసంగితి. మొదటిజన్మమున పృశ్నిగర్భుఁ డను పుత్రుఁడనై మీకు జనించితి. రెండవ జన్మాంతరమున అదితికశ్యపులుగా జనించిన మీకు నేను వామనావతార మొంది పుత్రసుఖ మొసంగితిని. ఇపుడు మూఁడవజన్మమున దేవకీవసుదేవులుగా నుద్భవించిన మీకు నేను శ్రీకృష్ణుఁ డను కుమారుఁడనై జనించితి. మీ రేమియు నాలోచింపకుఁడు.

చ. పొగలకుమమ్మ నీకు వరపుత్రుఁడనై జనియింతునమ్మ నీ
పగతునిఁగంసుఁద్రుంచి మిము బంధవిముక్తులఁ జేతునమ్మ మీ
కగణితసంపదల్ గలుగునమ్మ మహోన్నతమోక్షసౌఖ్య మొం
దఁగనగునమ్మ నిత్యప్రమదంబున వెల్గుదువమ్మ దేవకీ.

వసుదేవ—దేవా! కంసుఁడు మాకు జనించుకుమారులందఱిని క్రమముగా వధించెను. నిన్నుఁ గాపాడువిధాన మెట్లో తెలియకున్నది.

విష్ణు—మీ రేమియుఁ జింతింపకుఁడు. ఇదివఱకే యీ మెగర్భమున వృద్ధిగాంచుచున్న నాయంశమగు నాదిశేషుని తేజమును రేపల్లెయందు రోహిణీ యనెడు యాదవాంగనగర్భమున నుంచి జనింపఁ జేసి యున్నవాఁడ. ఆ యేడవగర్భమే యీమెకు

గర్భస్రావమైనదని మీరనుకొనుచున్నది. నా యోగమాయ యా రేపల్లెయందు యశోదా దేవిగర్భమున జనించియున్నది. నీవు నన్నిపుడే రేపల్లెకుఁ గొనిపోయి యాయశోద ప్రక్కన పరుండబెట్టి యామె స్త్రీశిశువు నిచ్చటికిఁ గొని తెమ్ము. దానిని కంసుఁ డేమియుఁ జేయఁజాలఁడు.

వసుదేవ—దేవా! ఇది యెట్లుసాధ్యమగును? పాదము కదల్పనేరకుండ సంకెలలు వేయబడియున్నవి. ఈయర్ధరాత్రిమున నేబోవు నపుడు కంసునిభటు లెవరైన ననుఁగాంచినఁ దప్పక నాశనము వాటిల్లును. ఇదియుఁగాక యపారమగు యమునానది నెట్లు దాటుకొనను? ఎఱుకలేనితనమున నే నింతప్రశ్నించినందు కైనను క్షమింపుము.

విష్ణు—నీ వేమియు భయపడవలదు నీకీసంకెల లుండనేరవు. ఎవ్వరు నిన్నుఁ దిలకించినను నీ కేయపాయము రాకుండ నేఁ గాపాడె దను. యమునానది నీకుఁ దారి యివ్వఁగలదు. వేయేల? నీ కేయంతరాయమునుఁ గలుగదు. ఇదే నే నిప్పుడే లోకసా మాన్యమగు బాలుని రూపమును గైకొనియెద. (వసుదేవుని సంకెలలూడిపోవును. సేవకులు మూర్ఛనొందెదరు. విష్ణురూ ప మదృశ్యమైపోవును. ఒక చిన్ని బాలుఁ డుదయించగా దేవకి వానినెత్తుకొని ముద్దాడును.)

వసుదేవ—(కడుసంతోషముతో) సతీరత్నమా! తెమ్ము. మనభాగ్య ఫలమును తెమ్ము. మనమోక్షఫలమును తెమ్ము. మనదేవదేవుని తెమ్ము. ఒకతూరి గన్నులారతిలకించి నాకిమ్ము.

దేవకి—(బాలకుని నెత్తుకొని) అహా! ఈబాలుఁడు, సచ్చిదానందశీ లుఁడు, భాసురకపోలుఁడు నాచేత ముచ్చటలాడ భాగ్యము నోచనైతిగా? కటకట! గదయైయె కంసుఁడు, కులపాంసనుఁడు

నాకన్నబిడ్డల సన్న్యాయముగ నాకు లేకుండఁ జేసెనే? రమా
రమణా! నా కేలసంతానఫల మిచ్చితివి? అట్టి గొడ్రాలైపడి
యున్న నా కీదుఃఖ ముండియుండదుగదా ? ఆ చింతవంతయు
మఱచి యీ కుమారరత్నమునుఁ దిలకించి ధన్యతగాంచ నెం
చితినిగా ? అట్టిభాగ్యము నాకుఁ గనిపించికనిపింపకపోయెగా?
ఓ కుమారా! సూరజితమారా! నీవు వటపత్రమునశయనించి
సమస్తలోకముల నీనేత్రవిలోచనమునఁ గలిగింపఁజేయలేదా?
అదితిదేవి యంకపాళిపై శయనించి కరంబు నలంకరించి, ము
ద్దులనించి, మురిపెము వహించి, వామనుఁడను పేరుచే నాకు
కొంతయు నందరాని మోక్షపదవి నొసంగ లేదా ? కౌసల్య
ముద్దులబాలుఁడవై, జానకీమనఃరాముఁడవై తలిదండ్రులఁ గృ
తార్థులచేయలేదా? ఇపుడు నే నొనర్చిన యపరాధమేమి ?
ఇంతలో ననుబాసెదవే? నిన్నుఁ గన్నులార నింకను చూడ
నైనను లేనుగదా? నీ ముద్దుమాటల నా కెపుడు వినిపించె
దవు? నీ యాటపాటల నెవ్వ డాలింపఁ జేసెదవు ? నాయం
కపాళిపై శయనించి "అమ్మా" యని యెవ్వడు ముద్దు
లొలుక బిలిచెదవు ? అన్నా ! పోయి వచ్చెదవా ? మరల
నీజననిని గాంచెదవా ? లేక యీజన్మముల నింతయే
ప్రాప్తియా ?

సీ॥ వటపత్రశాయివై బహులోకముల నెల్ల
కనులవిప్పినయంత కనఁగ లేదె?
అదితియంకముఁ జేరి యల వామనుండవై
చెలువారముద్దుల చిలుక లేదె?
ముదమార కౌసల్యముద్దులరాముఁడై
యసమభాగ్యము నామె కొసఁగలేదె?

చూచిచూచకమున్న నాచిరుపాప నఱ
భాయుట నాపాపఫలముఁగాదె?

గీ॥ రాజనముపాల భక్తసంతానశీల
జగదవనలోల సత్కృపాసారజాల
అభ్రసమనీల సుకుమార తాలవాల
బాలగోపాల సుకపోల భాగ్యశాల.

వసుదేవ—దేవీ! శోకించిన నేమిప్రయోజనము? ఎంతశోకించినను మనప్రాప్తి యింతయే. ఏయుపాయము రాకుండ నీకుమారుఁడు రేపల్లెయందు రక్షింపఁబడుచుండ నాక్షేమవార్త వినియైనను సంతసింపవచ్చునుగదా? ఇందీకంసునిబారి కప్పగించి మనకన్నులెదుట—అకటా! తలచుకొన్న నెట్టి రాగుండియైన నీరగుగదా—అట్టి తలవరాసి శత్రుప్రయుక్తినఁ గోరరాసి ఘోరకార్యముఁ జూచుటకన్న మేలుగదా? తరుణీ! మనకీయెనలేని యెవ్వరికిలేని, సుకుమారుఁడు, మారుఁడు, మారజనకుఁడు కుమారుఁడుగానున్నను సమీపించివచ్చు భాగ్యముసహిత మనుభవింప నదృష్టము కలుగదయ్యె. కటా! మముబోలిన హతభాగ్యులుందురే? తొలిజన్మమందలి ఫలమునకు చింతించిన యేమిప్రయోజనము? లెమ్ము ధైర్యము పూనుము. బాలునిమ్ము. అదే యర్థరాత్రము మీఱుచువచ్చె.

(అనుబంధము 17.)

దేవకి—అయ్యో! చేతికివచ్చినఫలము ననుభవింప నేరకున్నదాననే! ఆజన్మము దుఃఖములకు నిలయముగు నాయట్టి నిర్భాగ్యురాలి కట్టిభాగ్యమేల లభించును? పాపఁడా! నాచిన్నితేఁడా! నాయట్టి పాపాత్మురాలిగర్భమున నేలజనించితివి? అకటా! గర్భమునకలిగిన కన్నకుమారు నొకక్షణమాత్రము రక్షింపఁ

జాలనితల్లి నెందైనవింటిమే ? ఎంతదరిద్రులైనను దమపుత్రులనెందైనఁ బారవేయఁజూతురా ? బాలకా ! పోయిరమ్ము. మరల నిన్నుఁజూచుట సంభవించునో సంభవింపదో కాని యిదే యొక్కమాట వచించెదరు. ఎప్పుడైనను నీతల్లిని స్మరింపుము. నాముద్దులయ్యా ! నీకు మార్గమున శుభమయ్యెడు. అలనాఁడయోధ్యాపురిలో పితృవాక్యపరిపాలన మొనర్చుటకై యడవికేఁగు శ్రీరామచంద్రున కేయాశిషములు నాకౌసల్యామహాదేవి యొసఁగెనో యాయాశిషములు నీకుఁగలుగుఁగాక. ఆమృకండుమహాముని తనసందనుఁడగు మార్కండేయుని చిరఁజీవిత్వముఁగోరి తప మొనరింపబంపునపు డేవరముల నిచ్చిబంపియుండెనో యాశుభములు నీకు గలుగుఁగాక (ముద్దిడుకొని యిచ్చును.)

వసుదేవ — (శిశువును తీసికొని) అన్నా ! రమ్ము. నీకు జాతకర్మనామకరణాదులనైనను చేయుటకున్న శక్తి లేని యీతండ్రి నేమియుఁ గనలకుము. కనులు తెరవని చిన్నిపాపని నెందో పారవైచెడు నిష్కరుణుఁడని దూరకుము. విధిలేక కంసునికి వెఱచి నిన్ను దూరమున విడిచివచ్చెదగాని వేరనిఁ దలఁపకుము. పెరిగి, పెద్దవాఁడవై కడిదిఱేఁడవై మరల నాయొద్దఁ జేరుము.

సీ. పుత్రరత్నమ ! నిన్నుఁ బుట్టినంతనె యెందొ
పారవైచితినఁచు దూరకన్న
కన్నబిడ్డల నిటు కాపాడి బ్రోవలే
నట్టితండ్రికి నేల పుట్టితన్న
సొంపార నీముద్దు ముద్దుల వాలించు
నట్టిభాగ్యము నోచనైతినన్న

అన్నరో! సురల నిన్నెన్నఁడు జూతుమో
కనులార నిప్పుడే గాంతుమన్న

గీ. యిప్పుడు నొకసారి నీముద్దు నీయవన్న
తల్లిదండ్రుల నెప్పుడైనఁ దలపుమన్న
ఎందు శ్రీహరి నిన్ను రక్షించునన్న
పోయిరావన్న శుభములఁ బొందుమన్న.

(ముద్దిడికొని) దేవతాసార్వభౌములారా! వనదేవతులారా! పుర కాంతారములారా! రేపల్లెయందలి దేవుళ్లారా! యీపసి బాలునిఁ బాలింపుఁడు.

సీ. కలువలచెలికాని కనువాని నీబాలు
నేలరే ఘనలోకపాలులార!
కలుములదేవిసంగడికాని సుకుమారు
నరయరే సారదయాళులార!
తొలిపల్కులనుమించు తొలిపాప కపాప
బ్రోవరే కరుణతభవ్యులార!
వెలలేనివలపుల వలరేని గన్న యీ
చిరుతను గావరే సిద్ధులార!

గీ. సరసనదులార! గిరులార! తరువులార!
మానివరులార! హరులార! మాన్యులార!
సతతగతులార! శ్రుతులార! వ్రతతులార!
మాదుగోబాలు ఘనలీలు మనుపుఁడయ్య!

(నిష్క్రమము.)

ద్వితీయాంకము—ద్వితీయరంగము.

మధురాపట్టణము-రాజాస్థానము.

[కంసుఁడు, వక్రనాసుఁడు, అఘాసురుఁడుఁ ధేనుకాసురుఁ డను మంత్రులు మొదలగువారు నుందురు.]

కంస—మంత్రులారా! సచివచంద్రులారా! భూమండలంబంతయు మదీయశాసనమునకు లోనయ్యె. ఇఁక మనము దేవలోకము నిర్జించుటకై తగుసన్నాహంబుల సలుపవలయు. నామిత్రులగు జరాసంధ, శిశుపాల, దంతవక్త్రాదులకు నదంత మిప్పుడే చెప్పిపంపవలయును వారందఱు నెప్పుడీభూలోకము నున్నత్తుగ మ్రింగెదమని యూహటించుచుందురు. అస్మదీయాంగీకారమునకయ్యే యింతకాల మూరకున్నవారు. కావున మన మందఱముఁ జక్కగ పర్యాలోచించి దండయాత్రకు సేనలసిద్ధపరుపవలయు. మీ రిపుడే జరాసంధాదులకు నొకపత్రిక వ్రాయుఁడు. ఇదియుఁగాక మొన్న కళింగదేశమునకుఁ బంపఁబడిన సేనానులా దేశమును జయించినవార్తఁబంపియున్నారా?

వక్రనాస—దేవా! ఆసేనాపతులింకను రారైరి. వారు జయమే యొందిరనుట కొకసందియము కలదే? ఏలినవారిసేనాపతుల కపజయము గలుగుట జగము తల్లక్రిందగుటయే గదా?

అఘాసుర—ప్రభువతంసమా! ఒక్క వృత్తాంతమును బకాసురుఁడు దేవరవారి కెఱిఁగించునటుల చెప్పి పంపియున్నాఁడు. వాఁడుండెడిగంధమాదనపర్వతప్రాంతమున బ్రాహ్మణులుమిక్కిలి జన్నములు చేయుచున్నారనియు, నాయజ్ఞములయందు హవిర్భాగముఁ గొనుటకై దేవతలువచ్చి విఱ్ఱవీగుచున్నారనియుఁ జెప్పిపంపియున్నాఁడు.

కంస—ఏమి! యేమి! ఆబాపలు దుర్మదాంధులై నన్నుగాదని దేవతులకునై జన్మములు చేసిరా? మంచిది. వారికిఁ దిటిపెపుతిండివలన గర్వము తలకెక్కఁగాబోలు. మీ రిప్పుడే యాబకాసురునకు వారినందఱిని నలచి, కలఁచి ద్రొక్కించి మ్రందించి, సంహారించునటుల నాకట్టడిఁ బంపుడు.

ధేనుక—దేవా! ఈ జన్నిగట్టులగు బాపఁలెంత వెఱ్ఱివారలు? దేవుఁడనఁగ నీకంటె నెవఁడు? విష్ణువనఁగ నీకంటె నెవఁడు? శంఖచక్రములు లేవుగాని యా చక్రివే నీవుగావా?

కంస—ఛీ ఆమాటనకుము. వానికొక్కచక్రమే యుండునది. నే నన్నో వేనవేలు చేయించియున్నాను.

ధేనుక—అయిన మీరే విష్ణువు.

కంస—సందేహమేమి? విష్ణువు? విష్ణుపితామహుఁడను. మఱియు పలికిన విష్ణుప్రపితామహుఁడను. నేను వానివలె దొంగతనిఁ జేయుదునా?

అఘాసుర—రాజేంద్రా! మన ప్రజలందఱిని దేవాలయములయందు మీప్రతిమల పూజించునటుల నేర్పరచి యున్నాను.

కంస—భళిరే! భళిరే! నీవుగదా నామది కెక్కువాఁడవు?

[ప్రవేశము: సేవకుఁడు.]

సేవక—దేవా! పరాకు. కారాగృహమున మనదేవకమ్మ చిన్నబిడ్డను కనినది.

కంస—మీరు శీఘ్రమునఁ బోయి యా శిశువుతోడ వారినిఁ దోడుకొని రండు. పొండు.

సేవక—భాగ్యము.

(నిష్క్రమము.)

కంస.—ఇదియేగదా యెనిమిదవగర్భము ? దీని నుపేక్షింపరాదు. దీనినిప్పుడు చక్కాడిన నా కెదురెవ్వరుగలరు ? ఆహా ! పురుషప్రయత్నమునకు నసాధ్యముగలదే ? ఎట్టి యసాధ్యకార్యము లైనను ప్రేల్మిడి సాధింపనగునుగదా?

[ప్ర. దేవకి వసుదేవులతో సేవకుఁడు.]

సేవక—దేవా! మీయానతిమేరకు వీరినిఁ గొనితెచ్చియున్నాను.

కంస—(దేవకిని సమీపించును.)

దేవకి—అన్నా! క్షమింపుము. నాపై దయరానిమ్ము. ఇది నీ కోడలగుఁగాని యల్లుఁడుకాఁడు. నాయష్టమగర్భమున జనించిన పుత్రుఁడుగదా నీకుఁబగవాఁడని వింటివి? ఇది నాపుత్రుఁడు కాదు. పుత్రికయగుగదా? దీనిని వధింపవలయుననెడి పగయేల ?

ఉ. అన్న క్షమింపుమన్న, తగదల్లుడుగాదిది, మేనకోడలా
మన్న నసేయుమన్న, విను మానినిఁజంపుట రాచవాడిగా
దన్న సుకీర్తి నెమునగదన్న, మహాత్ములుపోవు త్రోవ బో
వన్న, భవత్సహోదరిగదన్న నినున్ శరణంబువేడెదన్.

కంస—అవియన్నియుఁ గట్టిపెట్టుము. దీనినా విడుచుట ? పుత్రుఁడో పుత్రికయో. నీయెనిమిదవచూలు నాకు మారకమనివింటిని. కాన విడువను. ఊరక శిశువునిచ్చి యూవలనిలువుము.

దేవకి—అయ్యో ! సహోదరుఁడవే ? నాకోరిక యింతమాత్రము చెల్లింపరాదా ? కట్టా! నా గర్భమునకుఁజిచ్చు పెట్టితివి. నా యార్గురునందనుల వధించితివి. అంతట తనివిదీరక నొక్క యాడుపడుచు, అబల, కశిగందువును సైతము చంపయత్నించెదవే ? అన్నా ! నీ మదికేల కరుణగలుగదు ? నా పాశఫలము ల్లుండి యిన్నిలననవలయు ? ఆహా ! చంపెడి పగవాని కైననిం

చుక యక్కటికము కలుగుఁగాని నీకుఁ గలుగకున్నదిగదా ?

(అనుబంధము 19)

అన్నా! నిను చెఱఁ గొడ్డి వేఁడెదను. నాకు పుత్రికాభిక్షమిమ్ము. నిన్ను చీరలిమ్మని వేడను, సొమ్ములు కావలయునని యపేక్షింపను. మణిమయమందిరమ్ములు కట్టించియిమ్మని కోరను. భూములిమ్మని ప్రార్థింపను. ఈ కన్నియకుఁ బ్రాణదానమొసంగుమని ప్రార్థించెద. ఇంతమాత్రము చెలియలిపై కరుణించినఁ దప్పగునా ? అయ్యో! ఒక్కరిని కాదు. ఆఱుగురిని నీకు బలియిచ్చితికదే ? ఇంకను తనివిదీరలేదా ? ఈచిన్నబిడ్డపైన కనికరము లేకున్నమానె గాని నీసహోదరిపైనైనను కరుణగలుగదా ? అకటా ! పశువులనరికి రక్తమాంసముల విక్రయించు కటికవాఁడైన నొకపరి తనకసువునందు దయవహించును గాని నీవు కావుకావుమని వాపోవు పసికూనలయాక్రందనమునైన వినక ఖండించెదవే ? నా యుదొక్క ప్రార్థనముఁ గైకొనుము.

సీ. ఇన్నాళ్ళు చెరసాల కన్నహింసలఁ బెట్టి
నంతైన సంతోషమలర లేదె
కన్నీరు మున్నీరుగా మేము శోకింపఁ
గటికమానస మింతకఱుగ లేదె
కన్నులు తెరవని చిన్నిపాపల నీకు
బలియిచ్చి తదితృప్తి గలుగ లేదె
నేఁడిదే నీమేనకోడలే వేడదే
యీడులేనికరుణఁ జూఁడవలదె

గీ. మానుమా యిఁకనైన నీకూనఁగనుచు
మాన నీపాదమానసే మానమాన

హీనమా, విధానమ, నీపరిమానమాన
మానదీన మానినిఁగను మానవేశ.

నాపుత్రిని నాకిమ్ము. ఇదె నీచరణములపైఁబడి వేడెద. (అని కాళ్ళపైఁ బడును.)

కంస—ఛీ. ఆవలపొమ్ము. (అని కాలఁదన్ని) అల్లుఁడు కాడఁట మేనకోడలఁట ఎవ్వరైననేమి? నే చంపనే వలయునని ప్రతిన పట్టిన యాప్రతిన విడచుట నా జాతకమున వ్రాయనిపని. దాసిని విడపించుట నీకుఁ గాదుగదా నిటలాక్షునకైనను శక్తి చాలదనుకొమ్ము. ఎన్నఁడు నీశిసువులు నాకు శత్రువులని నారదుఁడు వచించెనో యాదినమే నీతనయులు నాఖడ్గధారకుఁ జిక్కినవారే. నాకు నీవు చెల్లెలివి కావు. నేను నీ కన్ననుగాను. నీవు నా ప్రాణంబులకై జనించిన మారివి. పగదాయివి. ఘాతకివి. నిన్ను సంహరించి నాకులమును నా మానసమును నిష్కల్మషముగా నొనరించెద. మితిమీరి పల్కిన నీవును నీపెనిమిటియు మృత్యుముఖమునకుఁ జిక్కినవారనుకొమ్ము. నన్నిఁక "యగ్రజా!" యని సంబోధింపకుము. నే నగ్రజుఁడను కాను. నిన్ను నీతనయులను పొలిపుచ్చుటకై జనించిన ప్రేతనాయకుఁడనుకొమ్ము.

(అనుబంధము 20)

దేవకి—ఓరీ! ఇంత బతిమాలుచున్న నీసోదరిని చరణాహతిఁ బడద్రోసితివా? మదాంధా! ఎన్నఁడన్నిన నీయవయవంబులు దిక్కులేక మహావ్యాధిచే నుడి సంధిబంధములు వీడి పురుగులుబడి శ్మశానంబున కాకంబులు సైతమంటక కుళ్లి, దుర్గంధముకట్టి ముఱిగిపోవుగాక. నీచాత్మా! ఆపుబిడ్డలకన్నీరన్న నూరకపోవదు సుమా. పుట్టినింటిని గల్చికాని చల్లారదు. నేను నీపా

లికి మారినైతినిగదా? ముందు నీకు రాఁబోయెడి దురవస్థను నీ నోట నుడువుచున్నాఁడవు. అటులనే కానిమ్ము. నీపాలికి మహామారినే యయ్యెద. నేను చెలియలిని కానా? ఔనా? నిక్కము వచించెదవా? నీమనఃపూర్వకముగ నాడెదవా? నీకు వినాశకాల మాసన్నమైనది. నిజము. నీయట్టి క్రూరాత్మునకు నేఁ జెల్లియలిని కాను. కాఁజాలను. కానోపను. దురాత్మా! పుత్రఘాతకా! చేయుము నీవలసిన పాపములన్నియు. నాగర్భదవానలము నిన్ను మొదలంట కాల్పకమానదు.

కంస—పాపినీ! కులపాంసనీ! దూషించెదవా? నీ వింతవఱ కాడిన యవాచ్యములై, యతిపాపములై, యన్యాయాకరములై యున్న నీమాటల నాలించుట తత్కాలమున జనించిన మహాత్తర క్రోధాభిభవనిశ్చేష్టాభరమున సంభవించిన స్తంభీభావబుద్ధిచేగాని నీ యసమంజస వాక్సరణినంతయుఁ గొనసాగ నాకర్ణించు నభిలాషమునగాదు. ఇఁక నొకమాట నీనోటి నుండి వెలువడిన నీనాలుక కోసెద.

దేవకి—పాపాత్మా! నే నన్యాయరీతి నుగ్గడించితినా? అధర్మమును భాషించితినా? నానాలుకఁ గోసెదవా? ఇట్టి దురుక్తులాడిన నీజిహ్వాగ్రమును మనవృత్తములఁ దిలకించుచున్న ధర్మదేవతలు ఛేదింతురుగాక. నీ పాపకార్యములను నీ యధర్మమును జగమెఱుఁగు. ఛీ! నీతో మాటలాడిన దురితమగును. ధర్మాధర్మముల నెఱుఁగుటకు నీమనస్సాక్షి గాదా? సర్వకర్మముల తత్త్వమునుఁ బరీక్షించి గాంచెడి కర్మసాక్షి యొకసాక్షి కాదా? ఈ సభాస్థానముననున్న సింహాసనాధిదేవత యొకసాక్షి కాదా? కార్యానంతరముననైన, తత్కాలానుభవవేళనైన నెఱుక గలిగించు నీ యాత్మసాక్షి యొకసాక్షి గాదా? కానిమ్ము.

నీసుఖము పాపకరము. నీనిలువు పాపకరము. వేయేల? నీ జన్మము మహాపాపనిచయాలవాలము. నీవు నన్నుపాపిని యనెదవా? నీవు నన్నుఁ జంపెదవనుభయము నాకించుకయైనను లేదు. నాపతిసన్నిధానమున సుమంగలీమరణసుఖమును పరమసంతసమున భరించెదగాని నీపాపపుమోముఁ జూడ నోప.

కంస—ఆహా! పాపినీ! చచ్చితివి. రమ్ము. నిన్ను చంపినగాని నీదురుక్తుల విడువను. (అని పైనఁబడి వెండ్రుకలఁబట్టి క్రిందికీడ్చి ఖడ్గమునెత్తును. సభవారందఱు దిగ్భ్రమమునఁ జూచుచుందురు)

(అనుబంధము 21)

దేవకి—(ఏడ్చుచు) సభాస్తారులారా! పౌరులారా! దేవవర్గములారా! ఈ పాపాత్ముఁ గంటిరే?

సీ. ధర్మంబు పాలింప ధర్మపీఠమునందు
సన్నివేశించిన సభ్యులార!
దుష్టుల శాసింప శిష్టుల రక్షింప
గ్రాలెడు సత్యాధికారులార!
“సత్యమేవజయతి సత్యాబిదం” బంచు
దివిబింపుమ శ్రీసత్యదేవులార!
హరిశ్యకుదైవమై వరధర్మములుఁజూపు
సింహాసనన్యాయసిద్ధులార!
గీ. కంటిరే యిట్టి పాపంబు కన్నులార!
అన్నయఁట, చంపునఁట, చంపునంచు వెఱచి
తనయ నొసఁగుదునంట నో యనఘులార!
మీరు ధర్మము పాలింపఁగారె లేరె.

నీని మరియెందరిచే నామసంస్మరణము జేయువారు లేరే? నీవిట్లెందరు విధవలై ఘోరదుఃఖ మనుభవించు కాలము గాదే?

సీ. కలుగడే మాకొందు ఖలులశాసింపంగ
నేర్చువాఁడు శుభంబుఁ గూర్చువాఁడు
మా బాలఁబ్రోవఁడే మహితభక్తులపాల
కలగువాఁడు మహాబ్ధి మెలఁగువాఁడు
మా బాధమాన్పఁడే "మాంపాహి" యనువారి
వినుచువాఁడు నఘుబు నణచువాఁడు
మాకు లోకైకరాజు మహీనాథుల బుద్ధి
నెంచువాఁడు తనంత మించువాఁడు

గీ. కరుణగలవాఁడు, భువిలేఁడు, కలిమిలేఁడు
అకటమన్నిఁడు, మున్నిటియల్లువాఁడు
మమ్ముగావఁడె, మనుపడే, మదినిగనఁడె,
తలపఁడే, రాడె, యేలఁడే దయను గనఁడే.

కంస — తెమ్ము నీ బిడ్డను. నీకన్నులెదుట దానిరక్తధారను నీకుఁ ద్రావించెద. నన్ను దూషించినందుకు నీకదియే ప్రతిఫలము. (అని బిడ్డను గుంజుకొనును వసుదేవుఁడొక చేతిని దేవకియొక చేతినిఁ బట్టుకొని యేడ్చుచుందురు.)

దేవకి — నీ కీతన్నియివ్వను. పరమాత్మా! దేవాధిదేవా! నాకుమా రినిఁ గాపాడుము.

వసుదేవ — దురాత్మా! విడుపు మీచిన్నిపాపను

కంస — నే విడుతునుగాని నా ఖడ్గదేవత విడువఁజాలదు.

దేవకి — అటులనే నిన్ను ఘోరవాదినరకములుకూడ విడువఁజాలవు.

కంస — ఇట్లాడిన మీయసువులు మీయం దుండఁజాలవు.

(అని కంసుఁడాబిడ్డను పై కెగయ వేయును. అపుడు చు పైన నెగసి పుష్పాలంకృతమై యాకసమున నిలుచును. దేవకీవసుదేవులు మూర్ఛనొందెదరు.)

శక్తి— ఓరీ కంసా! నన్ను నీవేమియు చేయఁజాలవు. నేను నీ [illegible] కన్యై జనించియున్న దానను. కాళియన, మారియన, శక్తియన, లోకసన్నుతవైభవమున వెలయుదాన. నిన్నుచంపువాఁడప్పుడే యుద్భవించియున్నాఁడు. ఇఁక నీవు మనఁజాలవు. (అనఁగా కంసుఁడు మొదలగువార లట్టె యాశ్చర్యమున నిలుతురు.)

కంస— (అనుబంధము. 22)

యవనికజారును.

శ్రీ

కృష్ణలీలనాటకము.

తృతీయాంకము—ప్రథమరంగము.

రేపల్లెలో యశోద మందిరము.

[ప్రవేశము:-కమల—కళావతియను నిరువురు గొల్లముత్తైదువలు.]

కమల— చెలీ కళావతీ! ఇన్నిదినములకు మన యశోద చిన్న మగవానిఁ గనెనఁట. ఆ చిన్నవాఁడు పుట్టిననాల్గుమాసములకే నడవఁదొడఁగెనఁట. అయిదవమాసమందే ముచ్చటగ మాటలాడసాగెనఁట. ఇది యేమబ్బురము?

కళావతి—అదేమి యగుదే? ఆ బాలుఁడు దేవాంశసంభూతుఁడని మనపురోహితులు చెప్పలేదా? అది యట్లుండనిమ్ము! కమలా! మనయశోద యేమో పుత్రవతియయ్యెను. ఇఁక నీవెన్నఁడు ప్రసవించెదవే!

కమల—చాలునే నీహాస్యము. అది యుండని. మన నందునిదే యదృష్టము మొదటిభార్య రోహిణీదేవి యొక బాలుని, రెండవభార్య యశోద యొకబాలునిఁ గనిరి. ఒక్కసారి యతఁ డిరువురుకొడుకులతండ్రి యయ్యెఁగదా?

[ప్రవేశము: శీఘ్రయానమున యశోద.]

యశోద—(కళావతిఁ జూడకయే) కమలా! కళావతి వచ్చినదా?

కమల—(కళావతినిఁ జూపి) ఇదిగోనమ్మా! ఇక్కడనే యున్నది. మేమిరువురము కలిసియె వచ్చితిమి.

కళావతి—(ఎకసక్కెముగ)కలుగక కలుగక నీకు మగచిన్నవాఁడు కలిగియుండు టేమి? ఇట నామకరణమహోత్సవము జరుగుచుండు టేమి? మాకొంటె బీదవారు కంటఁబడుట యనఁగ నేమమ్మా!

యశోద—కళావతీ! నేను నిన్నుఁ జూడలేదే! దానికై యింత నిష్ఠూరమా?

కళావతి—ఇప్పు డట్లుచూచెదవమ్మా?

యశోద—నీకిప్పుడును నిష్ఠూరము సహజమే, పోనిమ్మా. కమలా! మన విద్యుల్లేఖ కింకనుఁ దీరిక కాలేదేమో?

కమల—అమ్మా! ఆమె మావలెనా? గొప్ప యుద్యోగస్థుని భార్య. ఇట వంటలు వార్పులు చేయించి, పరుపులు గిరుపులు వేయించి పిదప జ్ఞాపకమునకువచ్చిన వచ్చును.

యశోద—అదిగో! తలచుకొనువేళకే వచ్చె విద్యుల్లేఖా! నీకు నూరేండ్లాయుస్సమ్మా! ఇప్పుడే నీమాటనుకొంటిమి. ఇంతలోననే నీవును వచ్చితివి.

విద్యుల్లేఖ— లేదమ్మా! అప్పుడే వచ్చుచుంటిని. మా యెదుటింటి కామాక్షి "నేనును వచ్చెదను. కలిసి పోవుద"మని చెప్పెను. ఎంతసేపుకాచినను రాదాయె. వేసరకొని నేనేవచ్చితిని.

యశోద—ఇప్పటికాలము వారికి కార్యములయందు దృష్టియే లేదమ్మా. మఱియు నూరిబయట విహరింపఁబోవుట; వారావృత్తికలఁ జదువుట; రచ్చటరుగునఁ గూర్చుండి యూరివారిపురాణముల జదువుట. అది యుండనీ. పేరంటాండ్రందఱు వచ్చినట్లే యయ్యెగదా? ఇఁక ప్రారంభింతమా?

[ప్రవేశము— సరోజిని.]

కమల— కానిమ్ము. త్వరగా పేరంటము చేసికొని పొద్దుకలుగ నింటికిఁ బోవలయును. ఇప్పటికాలము చెడ్డది.

విద్యుల్లేఖ—నిజము. యశోదమ్మా! ఏదీ నీకుమారుని జూపక పోయితివే? నేనేవచ్చి చూతమన్న నిల్లు చాలాదూరము. అందులో వేసవికాలము. ఎండ ప్రబలినందున రాఁజాలక పోతిని. పిలిపింపుము.

యశోద—పిలిచెదనమ్మా!

(అనుబంధము 23)

[ప్రవేశము శ్రీకృష్ణుఁడు తాళము వేసికొనుచు. అందఱు నెత్తి ముద్దాడుదురు.]

యశోద—(కృష్ణుని పీటపైఁ గూర్చుండఁబెట్టి) కమలా! నలుగు పాట పాడవే.

కమల—నాకు రాదమ్మా. సరోజినీ! నలుగుపాటొకటి పాడుము.

సరోజిని—ఏ మొయ్యారమే పాడుమంట? ఈ వయ్యారములు మే మెఱుఁగమమ్మా

కమల—ఒయారమేమే? మొన్న రాధ సమర్తాడినపు డెంత బాగుగ పాడితివి చూడుము. ఆపాట పాడుము. పోనీ. కళావతీ! నీవు పాడుము.

కళావతి—నాకు క్రొత్తకుండలోని నీళ్ళు త్రాగి గొంతు రాసినదమ్మా. "ఆ" యన నియ్యదు.

యశోద—సరిపోయె సంగీతపాటకుల కిది మొదటిరోగము. విద్యుల్లేఖా! నీవు పాడుమమ్మా. నీకును నాకును దప్పినది కాదు.

విద్యుల్లేఖ—బాగుగనున్నది. నన్నా పాడుమనునది? అప్పను దప్పుకొని వసంతము లాడెనఁట.

కమల—నిజమే. నీమగఁడు యాదవసింహుఁడు వసంతమాట విడిచెనా?

విద్యుల్లేఖ—చాలు నే పూరకుండుము.

యశోద—మీారేల కొట్లాడెదరు నేనే పాడెదను లెండు. (అని కృష్ణుని తొట్లలోఁ బరుండఁ బెట్టి)

(అనుబంధము. 24)

శ్రీకృష్ణ—(ఉయ్యేలలోనుండి దిగ్గున లేచి) లక్ష్మణా! తెమ్ము నాధనువు. తెమ్ము నాచాపబాణములు. ఈ సముద్రము మద మణఁచెద. ఎంత ప్రార్థించినను దారి యివ్వకున్నది.

(అనుబంధము. 25)

(గోపకాంతలు నిశ్చేష్టులై చూచుచుందురు.)

[ప్రవేశము—శీఘ్రమున నుద్ధవుఁడు.]

ఉద్ధవ—దేవా! కోపము చాలింపుము. కోపము చాలింపుము. నీవు రామావతార మొందినతరి సముద్రముపైఁ జూపినకోపమును జూపుచున్నాఁడవు. ఇది రామావతారము కాదు, కృష్ణావతారము. రామావతారకథను మీాతల్లి పాడుచున్నది. ముఖ్యభక్తుఁడు. ఉద్ధవుఁడను విన్నవించుచున్నాఁడను.

(అనుబంధము 26)

శ్రీకృష్ణ—ఉద్ధవా! తెమ్ము. సిక్కము. నే రామావతారమనియే భావించియున్నాఁడను. అమ్మా! అమ్మా! ఇదేమే యింత భయంకరరూపము! నాకు భీతి కలుగుచున్నది.

యశోద—(కృష్ణునిఁ గౌఁగలించి ముద్దాడి.) ఏమిభయమును గంటివి నాయనా? ఏమి కనుపించెను?

యశోద—సీ. కలలోన నేరూపు కంటివో గోపాల

పడరానిభయ మూపు పడితివన్న

శ్రీకృష్ణ—కలలోన జగములే కంటిని యోతల్లి
భయమొక్కడిది యంతభ్రాంతియమ్మ
యశోద—ఎక్కడిరాముండు నెక్కడిలక్ష్మణుం
డేమేమొ పలికితి వేలకృష్ణ
శ్రీకృష్ణ—రాముండ నేగాదె రహిలక్ష్మణుండ నేనె
యాశ్చర్యమిందేమి యలరునమ్మ
యశోద—గీ. ఏటిమాటలో నాయనా! మొఱుకవడవు
శ్రీకృష్ణ— మాటలన్నియు నావెగా, బూటకములు
యశోద—పిచ్చియిదియేమొ తెలియదు వెఱ్ఱికృష్ణ!
శ్రీకృష్ణ—పిచ్చివదలిన గాంతుపీ పిచ్చి, తల్లి.

కమల—యశోదా! మంచికొడుకును గంటివి. ఇదియేమి రాముం
డే? పిచ్చిపట్టినచందమునఁ జేయుచున్నాఁడు?

కళావతి—చెప్పలేదేమే యితని వృత్తాంతము మిక్కిలి యాశ్చర్య
మని.

విద్యుల్లేఖ—ఆశ్చర్యమటుండ మన బాలుఁడు భయపడినాడు. రక్షపెట్ట
వలెను.

యశోద—ఔనమ్మా రక్ష పెట్టవలెను. దేవగృహమునకు పోదము
రండు.

(అని యందరు నిష్క్రమింతురు.)

(ప్రవేశము—పూతన.)

(అనుబంధము. 27)

పూతన—ఆహా! ఇదియే కదా నందుని యిల్లు? ఇప్పుడాకుమారు
నెత్తుకొనిపోయినదియేగదా యశోద? అల్లదే తల్లికౌఁగిటఁ
జేరి ముద్దులొలుకుచు నవీనావతారమొందిన యభినవకంద
ర్పునిఁబోలె వెలయువాఁడెగదా ముద్దులకృష్ణుఁడు? ఈచిన్ని

కనిగందువా మాకంసుని వధించువాఁడు ? ఔరా ! ఒక పంటజప్పరించినఁ జాలని యీకుట్టినికై యాకంసుఁడు రాత్రింబవలుఁ బరితపించుచున్న వాఁడు. "దేశ దేశము వెదకి పల్లె పల్లె నన్వేషించి యిల్లిల్లు వెదకి యెందానందునిపట్టి యున్నను బ్రమందింపు" మని వారిఁ గట్టికట్టడియొనర్చి యున్న వాఁడు. వీని సంహరించుటకు నేఁగావలయునా ? మాకంసుఁడెంతటి వెఱ్ఱి రాజు! అయిన నేను నిజస్వరూపముతో పోయిన నచ్చటనున్న గోపికలందఱు భయపడుదురు. కావున నేనును నొక యాదవాంగనరూపమును గైకొని యూపసిపాపని నెత్తికొని, యిదివరకే నా స్తనసీమ ధరించిన విషము నెట్లైన ద్రావించి మడియించి మా రాజు మెప్పు వడసెదఁగాక.

(అని నిష్క్రమించును.)

[పునః ప్రవేశము—యాదవాంగనలు.]

యశోద—కుమారా ! యెంత భయపడితివమ్మా ?

శ్రీకృష్ణ—ఏమియు లేదే ?

యశోద—మాటలన్నియు నావే నేను మాట్లాడక యింకెవరు మాట్లాడవలయు ?

[ప్రవేశము—మాయాపూతన.]

(అనుబంధము. 28)

యశోద—అమ్మా ! రమ్ము కూర్చొనుము. ఎవరు నీవు ?

పూతన—అమ్మా ! మాది యిక్కడనే యొకపల్లె. ఈయింటి పేరంటాం డ్రేమో పాడుచున్న వినవచ్చితిని.

యశోద—అట్లనా? అమ్మా! రమ్ము కూర్చొనుము. కస్తూరీ! పోవే కుంకుమ, పసుపు, తాంబూలము తెచ్చియివ్వవే.

[కపిలపోయి పై వాటిని దీసికొనివచ్చును.]

యశోద.—అమ్మా! బాలునిఁజూచెదవా? ఇదిగో యెత్తికొనుము.

[అని బాలుని నిచ్చును.]

పూతన—(బాలుని నెత్తుకొని ముద్దాడి) అమ్మా! యీ బాలున కెన్ని యేండ్లు?

యశోద—ఎక్కడిదమ్మా! మూడవయేఁడు.

పూతన—అమ్మా! నీకుమారుఁడు మంచి లక్షణవంతుఁడు. లక్షణములన్నియు బాగుగానున్నవి మంచి శక్తివంతుఁడు నగును.

శ్రీకృష్ణ—అమ్మా! నాశక్తి యీమెకు బాగుగా తెలియును. తెలియకున్న ముందైనను దెలియఁగలదు.

గీ. అమ్మ! యీమెకు నాలీలయంత దెలియు
యీమెకును నాకు స్నేహంబదెంతోగలదు
పూని యీమెకు మారకు డేనె యగుదు
నింక పరలోకసుఖముల నిత్తునమ్మ.

పూతన—ఇదియేమమ్మా? యీ యీతనకే యిట్టిమాటలాడుచున్నాఁడు? వీఁడు మిక్కిలి మాటలమారియగును. (అని చన్నిచ్చుటకుఁ బ్రయత్నించును.)

యశోద—అమ్మా! బాలునికి స్తన్యమిచ్చెదవా? ఆ మరుగున గూర్చుండి పాలిమ్ము.

శ్రీకృష్ణ—అమ్మా! యీమె నాకు చనుపాలొక్కటియే కాదు తనకున్నవన్నియు నిచ్చును. ఈమెకు లేనివన్నియు నేనిచ్చెదను. (శ్రీకృష్ణునితో మాయాపూతన విహ్వలించును. గొప్ప ధ్వనివినఁబడును. శ్రీకృష్ణుఁడు స్వస్వరూపమునమున్న పూతన నీడ్చుకొనివచ్చి రంగమున బడవైచును.)

యశోద— (ఆతురముతో కుమారు నెత్తుకొని కృష్ణా కృష్ణా! ఎవ్వతె యీ రాక్షసి. నీవెట్లు కొని వచ్చితివి ? ఇది చచ్చుటకై తన్నుకలాడుచున్నదే ? దీని నెవరు చంపిరి ? ఏమో నీచరిత్ర మొక్కటియు నాకుఁ దెలియకున్నది. రాజీవముల గేరుకన్ను గవ లేతలికలచూచినంత భయమ్మునొందు నీ వీభయంకరాకారము నెట్లు గాంచితివి. నెత్తావి విరిజాజుల తాకినంతట వశివాళువాడు నీకరపల్లవములు క్రూర రాక్షసీకఠినతరాంగము నెట్లు స్పృశింపఁగలిగె ? అన్నా ? తెలిసియు తెలియనివాని వలె నున్నావు.

సీ. నవశిరీష కాంతి నిరసించు నీమేను
రక్కసి చేనెంత స్రుక్కెనన్న
స్థలపద్మకాంతి నేసనములాడు కన్గవ
యొటులనంభీతి చలించెనన్న
అతిసుధాప్రసరాభి హాసరుచా లేవాడ
లందందు నెంతగా కందెనన్న
నవనాళవిభూతి నెలరారు చిరుబాహు
లడఁగి యెట్టులకాంతి విడిచెనన్న
తే. గీ. కటకటా ! యిదియెట్లు కలిగెనన్న
ఎంచ నెపాపిమొగ మిందుఁ గాంచితన్న
చిన్నపాపడ నాప్రోడ చిఱుతకేడ
రమ్ము రమ్మన్న మాయన్న రాగదన్న.

శ్రీకృష్ణ— అది నాకే తెలియదు. నీకెట్లు తెలియునమ్మా ?

చ. తెలిసినవాఁడగాను మది తెల్విపి బాసినవాఁడగాను న
న్దెలిసినవారు లేరు మది తెల్వియె నేఁటు నాక్రియాదులే

తెలియును దాసితత్వమును దేటగఁ గాంచిన పెద్దవార లా
తెలివినిగాంతురమ్మనగఁ బ్రోపగజాలుదు రమ్మయమ్మరో.

యశోద— కమలా! పోవే మనవారినిఁదోడ్కొని రమ్ము.

(కమలపోయి నందుని నవనీతునిఁ బిలుచుకొనివచ్చును.)

నంద— (పూతననుఁజూచి) ఆహా! ఇది యేమి వికారిణమో తెలియదమ్మో. ఓరీ! నవనీతా! మనగర్గాచార్యుల వారినిఁబిలుచుకొనిరమ్ము.

(నవనీతుఁడు పోవును.)

నంద— కామినులారా! ఏమి యీయనర్థమునకుఁ గారణము?

యశోద— మేమందరము మనకృష్ణునకి జోలపాటఁ బాడుచుండ నెవ్వరో యొక స్త్రీ వచ్చి లోనికిఁబోయి బాలునకిఁ బాలివ్వ గొప్పధ్వని గలిగెను. అంతలో నీయనర్థము గలిగెను.

[ప్రవేశము— గర్గాచార్యుఁడు.]

గర్గ— అయ్యో! ఏలపిలిపించితివి? (పూతననుఁజూచి) ఆహా! ఏమి యీపూతన యిక్కడ చచ్చిపడియున్నది? దీనినెవరు చంపిరి? దీనిదర్శనమున్న మృత్యుదర్శనమే?

యశోద— ఆహా! ఇదియా పూతన? స్వామీ! ఇది యంతయు మా కృష్ణుని చరిత్రము.

గర్గ— అట్లు చెప్పుడు. ఇదియంతయు కృష్ణలీలయా? ఇది పూతనయను రక్కసి. కంసునకు కూర్చు దాసి. యోచింప నాకంసుఁడే మన కెగ్గుచేయఁదలఁచి యీపూతననుఁబంపి యుండనోపు. మనకృష్ణుఁడు దీనికనిఁ దీర్చియుండవలయును.

నంద—స్వామీ! ఇదికల్ల. ఈరక్కసి నన్నేమి? ఈబాలుఁడు చంపుట నన్నేమి? నేను నమ్మఁజాలను. ఈపాపని కేమియుఁ దెలియదే? ఇట్టివాని కెవ్వరు బాధకలిగించిరో?

శా. లేరే బాలకులెందు వారినిగనన్ లీలావతుల్ రారె యింపారన్ కౌఁగిటఁజేర్పరే ముదమునన్ బాలివ్వరే చూడరే
వా రేరీ పసిపాపలన్ దునుము పాపాత్ముల్ లీపూతనన్
పేరేపి నిరో పాపచిత్తులకు నే వేళన్ దయల్ గల్గునే.

శ్రీకృష్ణ—చూడుము నాకేమియుఁ దెలియదే. ఈయన యేమో చెప్పుచున్నవాఁడు.

గర్గ—అయ్యా! నీకేమి తెలియును? లోకమునందలి తెలివియంతయు నీవేకావా? నిన్నుఁ దెలిసికొనువాఁడెవఁడు? నందాదులారా! యీవృత్తాంతమంతయును వచించెదను రండు.

యశోద—స్వామీ! వృత్తాంత మిందుండు ఈబాలుఁ డీరాక్షసినిఁ జూచి యెంతభయపడెనో యేమి కీడు రానున్నదో యని భయమగుచున్నది. తా మనుగ్రహించి కొంచెము మంత్రింపుడు.

గర్గ—కుమారా! రమ్ము. మంత్రించెదను. మంత్రమును మంత్రిస్తమును మంత్రఫలమును నిన్నేకదా చేరవలయు.

(నిష్క్రమము.)

తృతీయాంకము—ద్వితీయరంగము.

రేపల్లెయందు నందగృహము.

[ప్రవేశము—యశోద.]

యశోద—మాకృష్ణుని యుదంతము పరమాద్భుతముగానున్నది. "మూర్తి కొంచెము కీర్తించెను" యన్నట్లున్నది. వచ్చియు రాని మాటలతో నున్నను కార్యములవాఙ్మానసగోచరములుగ న

నున్నవి. మొన్న పూతనను బరిమార్చుట యన్ననో చెప్పనల వియే కాదు. ముచ్చటలాడుచుండ మాటలమృతపు తేటలై యున్నవి. ఇట్టి ముఱిపెముల మూటగట్టు మా కృష్ణయ్య నొక్క నిమిషము విడనాడవలయునన్న నాకు సాధ్యముగాకయున్నది. గర్గాచార్యులు వచించెడి తీర్థనంత విచారింప నతఁడు దేవాంశసంభూతుఁడనియు నీగోపాలకృష్ణుని మహిమ మాబోటివారికిసైతము తెలియకుండియు వచించిరి. నా కేమో యీ కుమారుని యందొకతూరి భక్తియు నొకసరి పుత్రవాత్సల్యమును గలుగుచున్నది. లేక లేక సంతానముగలిగినందున కేపిచ్చి భ్రాంతిగలిగియుండునా? ఉద్ధవకుమారుఁడు యాదవబాలుఁడు తనకు భక్తుఁడట; తాను వాని కుపదేశించువాఁడట. అదేమియో యింత విచారింపవలయు నేదియెట్లున్న నేమి? లోకమునఁ బుత్రకుల ముద్దాడగలిగినవారిభాగ్యమే గదా భాగ్యము?

సీ. నిజసుతకటిసూత్ర నిర్మలభాస్వర
మణిశోభితాంక సద్వాదిత వనిత
పుత్రిక పరముఖాంభోరుహావ్యక్త సం
లీలారుభాషణా లోలబాల
ఆత్మీయనందన హాసిసూత్న కపోల
విధుబింబచుంబనా విదితము దిత
అభిరామతనయ ప్రేమాలింగనామోద
దానభోగ్యోద్దాము ధామ లేమ
తే. స్వర్గసుఖపుష్ప నిచయవసంతకాంత
లలిత సుఖబంధు గౌరవాకలన లలన

నలికనలినతనూజాత కరిణితరుణి
కాంతిసుతయింతి విలసంతి శాంతి యింతి.

(అనుబంధము 29)

ఏల యింకను మాగోపాలకృష్ణుఁడు రాకయున్నవాఁడు? (అని యటు
ఇటుచూచి) అదిగో వచ్చుచున్నవాఁడు. మరుగున నిలిచి
వీంచర్య చూచెదగాక. (అని మరుగున నిలుచును.)

ప్ర—[శ్రీకృష్ణుఁడుద్ధవునితో; పాడుచు

(అనుబంధము 30)

శ్రీకృష్ణ—అమ్మా! అమ్మా! (అనినలుదిక్కులఁజూచి) ఎక్కడపోయి
యున్నది మాతల్లి? ఓహో! ఆమెకాశ్చర్యము జనించి
యున్నదేమో?

ఉద్ధవ—దేవా! అన్ని యాశ్చర్యములకు మూలము నీవుగదా? నీ
కంటె వేరాశ్చర్యముగలదా?

సీ. ఎద నిందిరాదేవి నిడిము నీసునరూపు
చూపని యాశ్చర్యశూరుఁడీవె
శృతులందునడచి విచిత్రంబుచూపక
చరియించు నాశ్చర్య పురుషుఁడీవే
సనకాది హృదయంబులను సల్చి చిక్కక
పాఱిన యాశ్చర్య చోరుఁడీవె
జగముల నీవయై జగముల నంటని
యాశ్చర్య గారడి యనగ నీవె

తే. అన్ని యాశ్చర్యములమీరి యవనిఁజేరి
జగతి నాశ్చర్య క్రీడల వారివారి
చూడనాడించు నాటక సూత్రిఁడీవె
సద్గుణబృంద గోవింద నందనంద.

శ్రీకృష్ణ—ఉద్ధవా! మాతల్లికి పాలుత్రాగుడునా పాయసముఁదిందునా యని సందేహముగలిగినది.

ఉద్ధవ—కృష్ణా! నిన్నుఁగుమారునిగా పొందిన సందేహముండగలదా? అంతకు మీతల్లి యెక్కడనున్నది?

శ్రీకృష్ణ—ఎక్కడనున్నది? మనమాట లాలింపవలయునని యెందు సందుగున దాగియున్న మాతల్లి నెక్కడచూపగలను?

[ప్రవేశము—శీఘ్రయానమున యశోద పాడుట]

(అనుబంధము 21)

యశోద—(కృష్ణునాలింగనముఁజేసికొని ముద్దాడును)

శ్రీకృష్ణ—జననీ! ఎక్కడనుండి వచ్చితివి?

యశోద—కుమారా! యెక్కడనుండి వచ్చితివననేల? నీకు తెలియదా? యచియుండనీ. నీవెక్కడపోయియుంటివి నాయనా? ఇల్లుదాటి యెక్కడికిఁబోవరాదు. ఇంటివద్దనే యాడుకొనుచుండుము. చూచితివా మొన్న పూతనయను రాక్షసి నిన్నెంత బెదరించెను.

శ్రీకృష్ణ—అవునమ్మా! దానినిఁ జూచినంతనే భయమగుచుండెను. ఇంక నేను వెలుపల పోవనేపోవను. లోపలనుండను. కాని నాకొక బంగారు బండి నిప్పింపుమమ్మా!

(అనుబంధము 22)

యశోద—నాముద్దులయ్యా! నాకృష్ణస్వామి! ఏమిమాటలయ్యా యివి? అన్నియు నిచ్చెదను లెమ్ము. (అని ముద్దుపెట్టుకొని) ఇంకవంచుకొనుము.

శ్రీకృష్ణ—చూచుచుమమ్మా! మరి-మాయన్న రాముఁడు, నందరు పిల్లవాండ్లు నన్ను "పూతనఁజంపినవాఁడు" "రాక్షసిని జంపినవాఁ"డని యెగతాళిఁ జేయుచున్నారు.

యశోద—ఏమీ? ఉండినరుండవచ్చును. నాయనా! నీవుగాకమరి యెవరుచ పిరి?

శ్రీకృష్ణ—లేదమ్మా! నేను కండ్లుమూసుకొని యుంటిని. మీరుగట్టి గా వరచితిరి. అందుకే యది చనిపోయెను. నాకేమి తెలి యునమ్మా!

యశోద—నీకేమియుఁ దెలియుదా? కానిమ్ము. (అని కృష్ణుని నోర మూంచముపై పరుండబెట్టి పోవును. కృష్ణుఁడు నిద్రించినట్లు నిద్రించి తల్లిపోవగనే లేచును.)

శ్రీకృష్ణ—ఉద్ధవా! ఇటురమ్ము. మనమాటకుఁ బోవుదమా? మన చెలికాం డ్రెక్కడనున్నారో పిలుచుకొనిరమ్ము.

ఉద్ధవ—స్వామీ! మీతల్లి వలదని చెప్పిపోయెను? మన మాటలాడ పోయిన నామెకు కోపము రాదా?

శ్రీకృష్ణ—పోఖదము రమ్మా! మాతల్లికోపమును నేను తీర్చలేనా?

(ఉద్ధవునితో నిష్క్రమించును)

(వెనుక యవనిక నెత్తగా నొకతోట కనుపించును.)

[ప్రవేశము—శ్రీకృష్ణుఁడు బాలకులతో పాడుచు.]

(అనుబంధము 33.)

శ్రీకృష్ణ—మీరందఱు నేను చెప్పినట్లు వినవలయును. నేను రాజు ను మీరందఱు నాసేవకులు. నేను రాజ్యము నేలునట్లును మీరు నాయాజ్ఞకు లోఁబడినట్లు నాడుకొందము రండు ప్రజ లకు రాజభక్తియే పరమభూషణము. పరమశ్రేయము. శిర మున ధరణీయము.

సీ. పాలించు రాజన్న పరమదైవము గాగ
భావించి పూజింపవలయునుండి

అరయు రాజాజ్ఞ దైవాజ్ఞగా నెంచుచు
　　　　తలిశిరంబున దాల్ప వలయునుండి
భూపతి కెందైనఁ దాపంబు కల్గిన
　　　　తెలిసి దానినిఁ బాపవలయునుండి
ధరణీశుఁ డెందైనఁ దప్పులఁ జేసిన
　　　　ప్రార్థించి త్రిప్పగా వలయునుండి
తే. గీ. పతికి హితమును దలపంగ వలయునుండి
　　　　ధరణినాయకుఁ గినియఁగా తగదునుండి
　　　　రాజభక్తిని మఱవంగ రాదునుండి
　　　　అపుడు సద్గతి మన కెందు వలదునుండి.

(అనుబంధము. 34)

(ఒక విచిత్రమైన బండి ప్రవేశించును.)

శ్రీకృష్ణ—ఇదిగో! బండి, ఈ బండి బాగుగానున్నది. దీని నెక్కి యాటలాడఁ బోవుదము.

ఉద్ధవ—కృష్ణా! వలదు. ఈ బండి యేమో విచిత్రముగానున్నది. బండికి యెడ్లులు లేవు బండిలో మనుష్యులు లేరు.

శ్రీకృష్ణ—బండి కెడ్లెందుకు కావలయురా? ఎడ్లు లేనిబండి నడుచుట నీవు చూడలేదా? అది యేమిచిత్రము? ఇఁక మనుష్యులు లేరన్న మనము కూర్చున్న మనమే మనుష్యులము

1. బాలక—నీయిష్టము బావా. మేము రాము. కావలసిన నీవు పోయి యీ బండి నెక్కుము. ఏయపాయము రాకయున్న మేమును వచ్చెదము.

శ్రీకృష్ణ—బాగానున్నది. ఒకరిమాట కొకరు వినకనే మనదేశమింత చెడిపోయినది మనమందరము నొకటేమాటగ నున్న మన గతి యిట్లేలగుచుండె? నేనే పోయెదను. ఎట్లును నీబండి

కిని నాకునుఁ దప్పదు. (అని పోయి బండినికాలితో తన్నును. ఒక గొప్పధ్వని కలుగును. బండిలోనుండి యొకరాక్షసుఁడు వెలివడును. బాలకులు భయఁపడి పరుగెత్తిపోయెదరు. కృష్ణుఁడా రాక్షసునితో యుద్ధమాడి వానిఁజంపును.)

(అవనికపడును.)

తృతీయాంకము—తృతీయరంగము.

చంద్రుఁడను నొక యాదవుని గృహము.

[ప్రవేశము—కమల పద్మ యను వానిభార్యలు.]

కమల—పద్మా! ఏమిచేయవలయునే? ఎవరుండవచ్చును? వీఁడేయుండవచ్చునా? ఎంతమీఁగడ! ఒకనాఁడైన నుండనివ్వఁడే? ఎంత వెన్న! ఒకరికి సాధ్యమా?

పద్మ—వీఁడేయుండవలెనే. లేకపోయిన నంతలావుగా గుండ్రముగా నున్నఁగనుండునా? పాలుత్రాగిలావౌచున్నాఁడు. మీఁగడతిని గుండ్రముగానుంటున్నాఁడు. వెన్నమ్రింగి నున్నగాచున్నాఁడు.

కమల—నీవనుమాటనిక్కము. నాకీయనుమానముగలిగియే మూఁడు నెలలక్రిందట వానిపొట్ట కొలతవేసికొనియుంటిని. మొన్న చూతునుగదా! ఆరంగుళము లెక్కువయినది.

పద్మ—అబ్బ! మూఁడునెలలో నారంగుళములు? అందుకే గాబోలు నన్నమే తినఁడు. అయిన మాయత్త మాచుట్టు కొట్టుకొనుచున్నదే? దానికేమి చేయవలెను?

కమల—కొడుకు గనుకంత యభిమానము. మాతల్లి మీతల్లి యిందుండిన నెంత బాగుగనుండును?

[ప్ర-రక్తాక్షియును చందునితల్లి-మరుగున నుండి పైమాటనువిని]

రక్తాక్షి-మీరుతినునదిగాక మీతల్లులు వేరే కావలెనో? తినితినిబాగ రుచికన్నారు. ఏమిచేసేరు? మీతల్లులెందుకు రావలెను? మీమగనితో కావడిలోనుంచి వెన్నమీగడ ప్రతిదినము పంపండి. వెధవముండకొడుకు. వేరుకనియేమున్నది? మీపేర నిన పడిచచ్చును.

కమల—(పద్మంతో) వచ్చెనే పాడుముండ. మామాటలు మరుగున నుండి వినినదికాబోలు? ఇప్పుడిద్దరున్నాము. కొంచెము మన చెయ్యి చూపుదము. భయపడకుము.

పద్మ—అవును. అట్లనే కానిమ్ము. నేనేమియు భయపడను. (అని కాలిపైకాలు వేసుకొని కూర్చున్నారు.)

రక్తాక్షి—ఏమే? నామాటయు కొంచెమైనను లక్ష్యపెట్టరు? అత్తయని కొంచెమైనను గౌరవములేదు. కాలిపై కాలు వేసుకొని విట్టి వీగుచున్నారు. "భయపడకుము" అని వేరే అంటారు. అవును లే. మగనికే భయపడనివారు నాకు భయపడెదరా? అంత భయమున్న నింతవెన్న మీగడ లోలోన పాడుచేయు చుంటిరా?

పద్మ—మేమేమి పాడుచేయలేదు. అంత నీవు నీకొడుకే.

కమల—పద్మా! అత్తగారికి మర్యాద చేయవలెనంటు అట్లుచేసెదవే? రమ్ము. మర్యాద చేయుదము. మహారాణిరాణి శ్రీ సౌభాగ్యవతి కుంకుమశోభితురాలైన అత్తగారు పెద్దత్తగారు దయచేయుండి. పైనదయచేయండి ఇల్లు దయచేయండి. పద్మా! అత్తగారువచ్చినారు. కుండక్రింద వేయుము. అత్తగారూ! కుండకింద వేయుదుమా? బానకింద వేయుదుమా!

రక్తాక్షి — నన్ను బానక్రింద వేయుదురా? మిమ్ము వేసెదను పిడకల కుచ్చక్రింద. ఇంతకావ్వా? ఇంత కుచేష్టయా? హాస్యమాడె దరా? (అని పద్మను కాలితో తన్నును)

కమల — } ఆహాహా! అత్తగారికాలికి దెబ్బతగిలెనేమో (అని చెరి
పద్మ — } యొక కాలుపట్టుకొందురు. రక్తాక్షి క్రిందపడి లేచి
యేడ్చుచు) "పరేచందా చచ్చితిరా" (అని నిష్క్రమించును.)

కమల — } (నవ్వుచు) ఇంక నాకుని బిలుచుకొనివచ్చునేమో? రాని
పద్మ — } మ్మనుకు వచ్చినేమి చేయును? ఊరక యేడ్చుచుమాచినను
మాముచ్చట నవ్వుకొనగ మొత్తుకొన్నది.

[ప్రవేశము — చంద్రుడు.]

చంద — ఏమియేమి మాయమ్మగారు ఏడ్చుచుండెను? నాయమ్మను యేమిటి? ఏమిచేసితిరి?

కమల — మేమేమిచేసితిమి? పడమ్మలనేకొట్టి తాము క్రిందపడియేడ్చు కొనుచుపోయెను.

చంద — అంతయేనా? సరే. మా నల్లావు ఈనినది. జున్ను తినవలె నని నాకు బహు ఆశ. మీరెవ్వరైనను పాలుపిండి జున్నుచేసి యివ్వండి.

పద్మ — వెన్న, మీగడ చాలకపోయెనా? జున్ను వేరె కావలయు నేమో?

చంద — "వెన్నేమి?" "మీగడేమి?" బాగుగనున్నది. నాకే యో చనగానున్నది. వెన్న మీగడ యెవరువొంగలించేది తెలియకు న్నది. వారవన్నమే పోదే. మీపుణ్యాను పాలుపిండండి.

కమల — నల్లావో? నాకే. ముందుపోయిన పొడుచుచున్నది. వెనుక పోయిన తన్నుచున్నది. మీతల్లితో చెప్పుము. పాలుపిండుమని, మేము జున్నుకాచెదము.

[వ)—రక్తాక్షి-ఒకప్రక్కన వీరికగుపడక నిలుచుకొని వీరిమాటల వినుచుండును.]

పద్మ—అవును. తన్నిన మీతల్లి నేతన్నసీ.

రక్తాక్షి—నన్ను తన్నవలెనా? ఇంతకొవ్వా? (అని పద్మను కాలితో తన్నును.)

కమ—
పద్మ— } ఓహోహో! అత్తగారికాలునొచ్చెనేమో. (అని రక్తాక్షి దగ్గరకు పోవుదురు)

రక్తాక్షి—నాకాలిదగ్గరవచ్చిన మీ మొముకలు విరుగంగొట్టెదను. కాలుకట్టి పడవేయంజూచెదరా? (చందునిచూచి) గాడిద! విధవ! చేతకాని వంద. నీవుండియు నన్ను దూషించుచుండ నూరకున్నావా?

(అనుబంధము 35)

చంద—(అందరిని సమాధానపరిచి) అమ్మా! నీదేమియాక్షేపణ? ఏమిసంగతిచెప్పుము?

రక్తాక్షి—ఏమిచెప్పునది నీతల? ఇంటిలోని వెన్న మీగడ అంతయు వీరిద్దరు దొంగలించి, తిని, అమ్మకొనుచుండ నీతో నేమి చెప్పునది? నేనైనను మగవాండ్రై యుండిన వీరిపని చేయుచుంటిని.

పద్మ—అదిగో? మరల నీనోరేనా? ఊరకకూర్చుండుము. నీకొడుకే అంతయు తినిపాడుచేయునది. ఊరకమూచుట్టుకొట్టుకొనుచున్నావు.

కమల—అవునవును. నీకొడుకు తిండి మాగోడు పెట్టుకొనుచున్నావు.

చంద—ఇదేమి నాప్రాణముపై వచ్చెనే?

రక్తాక్షి—(చందుని పట్టుకొని) నిజము చెప్పుము. ఎవరు దొంగిలించినది?

చంద—అయ్యో, గ్రహచారమా. ఇదేమి. నాకేమియు దెలియదమ్మా.

కమల—లేకపోయిన నీమూడునెలలో నింత గుండ్రముగ బలియుచుంటివేమో ?

పద్మ—లేకపోయిన నింత నున్నగుంటుంటివేమో?

చంద—అయ్యో! నాకన్నమే లేక దిగిపోవుచున్నానే?

రక్తాక్షి—వారనిననేమి నాయనా! దృష్టితీసెదనులెమ్ము. అయ్యో! కొడుకా! యెంతదిగిపోతివి ? నీదృష్టి తగిలె కాబోలు.

కమల—అవునవును. మాదృష్టియే. గొంతులో నొకచిప్పకట్టుము.

పద్మ—గవ్వలు జీడి కట్టుము.

రక్తాక్షి—చాలులే మీహాస్యము. మీకొడుకైయుండిన—

చంద—ఛీ. ఛీ. అట్లనకుము. అమ్మా! నాకొక యుక్తితోచుచున్నది. అట్లు చేసిన నిక్కము బయలుపడును. మనముందరము నే పొక టిచోటునపండుకొందము. ఎవరినోటికి వెన్నమీగడ గుర్తులుంటున్నవో వారు తినినట్లు. చేతికి గుర్తులుండిన వారెవరికో యిచ్చినట్లు.

రక్తాక్షి—ఇది బాగుగనున్నది. (అని అందరు నిద్రింతురు.)

[ప్రవేశము—శ్రీకృష్ణుడు పాడుచు]

(అనుబంధము 36.)

(ఇంటిలోని వెన్నంతయు తిని రక్తాక్షి నోటికి చేతికి పూసి వెళ్ళిపోవును. తరువాత నొకరొకరుగా లేచి చూచు కొందురు. కమల పద్మ ముసలి దానిని దూషించెదరు.)

కమల—(రక్తాక్షికొక యద్దము నుంజూపును) అబ్బ! ఇప్పుడు దొంగ దొంగ. లోలోననె తిని మా చుట్టు మొత్తుకొనుచుండను.

పద్మ—తనమీదితప్పు బయలుపడకుండ ముందుముందే మాపై వేసి తాను తప్పించుకొనుటకు చేసినయుక్తి.

రక్తాక్షి—(చెయ్యి చూచుకొని యాశ్చర్యపడుచుండను.)

చంద—నామీఁ దేమో తప్పెను.

రక్తాక్షి—(యోచించి) ఇప్పుడు తెలిసెను. మీరందఱు నేకమై మంచి నిద్రపట్టినప్పుడు నాకంటించితిరా? ఇంతమోసమా? చందా నీవుకూడ వీరికి లోనైతివి కదరా? అవునులే. భార్యలే యెక్కువగాని—

చంద—అమ్మా! నీపాదములంటి చెప్పెదను; నాకేమియు తెలియదు. నాకు మంచి నిద్రపట్టియుండెను.

రక్తాక్షి—అట్లైన నిదియంతయు వీ(ఁ)ద్దరిపనియా? కానిమ్ము. ఇంకను పొద్దున్నది కదా; ఇప్పుడు చేసెదరు వీరిపని.

కమల—పద్మా! ఇంక మనకంటించునేమో. మనము బహుజాగ్రత్తతో నుండవలెను. కండ్లుమూసుకొని నిద్రపోయినట్లు చేయుదము. మనదగ్గరకు వచ్చినతోడనే పట్టుకొందుము.

పద్మ—అవును. అట్లనే చేయుదము. నీకు నిద్రవచ్చిన నాకుఁ జెప్పుము. నాకు నిద్రవచ్చిన నీకు చెప్పెదను.

చంద—చూచెద నీరాత్రి యేమేమి వింత జరుగఁగలదో, బహుసాంచ్చరికతో నిద్రచేయువాఁడవలెనుండి యంతయుఁ దెలిసికొందును. (మరల నందరుపండుకొందురు చంద్రుఁడు మాత్రమెంత ప్రయత్నించినను తాళఁజాలక నిక్కముగా నిద్రచేయును.)

[ప్ర—శ్రీకృష్ణుఁడు కుండలో వెన్నతీసి చందరునోటిలో పెట్టును.]

చంద—(వెన్నను మ్రింగుచు, నిద్రలో కలవరించును.) (నాకంటియు తెలియదు లెమ్మా. ఊఁ ఊఁ. ఇంకేంలే; ఇంకేంత.

కమల—, పద్మ— } (కన్నులు తెఱచిచూచి యాశ్చర్యపడెదరు.)

చంద — ఇంకింత; నాకు తెలియును; యింకింత.

కమల — }
పద్మ — } (గట్టిగా నవ్వుదురు)

(కృష్ణుఁడు పరుగెత్తిపోవును. అందరు నతని వెంబడించెదరు. చంద్రుఁడతనినిఁ బట్టుకొనివచ్చి యొక్కపెట్టెలో వేసి పెట్టెపై తానుకూర్చుండును.)

కమల — (రక్తాక్షితో) ఇప్పుడైనను తెలిసెనా యెవరు దొంగతనము చేయునది? నీనోటికి వెన్నవంటి చిన్నది సహితము మేమే యంటివే?

చంద — నేనువగాత్రిము నిద్రించుచుండిన నాపైవచ్చుచుండె నేమో?

పద్మ — అవును; చాలా మేలుకొని యుంటివి. నిద్రలోననే కుండ నిండ వెన్న మింగితివి.

చంద — పోమ్మా. యశోదను పిలుచుకొని రమ్మా.

(పద్మపోయి యశోదను పిలుచుకొని వచ్చును.)

అమ్మా! యశోదమ్మా! నీకొడుకు ప్రతిదినము మాయింటికి వచ్చి వెన్న, పాలు, దొంగిలించుచుండెను; ఈనాడు పట్టి పెట్టెలో వేసియున్నాను.

యశోద — నాకుమారుఁడా? మాకృష్ణునినా? కల్ల.

చంద — మీకృష్ణునినే. మీచిన్నిదొంగకృష్ణునే. ఏమి? వాఁడెక్కడ?

యశోద — ఇంటిలోనున్నాఁడు?

చంద — ఇంటిలో నెక్కడనున్నాఁడు? ఈపెట్టెలోనున్నాఁడు.

యశోద — పిలుతునా? (అని "కృష్ణా" "కృష్ణా" అని యరచును. ఒకమూలనుండి శ్రీకృష్ణుఁడు పరుగెత్తివచ్చును. అందరును ఆశ్చర్యముతో చూచుచుందురు.)　(యవనిక పడును.)

తృతీయాంకము—చతుర్థరంగము.

నందుని గృహము.

సీసమాలిక.

యశోద—నడ యాఁడ నేరని బుడుతవంచన నెట్లు నరుదుగా నింటింట తిరిగితయ్య ?

శ్రీకృష్ణ—కరపాదములు లేక కావింతు చరియింతు నదియేమి యా శ్చర్యమా యెనమ్మా ?

యశోద—చనుబాలు త్రావఁగ చాలవివి యింటింట పాలెట్లు హరియింపఁ బరగితయ్య ?

శ్రీకృష్ణ—హరియింతు బ్రహ్మాండమట నేను క్షీరము ల్ హరియించు టది యెంత యరుదటమ్మా ?

యశోద—ఎఱుఁగ వేయాటలు యిలు బాసి యెఱుఁగవు నెటియాటలె ట్లాడ నేర్చితన్న ?

శ్రీకృష్ణ—ఆటాడ నేర్తునే నాడింప నేర్తును నాయాటలెఱుఁగ నీకవు నెతల్లి ?

యశోద—పెఱవారు తిలకింప వెఱపొందక నీవెట్లు చోరుఁడై పొరు గిండ్ల దూరితన్న ?

శ్రీకృష్ణ—మునులకు చోరుఁడై, ఘనులకు చోరుఁడై యొరులకు నే చిక్కకుందునమ్మ.

యశోద- తే. గీ. దుండగంబులు చాలాయె నుండనోప
నిన్ను బంధింతు దండింతు నన్నయిక

శ్రీకృష్ణ— ఏమియెఱుఁగను యేపాప మెఱుఁగనమ్మ
కరుణగనుమమ్మ మాయమ్మ నరయుమమ్మ.

యశోద—తుంటరికృష్ణా ! నీతుంటరితనము నావద్ద చెల్లునా ? ఎక్కడికిఁబోయియుంటివిరా యింతసేపు ? ఇంటిలో నేడు పండుగయై

యుండ తిరిగితిరిగి యిప్పుడిల్లు చేరితివియా? ఈదినము నీపం
డుగ చేసెదను. చెప్పుము.

(అనుబంధము 37.)

శ్రీకృష్ణ— అమ్మా! నేనెక్కడికినిఁబోవలేదు. ఇంటిలోననే యుంటి
ని. మరి—

యశోద— మరి-గిరి. నీదొంగచేష్టలు నాకుఁదెలియును. మహామోన
గాడవు. మొన్నపుట్టి యీదినము కండ్లుతెరచి యెక్కడనేర్చు
కొంటివిరా?

శ్రీకృష్ణ— నామాటవినవే? నామాట సాంతముగావిని నీకే కరుణ
గలిగిన విడువుము లేకున్న నీవువలసినట్లొనర్పుము. మన
రాముఁడు, గోపాలుఁడు, ఉద్ధవుఁడు నన్నాడుటకు రమ్మని పిలి
చిరి. "నేను రాను. మాయమ్మకొట్టును. మీరుపొండి" అని
చెప్పితిని. పండుకొంటిని. లేచిచూతుఁగదా వారు నన్నాతో
టలో నాడించుచుండిరి. ఇందు నాదేమితప్పు నీవే చెప్పుము?

యశోద— (చిఱునగవునవ్వి) ధూర్తగోపాలా! కాదు, నీవు పరుండిన
వాఁడ వెట్లాటలాడితివిరా?

శ్రీకృష్ణ— అమ్మా! నాసంగతి నీకు బాగుగా తెలియదుగాఁబోలు. నే
ను పండుకొనినచోటునుండియే యన్నియాటలాడెదను. అంద
రిని నాడించెదను. నీయట్టివారడిగిన నాకేమియుఁ దెలియదని
యూరకుండెదను.

యశోద— అయ్యో! నాచిన్నికృష్ణా! ఇంతయీడునకే యెంత నేర్చితి
వయ్యా! (అని చేతిలోనికట్టెను పారవైచి ముద్దాడును)

[ప్రవేశము— ఒకబాలకుఁడు.]

బాలక— అమ్మా! యశోదాదేవి! (కృష్ణునిఁజూచి రహస్యముగ)
చెప్పుదునా?

శ్రీకృష్ణ—(వద్దని సైగఁజేయును)

బాలక—నీకుమారుఁడు మన్నుఁదినియున్నాఁడు. వలదని మేమెంత చెప్పి
నను వినలేదు. భూమికిని వీనికిని మిక్కిలి ప్రేమయున్నట్టున్నది.
(నిష్క్రమము)

యశోద—ఓ నాకృష్ణా? తినుటకు నింటియందు పిండివంటలు లేవా?
ద్రాక్షాదిఫలములు లేవా? ఇంత నేమితక్కువైనదని మన్నుఁ
దినెదవురా? "అంగడిలో అష్టభాగ్యము, అల్లునినోట శని"
యన్నట్లున్నదే నీచర్య?

క. మన్నేటికి భక్షించెదు, గన్నా
యనుమానము లేల నీవు నమ్మింపవు నీ
యన్నయు సఖులును జెప్పెదర
న్నా మన్నేల మరి పదార్థము లేదే

శ్రీకృష్ణ—అమ్మా! వీరిమాటలు నా నీవు నమ్మినది? అబ్బబ్బబ్బ! యెంత
కల్లలాడుచున్నారు! భూమి నాకు ప్రియురాలు నిజమే. మన్నుఁ
దినునంతటి వెఱ్ఱివాఁడనా నేను?

శా. అమ్మా! మన్నుఁదినంగ నే శిశువునో యాకొంటినో వెఱ్ఱినో
నమ్మంజూడకు వీరిమాటలు మది న్నన్నిప్పుగొట్టింపఁగ వీ
రి మాత్సర్యంబు ఘటించిచెప్పెదరు కాదేని న్మదీయాస్యరం
ధ్ర మ్మాఘ్రాణముఁజేసి నావచనము ల్దప్పైన దండింపవే?

యశోద—అయిన వీరిమాట లసత్యములా?

శ్రీకృష్ణ—అసత్యములా? ఇంకను అసత్యములా? అమ్మా! వీరితో
నే నాటకుఁబోవలేదు. కావున నిట్లు చెప్పుచున్నారు.
(అనుబంధము 3వ)

యశోద—అయిన నీనోరు చూపుము.

శ్రీకృష్ణ—(నోరు తెరచుచు. విశ్వరూప మగుపడును.)

యశోద—(దిగ్భ్రమము నభినయించి) ఆహా! యిదేమి చిత్తభ్రాంతి యో లేక మనోవికారమో ?

మ. కలయో మోహముసూ యయోయితరసంకల్పార్థమో సత్యమో
తలపన్నేరక యున్నదాననొ యశోదాదేవిగానో వర
స్థలమో బాలకుఁ డింత యాతనిముఖస్థంబై మహాలోకము
జ్వలమై యుండుట కేమిహేతువొ మహాశ్చర్యంబు చింతింపఁగన్.

పరమయోగులకైనను జ్ఞానులకైనఁ జూడ నసాధ్యమైన రూపమునుఁ గాంచితినే? బాలుఁడు; ఏమియుఁ దెలియనివాఁడు. ఇట్టికృష్ణుని ముఖమునం దీబ్రహ్మాండజాలంబుఁ గనుపించుటాయెగా? ఆహా! ఇది వైష్ణవమాయయో, నా పూర్వసుకృతఫలమో తెలియకున్నది. (బాలునిఁజూచి) కృష్ణా! ఏమి నీమహిమ?

శ్రీకృష్ణ—ఏమున్నదమ్మా? నీవేకండ్లు మూసికొంటివి; తెరచితివి.

యశోద—అవును కృష్ణా! నీవు మిక్కిలి సుశీలుఁడవు. ఇదిగో నాకు కొంచెము పనియున్నది. పోయివచ్చెదను. నీవిచ్చటనే కూర్చొనియుండుము. ఎక్కడికినిఁ బోవలదు ఎక్కడికైననుఁ బోతివా నిన్ను బాగుగ శిక్షించెదను.

శ్రీకృష్ణ—నేనెక్కడికినిఁ బోవనమ్మా. నే నెక్కడికినిఁ బోవకున్నను వన్నియు నావద్దకేవచ్చిన నెట్లు?

యశోద—వలదని యావల బంపుము. హెచ్చరిక.

(నిష్క్రమించును.)

శ్రీకృష్ణ—ఈతల్లికి నేను చేయు బాలక్రీడలచేత మహానందపరవశయైయున్నను నొక్కపరి నేనొనర్చు పరమాద్భుతకార్యముల వలన నన్నే దైవముని భావించుచున్నది. కావున నామాయచే నామెజ్ఞానమును నశింపఁజేసి నన్ను పుత్రుఁడవనియే భావించునట్లు చేసెద. ఆమె మనమున కొక నిర్ధారణ కలుగకుండ చేసెద

ను. (నలుదిక్కులం జూచి) ఎవ్వరును లేరు ఇచ్చట నొక క్షీర భాండమున్నది. దీనిలో నిపాలను మనసారదా్రెదను. (అని కొంతతా్రిగి భాండమునకు రంధ్రము వైచి పరుగెత్తును)

[పునః ప్రవేశము—యశోద.]

యశోద—ఔరా! ఏమి నాభాగ్యము? హరబ్రహ్మాదులు సైత మెవ్వని పాదరజంబును నొందనేరక యనవరతము వేకరుచుందురో, యనేకశతసంవత్సరములు వాయునిరోధమును జేసి పాదాంగుష్ఠము భూమిపైనిలిపి తపమొనర్చు నిరతతాపసులైన నెవ్వని సాక్షాత్కారమొందనేరక కష్టించుచుందురో, వ్రతనియమాదులొనర్చిన పరమకర్మయోగులైన నెవ్వని సన్నిధానము నంగాననేరరో, సన్నిహితయై, సహచారిణియైయున్న నా రమాదేవి యెవ్వనియాశయమెఱుంగకుండునో, యట్టి శ్రీరమాపతి, నారాయణుండు నాకొతయుం గుమారుండై, నాయంకపాళికయనించి తనమాటలవలన నన్నుం గృతార్థురాలినిగా జేయుట నాతొలిజన్మమునం జేసిన తపఃఫలమేగదా? అదేమి మాయయోకాని యెందరెందఱు మహనీయులు నీకుమారుండు దేవదేవుండని బోధించినను పుత్రవాత్సల్యమే కలుగుచున్నదిగాని భక్తిరస ముద్భవింప కున్నది. కానిమ్ము భక్తివిశేషమున ధ్యానించుటలేకున్నను నాపరాత్పరుని దర్శనస్పర్శన సల్లాపాదులచేనైన నాకు ధన్యత కలుగకపోవునా? (అందిందుచూచి) ఆహా! మాచోర గోపాలుండెక్కడికో పోయియున్నవాండే? నన్ను కనుమరిగించి యెక్కడికింబోయియుండును? ఎంతకాచెదనన్నను మాగోపాలకృష్ణుండు నన్నే మోసగించుచున్నవాండే! ఇప్పటినుండియే యిన్నిటక్కులు యిన్నిమోసములు నేర్చిన ముందెట్లగును? ఇంక వీనిని దండిం

కకున్న విధి లేదు (కొంచె మాలోచించి) ఆహా! యెట్లు దం
డింతును? నింకుతుమ్మెదల బారి నిరసించు ముంగురులు నిటల
ఫాంతమున నటియింప, శారదచంద్ర చంద్రికావిశద మనో
హర మందహాస మధరబింబమున కొక వింత కాంతి నివ్వ, ము
ల్లోకంబులఁ గొనఁజాలు వెలలేని తెలిదామరలవలపు సొంపుల
వెలివేయు వీక్షించిన నానంద మోక్షరాజ్య మొసంగు పుం
డరీకాక్షుల పరపుండరీకాక్షుమహిమము నుగ్గడింప, పున్నమ
చందురు విన్నాణము వెన్నదన్ను వెలలేని చెలువునించు మో
మునఁ దిలకించినవారి ధన్యులఁ జేయుచుండ, పదునాల్గులోకంబు
లనైనఁ భరియింపఁజాలు తిన్ననిబొజ్జ కదలాడుచుండ, ప్రత్య
వయవంబులనుండి పొంగి, పొరలి, పైనుబుకు లావణ్యసుధా
రసంబు కన్నులకొక పరమాద్భుతంబునించు మా రాజగోపాలు
మణిదర్పణ కపోలు, సుగుణాలవాలు, అష్టమీచంద్రవిభ్రా
జదసమఫాలు, నాముద్దులబాలు నా చేతులార శిక్షింపఁజా
లుదునా! (యోచించి) అయ్యో! శిక్షింపకున్న నెట్లు? లాల
నము చేయుటవలన ననేక దుర్గుణము లావరించును; శిక్షిం
చిన ననేక సుగుణము లావరించునని గదా లోకానుభవ
ము? ఏమి చేయుదమన్నను చేతులాడవు గదా దుష్టచేష్టల నా
లించి శిక్షింపవలయునని మనమున నెంతయో నిర్ధారపరచు
కొని పోవుదును గాని, దగ్గరకువచ్చి మా వేణుగోపాలుఁ డ
మ్మా యని చేతు లెత్తి, యేమియుఁ దెలియనిరీతి ముఖము
వంచి, నేత్రములనుండి చిన్ని చిన్ని కన్నీటిబిందువుల విడిచినా
ఉన్నకోపమంతయుఁ బోయి యెక్కడలేని ప్రేమయు వెలి
వచ్చి నా దేహమునే మఱపించును. (క్షీరభాండమునుఁ జూచి)
ఆహా! ఇప్పటనున్న పాలన్నియు త్రాగిపోయి యున్నవాఁడే?

ఎట్టులైనను నేను దొరికినా వానిశిక్షింపక మానను. కృష్ణా! కృష్ణా! (నిష్క్రమించును.)

[వెనుక యవనికనెత్తఁగా శ్రీకృష్ణుఁడు పరుగెత్తుచుండును. యశోద వానిని వెంబడించుచు.]

(అనుబంధము 39)

యశోద—(కృష్ణునిఁ బట్టుకొని) చోరగోపాలా! ఇంక నిన్ను విడువను. పసిబాలుఁడవని పోవనిచ్చినట్లంతయు నీపోకలు మానవుగదా? ఈగోకులంబుననున్న బాలకులందఱు నెట్టిసుస్వభావులై యున్నవారు చూచుము. నీవెక్కడనో విలక్షణపుత్రుఁడవు జనించితివి నాకు. నిన్ను నేఁడు విడువను. నీవెవ్వరియందునఁ జిక్కుపడవు. ఎవ్వరికిని భయపడవు. నేఁడు చూచెద నీచేష్టలన్నియు.

శ్రీకృష్ణ—(కన్నులఁ బులుము కొనుచు) జననీ! ఇంక నేనెన్నఁడును తప్పులు చేయను. ఈసారిమాత్రము నన్ను మన్నింపుము. నేనిదివఱకు నొకరినిమన్నించి యెఱుఁగుదును గాని మన్నింపుమని వేఁడి యెఱుఁగను.

యశోద—ఔరా! వెన్నకృష్ణా! దొంగతనమున వెన్న నంతయుఁ దినునప్పుడీవినయమెక్కడికిఁబోయి యుండెను? వెన్న నంతయు భక్షించి పరుగెత్తితివా?

శ్రీకృష్ణ—అమ్మా! నేను వెన్నను భుజింపలేదు. నీవు లోపలపోతివి. నేను కుండ బాగుగనున్నదా యని దానిని దాఁకితిని. కుండ రెండు భాగములై యేటికో క్రిందపడెను. అప్పుడు నేనుదానికై వెఱగంది నీవు వచ్చిచూచిన నేమందువోయని కన్నులు మూసికొని యాలోచించుచుంటిని. బాలురందఱువచ్చి నానోటిలో వెన్ననిడిరి. మాయమ్మ తిట్టును, వలదని నేనెంతచె

ప్పినను వినక మీగల్లి మే నిన్ను భక్షింపుమని చెప్పినది భుజింపుమని కడుసిక్కుచ్చి చేసిరి. నేను మ్రింగితిని. మ్రింగుట మాత్రము నాదితప్పు.

యశోద—ఔరా బాలకా! యెన్నివిన్నాణములు నేర్చియున్నావు? ఆవెన్నను దెచ్చియిచ్చినగాని నిన్నువిడువను. లేనిచో నా వెన్నుఁడు పచ్చినను విడువను.

శ్రీకృష్ణ—జననీ! ఆనవనీతము కడుదుర్లభమే? అనుభవించినవారికి మాత్రము సులభము. ధనికులకు మిక్కిలి కష్టము. (అని యశోదనుండి తప్పించుకొని దూరముపోయి నిలుచును.

యశోద—వీనిమాటలకు నవ్వుదునా లేక కోపగింతునా? ఏమో బాలుఁడని ఈ ద్రోసిచ్చితినా తుంటరిపనులనుఁ జేయును. దండింతునంటినా మనసుపుట్టదు. ఏమిచేయుదు ?

సీ. బాలుఁ డీతండని భావింతునందునా
యేపెద్దలును నేర దీక్రియంబు?
భయమెఱుంగుటను నై భయపెట్టనెంతునా
కిలిగి లేకొక్కఁడు గాసిలేదు
దండించి జ్ఞానంబుఁ దాల్పింతునందునా
తనుదాన నెబుద్ధి దప్పకుండు
ఏమెఱుఁగక యింటనేయుండునందునా
చొచ్చి చూడనిదొక్క చోటులేదు

గీ. తన్ను నెవ్వరైనఁ దలపోయఁ బారెకు
నోజలేదు భీతి యొకటెఱుఁగఁడు
ఎలిమినూరకుండఁ జెకసెక్కెముల నాడు
వట్టిశాస్తిసేయు భంగి యెట్లు.

(అని బాలుని వెంబడించి వానినిఁ పట్టుకొని)

యశోద—ఓహో! నీవు శ్రీకృష్ణుఁడవో?

కం. నీ వెవ్వఁడవు శ్రీకృష్ణుఁడవు
గారా యెన్నఁడును వెన్న కానరటగదా
చోరత్వంబించుకయును
నేరరఁట ధరిత్రి నిట్టి నియతులు గలరే?

కృష్ణా! చిక్కితివి. ఇఁక నెందు పోవఁగలవు? యెక్కడచూచినను తిరుగుచుందువు. ఏగుణము నీయందు లేదు! నీళ్ళని వెఱవవు. కొండయని భయపడవు.

క. ఎక్కడనైనను దిరిగెద
వొక్కయెడఁ గుణముగలిగియుండవు నియమం
బెక్కడిది నీకు మఱచినఁ
జక్కగఁబోయెదవు పెక్కుజాడలఁ బుత్రా.

(స్వగతము) ఈముద్దుబాలునిఁ గొట్టుటకు మనసురాదు. కావునఁ గట్టివైచెదను. (త్రాడు తెచ్చి కట్టుటకై యెన్నిమారులు బొజ్జకు చుట్టిన నది చాలకపోవుటఁజూచి) ఆహా! ఇదియేమిచిత్రము? ఈకుమారుని చిఱుతబొజ్జ కెంతపెద్దత్రాడుచుట్టిననుఁ జాలక యున్నదిగదా? ఈబొజ్జ లోకముల నెంతనుఁ గాంచని బొజ్జ గానున్నదే? కృష్ణా! కృష్ణా! కట్టుపడెదవా? లేదా?

శ్రీకృష్ణ—జననీ! నేను కట్టుపడవలయునా? నన్ను సులభముగాఁ గట్టివేయుమార్గము లనేకములున్నవి. నీవు పుత్రుఁడవని యింత ప్రేమించి యడిగిన నీకునుఁ గొంతకట్టుపడెదను.

యశోద—(బాలుని రోటికిఁగట్టి) ఇఁకెక్కడపోవఁగలవు? పడియుండుమిందు. (నిష్క్రమించును.)

శ్రీకృష్ణ—లోకమున నన్నుఁగట్టివేయఁజాలు భక్తి యొక్కటియున్న నేను సులభముగాఁ గట్టుపడెదను. అయినను నీబంధనము

వలన నాకై వేచియున్న నాభక్తుల బాధనముల విడిపించెద గాక. (అని రోటి నీడ్చుకొనుచు రెండర్జునవృక్షముల నడుమ పోవును. గొప్ప ధ్వనితో నావృక్షములు కూలి వానినుండి నలకూబరమణిగ్రీవు లను నిరువురు గంధర్వులు వెడలివచ్చి కృష్ణుని స్తోత్రము చేయుదురు.)

(అనుబంధము 40)

నల—దేవా! కృతార్థుల మైతిమి. నీదయావలోకనమున మాకు శాపవిముక్తి గలిగెను. నేను నలకూబరుఁ డనువాఁడను. ఇతఁడు మణిగ్రీవుఁ డనువాఁడు, నాతమ్ముఁడు. మే మిరువురము కుబేరుని నందనులము. ఒకనాఁడు కాంతలతోఁ గూడి యాకాశగంగయందు జలక్రీడలు సలుపుచుండ నారదమహామునీంద్రుఁ డచ్చోటికివచ్చి తన్ను సరకుసేయక యున్న మమ్ము భూలోకమున నర్జునతరువులై పుట్టు డని శపించెను. ఆశాపమువలన మేమింతవఱకు బంధమోక్షముఁ గానకయుంటిమి. నీవల్ల మోక్షము నొందితిమి.

మణి—మేము తెలివిఁదెచ్చుకొని యాతపోధనుని పాదములపైఁ బడి మన్నింప వేడికొన నాకరమదయాళువు ద్వాపరయుగమున విష్ణుమూర్తి కృష్ణావతారమెత్తి మిమ్ముల బడవైచును. అప్పుడు మీకు శాప విముక్తి గలుగునని ఆనతిచ్చె. మే మిఁక పోయివచ్చెదము. (అని నమస్కరింతురు.)

శ్రీకృష్ణ—గంధర్వులారా! మీకు శుభంబగుఁగాక. పోయిరండు. ఎప్పుడును ధనమదాంధులై పూజ్యులగువారి నవమానింపకుఁడు. తెలివిఁదెచ్చుకొనిమనుడు.

(నిష్క్రమము.)

శ్రీ

కృష్ణలీలనాటకము.

చతుర్థాంకము—ప్రథమరంగము.

బృందావన సమీపారణ్యము.

[ప్రవేశము—శ్రీకృష్ణుడు పాడుచు]

(అనుబంధము. 41)

శ్రీకృష్ణ—చంద్రోదయ మాగుచు వచ్చె. అల్లదే చంద్రుఁడు పూర్వాద్రిపై వెలుఁగొందుచున్నవాఁడు. ఆహా! చకోరములకు సంతసముఁ గలిగించి కువలయంబులకును కువలయములకును పులకించుతేని యాహ్లాదరసమును నించు యీచంద్రుఁ డెంత యొప్పుచున్నవాఁడు ?

సీ. విటసేనయయి దండు వెడలెడు వలతేని
కొమరారు రథహేమ కుంభ మనఁగ
కాముకధృతివల్లికలఁ ద్రెంపనెత్తిన
శంబరాంతకుచేతి చక్రి మనఁగ
మారుండు విరహాలి మానాటపులఁ గాల్పఁ
గూర్చిన నిప్పుల కుప్ప యనఁగ
విరహిణీమృగముల వేటాడ మదనుండు
తెచ్చిన మోహన దీప మనఁగ

ఆ. వె. వింతనునుపుగలిగి, వృత్తమై, యరుణమై
కాంతితోఁ జకోరగణము లుబ్బ
పొడమె నుదయాద్రిపై సొంపు పొడమఁ జంద్ర
మండలంబు గగనమండలమున.

ఇట్టి చల్లనివేళ వీనులకు విందుగ వేణుగానం బొనర్చెదగాక. (అని ము
రళీగానముచేయును)

(లోపలపాట. 42-వ అనుబంధములోని పల్లవి మాత్రము)

అల్లదే గోపకాంతలు వచ్చుచున్నట్లున్నది. వీరికిఁ గొంచె ముపదేశింప వలసియున్నది. మరుగుననుండి వీరిచర్యలఁ దిలకించి వీరి పూర్వజన్మజ్ఞానమునఁ దెలివిని కలుగునట్లు చేసెదను.

(అని మఱుఁగున డాఁగికొనును.)

[ప్రవేశము—గోపికలు పాడుచు]

(అనుబంధము 42)

1 గోపిక—ఆహా! మన మెంత మోసపోతిమి? యశోదగారాబుతనయుఁడంచును, గోపాలబాలుండనుచును, నవనీతచోరుఁడనుచును, తుంటరి కృష్ణుండనుచును నెంచి, మక్కువలునించి, మొనలేని మోహమునఁ గురించి, యశోదాదేవికొడ నారాజగోపాలుని గానకుశలంబుల వచించి చేలలమైతిమి గదా? ఈబృందావనమున నాబృందారకమూర్తి, సనకసనందనాది వందితుఁడు, ముకుందుఁడు, నందనందనుఁడు, మనలనుఁ గృతార్థులఁ జేయుటకై భూలోకమునకు విచ్చేసియుండుటను తెలియఁజాలక పోయితిమే?

2 గోపిక—అమ్మా! మన యశోదాదేవిదే భాగ్యము. పురాణపురుషుఁడగు నాకృష్ణమూర్తి నందనుఁడై జనింపఁ గలుగుటవలన నామె తపఃఫలమెంత కొనియాడ వలసియున్నది?

3 గోపిక—అయ్యో! ఇతడూరను వచ్చియు మన మనోరథములీడేఱవయ్యెఁగదా? మనకేల యట్టిప్రాప్తి లభించును? వేదములకైనఁ దొరకక, తపోమార్గమునకుఁ జిక్కక, యోగాభ్యా

సముసకుఁదక్కక, తనంత వెఱుగొందు నాకరమూత్మ, పావ
చిత్తులమైన మనకుఁ దర్శన మిచ్చునా?

1 గోపిక—ఓమల్లియలారా! మీ శ్రేష్ఠమైన మాకృష్ణునిఁ గాంచితిరా?

చ॥ నల్లనివాఁడు, పద్మనయనంబులవాఁడు, కృపారసంబుపైఁ
జల్లెడువాఁడు, మౌళి పరిసర్పిత పింఛమువాఁడు నవ్వురా
జిల్లెడు మోమువాఁ డొకఁడు చెల్వలమానధనంబు తెచ్చినో
మల్లియలార! మీపొదల మాటున లేఁడుగదమ్మ చెప్పరే.

4 గోపిక—ఓపాటలీ తరువులారా! మాకందములారా! మీరైన మా
కృష్ణునిఁ జూపరాదా?

2 గోపిక—అయ్యో! ఈకాంతారమున నెంత వెదకిన నేమి? ఆశ్రిత
హృదయుఁడు మనకుఁ జిక్కునె? ఆధూర్తగోపాలునిచర్యలు
మనమెఱుఁగమా? వాని కిట్టి మెత్తని మార్గములకుఁ గరుణవ
చ్చునా? మన దృఢభక్తి యనెడి త్రాళ్ళచే బిగించి, మనమన
స్సనెడి చెరసాలయందుంచి, వైరాగ్యమనెడి బేడీలు తగిలిం
చినగదా మనకుఁ జిక్కును. లేకున్న వాదొంగ యనఁగ నేమి?
మనకు దొరకుటనఁగ నేమి? (అని కొందఱు ముందునకుఁ
బోయి) ఆహా! అతనిపాదతలము లిందుకనుపించుచున్నవి.
ఈచరణము లేకదా భవతరణములు?

సీ. ఈచరణంబు లే యింపుని భావన
సనకాదిమునియోగ సరణినొప్పు;
ఈపాదతలములే మెలవాగ శృతివధూ
సీమంతవీధులఁ జెన్నమిగులు;
ఈపదాబ్జంబులే యిభకులోత్తమయాన
పాలేటిరాచూలి పట్టుకొమ్మ;

ఈసుందరాంగుఘ్రిలే యి దీవ రేకుణ
మోహకాంతా మనోమోహనంబు;

ఆ. వె. లీయదుకులరజము యింతి బ్రహ్మేశాది
దివిజవరులు మౌళిదిశలదాల్తు
రమ్మలార యిట్టి యమలపదంబుల
గాంచు భాగ్యమింక గలదొ లేదొ.

ఆహా! ఓధరిత్రీదేవి! యేమి పుణ్యముచేసితివియోగదా?

క. కిటిమై కౌగిట జేర్చెను
వటువై వర్థిల్ల గొలిచె వరకృష్ణుండై
యిటు పదచిహ్నములిడె నే
డటు బాముననేమి నోచితమ్మ ధరిత్రీ.

గోపిక— ఎప్పటివలెనే వాహరిని భక్తిమార్గముననే కట్టివేయవలయు. కావున నాతనినింత ధ్యానింతము. అప్పు డతఁడే యిచటు రాఁగలఁడు.

(అని యందఱు కన్నుమూసికొని ధ్యానింతురు)

(అనుబంధము. 43)

[ప్రవేశము—శ్రీకృష్ణుఁడు.]

శ్రీకృష్ణ—గోపకాంతిలారా! లెండు. ఏమి నేఁడు మీరందఱు మహామనులై యున్నారు?

గోపికలు—కృష్ణా! కృష్ణా! దొరకితివా! ఇంకెందుఁ బోగలవు? (అనిచేతులను కొందఱు, పాదములను కొందఱు వస్త్రమునుఁ గొందఱు పట్టుకొందురు.)

శ్రీకృష్ణ—వల్లవాంగనలారా! నిమ్మళింపుఁడు. కూరుచుండుఁడు. (అనఁగా నందఱు కృష్ణుని విడిచి దూరమున నిలుతురు. హరిణేక్షణలారా! మీరందఱకు సేమమా? మీయందఱు సౌఖ్య

మా ? ఇది సింహశార్దూలాది ఘోరమృగంబులు సంచరించెడి మహావనమే ? ఇటకు మీ రొంటిపాటునఁ గావచ్చునా ! అందును రాత్రికాలమున నబల లిలు విడిచి వచ్చుట మహాపరాధ మగును కదా? ఇంతవఱకు మీతలిదండ్రు లెంత వేకరుచుందురో ? మీయన్నదమ్ము లెంత వెదకుచుందురో? బావమఱఁదు లెంత భయపడుచుందురో ? వారికి జెప్పియైనను వచ్చితిరా ?

శా. మేలా మీకు? భయంబు పుట్టదుగదా మీమదిన్? సింహశా
ర్దూలానేకపముఖ్యముల్ దిరిగెడిన్; దూరంబు లేదెంతురే?
యేలా వచ్చితి రీనిశాసమయమం దీరీతి రానచ్చునే ?
బాలల్ జాలు లతాంగులార చనుఁడీ సంప్రీతితో మందిరన్.

1 గోపిక—ప్రాణవల్లభా ! మాయిండ్లవఁదఱికిని సేనుమే ఇచ్చటికి వచ్చుట యేలయని లోకారాధ్యుఁడవగు నీవే యడిగిన మేమేమి చెప్పఁగలవారము ? నీదివ్యశరీరసంస్పర్శనమువలనను, నీయనవరతక్రీడావినోదసుఖమువలనను, నీసురతసుఖము వలనను, నీ యభినవ సరససల్లాప సౌఖ్యమువలనను, నీయధరామృతపానమువలనను, ధన్యలగుటకునై నీమురళీగానము విని నంతనే పతుల మాటాడింపక, సుతుల నాదరింపక, బావమఱఁదుల నాశింపక, నీసన్నిధికి వచ్చియున్నారము. త్రాహి యని శరణొందియున్నారము. ఈ విరహతాపమును సహింపఁ జాలము.

శ్రీకృష్ణ—ఇందుముఖులారా ! ఇదియా ధర్మము ? ఇదియా కులాచారము? ఇదియా మీకును మాకును నాచరణీయము ? ఇన్నిదినములు నాసేవాభాగ్యము మీకు గలిగియుండియు జ్ఞానము లభింపదయ్యెగా ? అయ్యో ! బంధువుల కందఱికిని

దలవంపులుగా జారిణులై జారభోగము నభిలషించి యిందు
వత్తురే ?

చ. తలుపరిసున్నఁ జేసి హృదయేశుల సిగ్గులఁ జంపి యుత్తమా
మల నెఱిఁ ద్రుంచి సోదరుల మానము పోవఁగఁ గొట్టి తల్లిదం
డ్రుల రుచిమాన్చి బంధులకు రోతయొనర్చుచు జారవాంఛఁ జే
వలతురె సత్కులాంగనలు వత్తురె లోకులుచూచి మెత్తురే.

అకటా ! జారిణీసంభోగమువలన నేమైన మీకు రుచికలదని యెం
చితిరా ?

సీ. ప్రాణేశుఁ డెఱిఁగిన ప్రాణంబుపై వచ్చు
రాజెఱింగిన మనరామి గల్గు
మామ యెఱింగిన మమత యే చెడిపోవు
తలవరి యెఱిఁగినఁ దప్పు కల్గు
తలిదండ్రు లెఱిఁగినఁ దల యెత్తకుందురు
వదినగా రెఱిఁగిన వాసి పోవు
ఆత్మజు లెఱిఁగిన నాదరింపకయుండ్రు
బంధువులెఱిఁగిన బవిసిచెడును

ఆ. వె. ఇతరు లెఱిఁగిరేని నింతయుఁ జులకగాఁ
జూతు రిందునందు సుఖము లేదు
యశము లేదు నిర్భయానందమును లేదు
జారతనము సుఖమె చానలార.

లేక మీరు పొరబాటున వచ్చితిరా ? ఇది యమునానదీతీరపల్లవిత
రమ్యకాంతారముగాని వేపల్లెయుండలి మీ కటీరములు
గావు. చక్కఁగ నాలోచింపుఁడు.

2 గోపిక—దేవా ! ఈ తుచ్ఛముగు దేహసౌఖ్యమునుఁగోరి యిందు
వచ్చితిమని యెంచితివా ? ఎంతపొరబడితివి ?

శ్రీకృష్ణ—అటులైన మీరువచించిన వాక్యములయందుఁగల "శరీర స్పర్శన"మనుపదమునకును, "కామబాధ" యను పదమునకును "నీవిరహాగ్నిని సహింపక" యనుపదమునకును "సురత" మను పదమునకును, "అధరామృత" మను పదమునకును భావమేమి?

2 గోపిక—సర్వేశ్వరా! శబ్దబ్రహ్మవై, సకల వాక్యజాలంబుల కర్థ స్వరూపుఁడవైయున్న నీవెఱుంగని యర్థమర్థముగలదే? అయినను మామన సరయుఁగోరి యడిగెదవుగాక. దివ్యశరీర స్పర్శనమనఁగా, వాచామగోచరమై, సచ్చిదానందగుణమగు నీతేజమునందు మే మనుతేజమును లయమొనర్పుమని మా యభిప్రాయము. ఇఁక కామబాధయనఁగాఁ దుచ్ఛమగు మన్మథబాధయని మాతాత్పర్యము కాదు. కామక్రోధాది గుణములనెడి శత్రుబాధనుఁ దొలఁగించి మానసశుద్ధిఁగలిగించి, జ్ఞానము దయింపఁజేసి, మోక్షసుఖమిమ్మని మాయభిప్రాయము. మఱియు నీవిరహతాపమనఁగా జ్ఞానానందము యుండవగు నీయం దవిద్యచే నారోపింపఁబడిన యజ్ఞానాసత్య దుఃఖములచేఁ గూడియుండు జీవత్వము నీవిరహమునఁ బ్రాపించిన దుఃఖము గావున నట్టివిరహమును పోఁగొట్టి సచ్చిదానందమూర్తియగు నీయం దేకాకారముగ పరిణమింపఁ జేయుమని మా యభిప్రాయము. సురతమనగా నీయందు భక్తిమై క్రీడించుచు ప్రత్యగాత్మ పరమాత్మలనక భేదము కల్పింపుమని యాశయము. అధరామృతమన సర్వసుఖములను ధిక్కరించుచు మోక్షపద సుఖమిమ్మని నిన్ను వేడువారము.

3 గోపిక—లక్ష్మీరమణా! మే మనవరతము నీయందే దృష్టిఁగలిగి భవద్భక్త్యాధీనమానసలమై, నిన్ను సేవించుటకై వాంఛించియు

న్నారము. మాకు నీభక్తియే మోక్షదాయకమని నమ్మియున్నారము. పతిపుత్రాదిసంసారము నించుకయైనఁగోరము. కావున ననన్యధాగతికల మముఁ మాకుఁ దరణోపాయమును వచించి కృతార్థలను చేయుమని వేఁడుచున్నారము.

శ్రీకృష్ణు—గోపికలారా! మీయాశయము మిక్కిలి సమంజసము. మీరు నన్ను సేవించుటకై, నావలన నధ్యాత్మవిద్యోపదేశము నొందుటకై జనించిన మహామునులుగాని నిక్కంపు గోపకామినులు కారు. కావుననే మీరిట్టిసుజ్ఞానముఁ బొందియున్నారు. అయినను నేఁడు వేదాంతజ్ఞానమును కలిగియున్నను లోకమర్యాదను విడువఁబాడిగాదు. లోకమునఁ గొందఱు మూఢాత్ములు మనలనుఁజూచి సందేహింతురు. మఱియు నాయందు వ్యభిచారదోషము నారోపించి, నన్ను పరిపరినిందింతురు. వారు పరమార్థము నెఱుఁగఁజాలరు. నాయందు భక్తిభావనచే విశేషజ్ఞానముగాంచినవారు కామినులైననేమి? కాముకులైననేమి? వారికి ముక్తినొసఁగుట నాకెంతయుఁ గర్తవ్యముకదా? కావున మీరును లోకవిదితలు లోనుగాక, బాహ్యప్రపంచమున సంసారులవలె నటించుచు, నంతమందు నన్నుఁ ధ్యానించుచు జ్ఞానమవలంబింపుఁడు మీకు ముక్తికలుగును. ఇదియుఁగాక భామలకు పతికంటె వేఱొక్కదైవముకలదే? ఆపతినే నారూపునిగభావించి పతికి పరిచర్యలఁ జేయుచు నప్పుడప్పుడు నన్నుఁ దిలకించి జ్ఞానంబు నొందుచు కాలముఁ గడపి యంతమందు మోక్షము నొందుఁడు.

చ. మరితలు నన్నుఁగోరి యిటవచ్చితిరింత గొఱంతలేదు మే
లొనరె సమస్తజంతువులు నా ప్రియంబులుగావె ఘాకునై

ననుఁ గొలువంగఁ బోలును సనాతనధర్మము లూఁగువారికిన్
పెనిమిటులన్ భజించుటలు పెద్దలుచెప్పుచు నుందు రెల్లెడన్॥

క॥ నడవడికొఱగాకున్నను
బహుగైనఁ గురూపియైనఁ, బాముకుఁడైనన్
జడుఁడైన, రోగియైనను
విడువక పతిసేవఁ జేయ వెలఁదికిఁదగదే॥

నాదర్శనధ్యానాకర్ణనములవలననే మీకు ముక్తి లభింపగలదు.

క॥ ధ్యానాకర్ణనదర్శన
గానంబుల నాతలంపు గలిగినఁ జాలున్
పూనెదరు కృతార్థత్వము
మానవతుల్ చనుఁడు మరలి మందిరములకున్॥

4 గోపిక —

మ॥ ఘనలక్ష్మీయుతమై, మహాశుభదమై కామాదివిధ్వంసియై
సనకాదిస్తుతమై నిరంతరతపస్సంతప్తపుణ్యాంగజీ!
వసమైయొప్పెడు నీకథామృతము త్రావంగల్గునె భూరిదా
ననిరూఢత్వము లేనివారలకు మానారీమనోహారకా॥

చెలులారా! లెండు. ధన్యలమైతిమి. ఈశరత్కాలపు వెన్నెలయం దీమాధవుని నింత యారాధింతము.

(అని జలానాట్యముఁ జేయుదురు.)

(మెల్లఁగ యవనిక పడును.)

చతుర్థాంకము—ద్వితీయరంగము.

మథురాపురి కంసునియాస్థానము.

[కంసుఁడు, మంత్రులు, అక్రూరుఁడు నుందురు.]

కంస—మంత్రులారా! ఇప్పుడున్నయుదంతమంతయుఁ దెలిసెను కదా? నాచేసినయుద్యమములన్నియు నిష్ఫలములయ్యె. మా యోపాయములన్నియు వమ్మయ్యె. అయిన నొక్కదానికై యూరట చెందవలసియున్నది. నాశత్రువుఁ డెందో యవిదితనామధేయుఁడై, మదీయదృష్టిపథంబునఁబడక యిదివఱకుఁ దప్పించుకొని తిరుగుచుండె అట్టివాఁడిప్పుడు కట్టడి యాదవగోపాలుఁడని తెలియుట మిక్కిలి మాకు సహకారిగదా? అందుకై నేను దీర్ఘాలోచన మొనరించి, యెట్లైనను వానినిటకు రప్పించునుపాయంబు వెదకి యిటకువచ్చినతోడనే వాని నస్మదీయ కృపాణధారచే వెనే ఖండింపఁదలఁచియున్నాను ఈయుపాయ మపాయమా, నిరపాయకరమా యనుట నాలోచించి మీమీ యభిప్రాయముల నొసఁగవలయు. లంబకర్ణా! నీవేమందువు?

లంబ—దేవా! సర్వజ్ఞులు మీకుఁ దెలియని విషయముగలదే? అయినను దేవరవారు నాయభిప్రాయమడుగుట నన్నుఁ గృతార్థునిఁ జేయఁదలచి కాని వేఱుకాదు. ఇప్పుడు మనమేల వానినిఁబిలిపింపవలయు? మనకు శత్రువైనవాఁడు ద్వేషమవలంబించి దానిసాధించుటకై మనయొద్దకేవచ్చును. అప్పుడు వంటయింటి కుందేటినిఁ జేత నలిమిన ట్లవలీలగ వానిని ద్రుంతము. దీనికై మనమేల ప్రయాసపడవలయు?

కంస—ఇదియునొకమార్గమే. తామ్రచూడా! నీయభిప్రాయమేమి?

తామ్ర—స్వామీ! నాయభిప్రాయమేమున్నది? ఊరకనన్ననుపుడు. నేఁబోయి సమయమువేచి వానిని సంహరించి వచ్చెదను.

కంస—ఉండనిమ్ము. తాళభుజా! నీయాశయమేమి?

తాళ—దేవా! మనకేల యాలోచన? నిశ్శంకముగ రాజ్యమును పాలించుచుందము. బాలుఁడేమి; మనకు శత్రువనంగ నేమి? వాఁడు మనకేమొగ్గొనర్చి యున్నాఁడు?

కంస—నీది ధీరమతము కాదు. కుంభనాసా! నీవేమందువు?

కుంభ—నాకుఁజూడ మనమై వానినిందు బిలిపించి చంపినను సరియే. లేక వాఁడే వచ్చిన తఱువాత సంహరించినను సరియే. మీకేది సమాధానమో నాకు నదియే సమాధానము.

కంస—సమంజసము. అక్రూరా! నీ వీ తొలిజామునఁ బయనమై బృందావనమున కరిగి, యిచ్చట నేనొక ధనుర్యాగమునుఁ జేయ నెంచి యున్నాననియు, నందులకై యాగోపాలుని నిందు రాఁ గోరితిననియుఁ జెప్పి వానినిఁ దోడ్కొనిరమ్ము.

అక్రూర—కంసరాజేంద్రా! కొంచెము దీర్ఘాలోచన మొనర్పుము. ఈ కార్యము మిక్కిలి ఘోరము. మహా పాపకరము. పాపకర మొక్కటియే కాదు. బంధుహింసాకరము. ఆగోపాలమూర్తి నీచే వధింపఁబడువాఁడు కాఁడు. అతఁ డాద్యంత శూన్యుఁడు. ఆదినారాయణుఁడు. భక్తిభావమున నతనిని శరణొందితివేని నిన్ను క్షమింపఁగలఁడు. అతనియెడ ద్వేషమూని యూరక నశింపకుము. ఈధనుర్యాగవ్యాజమున నీవతనినిఁబిలిపించినను దీనితత్వము నతఁ డెఱుఁగఁజాలఁడా? మృత్యువునుఁ జేరంటము నకుఁ బిలిచిన ట్లతని నేల యిందు పిలిపించెదవు? మానుము. ఈ దురాలోచనను వదలుము.

సీ. [illegible] భీ[illegible] కయుపహ్నా కేలల

చెంబిల్చుడుబుద్ధి దూరుఁడెవఁడు?

ప్రాణానిలగ్రాహ ప్రౌఢమృత్యువుఁబంట
వసియు పరమ్మును బందయెవఁడు?
గిరిగహ్వరాసుప్త వరకేసరిని లేపి
యెలయఁబిల్చు వివేకహీనుఁ డెవఁడు?
లీలానుసంచరత్కాలాహికన్యకై
బవళి పుసుచు మూర్ఖ భావుఁ డెవఁడు?

గీ తన్నుహరియింపసమకట్టియున్నవాని,
ఘోరయమరూపమున తన్నుగోరువాని,
వికటశత్రువుపిలువ నీవొకఁడుదప్ప
కలరె యెవ్వరైననీభూమి కంసరాజా.

కంస — ఛీ! పలుగాకీ! కన్నుమిన్నెఱుంగవా? నాయెదుట నానిర్భయముగ ననాచ్యములఁ బలుకుచున్నాఁడవు? అధికప్రసంగీ! నిన్ను కార్యాకార్యముల నేను విచారించితినా? విధించిన కార్యము నీతలపైనున్నది నాశాసనము నీకుఁ దెలియును కదా? నీవీకార్యము నొనరింపవలయు ననుట యొకటి; యముని సన్నిధికేగవలయుననుట మరియొకటి. ఈరెంటిలో నొక్కటి నీకుఁ దప్పినది కాదు? పొమ్మిచ్చటనుండి' రేపు సాయంసమయమున నా బలరామకృష్ణుల నాకప్పగింపనే వలయు.

మ అరుదామోఁగద మూఢచిత్త భవదీయాపారపాండిత్యమీ
ధరణిన్ బాలుని, శక్తిదూరుని, నిరాధారాత్ముఁగన్, హీనునిన్
వరవీరుండని ధీరుఁడంచని రణప్రావీణ్యుఁడంచుం జెదో
ఖరఖడ్గాంచితధారదృంభనె మహాకష్టంబె దుష్టాత్మకా.

ఎంతశత్రువైనను వాఁడొకఁడేకదా యుంకునది?

అక్రూర — రాజేంద్రా! శాత్రవుఁడొకఁడైననేమి? అతఁడు త్రిలోక

వీరుఁడు. పూతనను వధియించినే కృష్ణుఁడొక్కఁడేకదా యుం
డెను ?

సీ. ఘనరూపపూతన చనుబాలుగ్రోలుచు
నుర్విపైఁ గూల్చె తానొకఁడెకాఁడె ?
అలతృణావర్తుని నవనిపైఁబొలియించె
నొప్పరనాబాలుఁ డొకఁడెకాఁడె ?
ప్రకటబాహాబల శకటాసురునిఁగూల్చె
నురుశక్తిగోపాలుఁ డొకఁడెకాఁడె?
విపులశౌర్యవిభాస వృషభాసురాసుల
నొక్కటపరిమార్చె నొకఁడెకాఁడె ?

గీ. ధేనుకాసురు కడతేర్చె; కానవాగ్ని
మిగిలనేర్చెను; కాళీయుపొంగునార్చె;
నొక్కఁడేకాఁడె శ్రీకృష్ణుఁ డొక్కఁడంచు
ప్రేలవలదింక నీపాలిమృత్యువతఁడు.

రాజునకుఁ జేటు సంభవించుతఱి దాసులు తమ యభిప్రాయముల వెల్లడించుకొనుట చెప్పరాని యధర్మమగు; గావున నింతవచించితి. నీవు పూతననుఁబంపి యేఫలమును సాధించితివి ? తృణావర్తశకటాసురుల నూల్కొల్పి యేలాభమునొందితివి ? అఘాసుర, ధేనుకాసుర, గార్దభాసురు లను నీమంత్రుల నా కృష్ణునిమీఁదఁ బంచి యేపురుషార్థమును సాధించితివి ? వానితో సాధింపనికార్యసిద్ధిని దీనసాధించెదవు గాఁబోలు ? వానికంటె నాగోవిందుని నిందు బిలిపించుటయం దించుకవిశేషము కలదు. అప్పుడు కార్యవైఫల్యమొక్కటి మాత్రము లభించుచుండెను. నేఁడు కార్యనాశనమునకుఁ దో డాత్మనాశనమును లభింపఁగలదు. నేనేమిచేయుదును? అవశ్యము పోయెదను.

రాజాజ్ఞను మీరి స్వామిద్రోహమునకొడిగట్టఁజాలను. ముదల నైన వెళ్ళివచ్చెదను.

కంస — (మహాకోపముతో) ఓరీ! దాసునివలన నీతి నేర్చుకొనవలయునా? ఆ బాలునిఁ జంపుటకుముందు నిన్ను జంపెదను. మాఱాడితివా చచ్చితివి గాక! క్షమాపణము వేఁడిన సరి, లేకున్న నీఖడ్గమున — — (అని ఖడ్గమెత్తును)

అక్రూర — నిన్నా నేను శరణొందునది! బాలఘాతకుఁడవై, యన్యాయతత్పరుఁడవై, గోబ్రాహ్మణహింసకుఁడవై, పరమపాతకివై యున్న నిన్ను క్షమాపణవేఁడికొనిన సత్ఫలమేమైన లభింపఁగలదే? సర్వలోకశరణ్యుఁడగు నా గోవిందుని శరణొంది దుర్లభమగు మోక్షపదవి నొందెదఁ గాక. నీవింద్రుఁడవు, చంద్రుఁడవని యెల్లవేళల స్తోత్రముఁ జేయు నీమంత్రులమాటలు నీకు పథ్యములును, నీతివాక్యములు విషములును నగు. కానిమ్ము; ఇదె పోయెద. నీవెత్తినబాహులదండము, నేనిక్కంపు విష్ణుభక్తుఁడనని యట్టి యొక మానుసు నిల్పుగాక. రాజద్రోహము రాకుండ నీయుప్పుదినినందుకై నీకు పుచేయువాఁడ.

(అని వెడలిపోవును. కంసుఁడెత్తిన ఖడ్గమట్లె యుంచును)

యవనిక పడును.

చతుర్థాంకము — తృతీయరంగము.

మథురాపట్టణము — నిర్బంధగృహము.

(దేవకీ వసుదేవులుందురు)

దేవకి — ఎన్నఁడు నానందనునిఁ గాంతును? ఎన్నఁడు నాముద్దులకృష్ణయ్యనుఁ దిలకింతును! ఎన్నఁడు నాచింతల తుదిఁ గాంతును? ఆ వ్రేపల్లెయందు శుక్లపక్షచంద్రకళలగిది దినదినము వృద్ధి

గాంచు వాడుమూడని నొక్కతూరి గాంచవలయునన్న సాధ్య
ముగాక యున్నదిగదా?

సీ. లేవెన్నెలలరేని లీలగూరయించు
సుకుమారుఁడిక నన్నుఁ జూచు టెపుడొ
సమ్మోదమునఁగిన నమ్మా! యనుచుబిల్చు
తనగారుపలుకులు విను టెపుడొ
చిత్తమానలఁ గొల్ప నిత్తెరంగునఁ జేతు
లెత్తగా మదిని హత్తించు టెపుడొ
అందందు చనుదెంచి చిందులు ద్రొక్కుచు
కామరుంగుగోర్కెల గోరు టెపుడొ

గీ. ఆటలాడుచు చేర ముద్దాడు టెపుడొ
చెలగి తొడపైన నిదురింపగలుగు టెపుడొ
కనులు తనియంగ మాకృష్ణుఁ గాంచు టెపుడొ
అవని నాజన్మ సార్థకంబగుట యెపుడొ.

చ. పలికిరి నారదాది మునిభాగవతుల్, హరి కృష్ణనాముఁడై
కలియుగధాముఁడై వెలిగె కాంచన చేలుఁడు గోకులంబునన్
కలికిరొ నీసుతుండనుచు కాంతులు దీరునటంచు సజ్జనుల్
చెలగుదురంచు నయ్యది విచిత్రమొ, సంభ్రమమో వినోదమో॥

మ. ఘనచిత్సత్త్వవిభాసమై, శ్రుతిచయాగమ్యార్థమై, శుద్ధమై,
అనిరూప్యంబునునై యనూహ్యచరమై యానందరూపాఢ్యమై
సనకాదిస్థిరమానసాబ్జములమై సాక్షాత్పరబ్రహ్మ నా
తనయుండై జనియించెనౌర యిలమద్భాగ్యంబు సామాన్యమే.

చ. కనులమునందంబు పెంచి తనకాంతులనద్మనుని౦చి మెల్లెడన్
మనమున ప్రేముంచి బలుపల్కుల మమ్ములుపల్కరించి మ

మ్మనుప్రగ నాదరించి మణిహారరుచు ల్వెలిగించి మించుమిం
చినగతి కానఁడాయె నిఁక చిన్నికుమారునిఁ గాంచుటెన్నఁడో.

మ. మనునెండ్రై నఁదలంచునో, తలఁకఁడో, మాయొద్దకే తెంచునో
భ్రమ దాపిర్ఛవవేళఁ దామరచనో, భావించెనో, యెంచఁడో
కమలానాథుఁ డు తల్లిదండ్రులగఁ కాంక్షించునో కోరఁడో
కమలాక్షుం డిటు చేరఁగల్గెడినొ భాగ్యం బెట్లు రాజిల్లునో.

శా. కారాగారనివాసమోర్చితి, మహాకష్టంబులే నోర్చితిన్
క్రూరంబౌ సుతహానిఁ గోర్చితిఁ, గదగ్రోచ్ఛిన్నకౌమారకా
ర్తారావంబును నోర్చితిన్, తనుజరక్తాపారమే నోర్చితిన్
ఓ రాజీవదళాక్ష! నిన్విడుచు టీనోర్వంగలే నక్కటా.

గోకులబృందావనమున సుఖముగ నానందముఁ దున్నవాఁడని యించుక మనస్సంతోషముఁ గలిగియుంటినిగదా? ఆసౌఖ్య మంతయు నేఁడు వమ్మయ్యెనే? నిన్ను రాజస్థానమున ధనుర్యజ్ఞమనెడి యొక మిషను గల్పించి యాగోపాలునిఁ గొనితెచ్చుటకై యకౄరునిఁ బంపునటుల నాదురితాలవాలుఁ డగు కంసుఁడు నిర్ధరించినాఁడని యిప్పుడుగదా వింటిని? అకటా! దీని కేమిసేయుదు? పుట్టినక్షణముననే నిండువెన్నెలరేని చందమునించు నానందనుని మరలఁజూచుభాగ్యము లేనట్లయ్యెగా? కట్టా, దీని కా యకౄరుఁ డెట్లు సమ్మతించెను? వివరముఁ దెలిసికొనుటకై నవకాశము లేకపోయెనే? పరమభక్తుఁడై, యతిసుస్వభావుఁడై యున్న అకౄరుని కిట్టిబుద్ధిపుట్టెనన్న నింకెవ్వరిని నమ్మవలయు? అయ్యో! చెడుగుసంభవించు కాలమున నెట్టివారి కెట్టిబుద్ధి పుట్టునో యెవ్వరెఱుంగుదురు?

వసుదేవ.—అకటా! తరుణీ! నిజకుమారుని సందర్శించు నభిలాషమున నింతవంత కుందెదవుగాక భవతారకుఁడైన పరమపురుషుని

కుమారునిగా బడసినందున భవ్యమోక్షపదవి కెదురుచూచు చున్నారమని దలంపవుగదా? కారాగారబంధనమే యుండుగాక; అవాచ్యకష్టములే కలుగుగాక? చిత్రహింసలే సంభవించుగాక. నిరంతరయోగిజనమానసకమలకర్ణికారవిరాజమానమై, నిత్యానందాఖండపరంజ్యోతిస్స్వరూపమై, లక్ష్మీమందిరమైన సత్స్వప్రకాశమును గంటిమి ధన్యతగంటిమి గదా! ఆహా! కృష్ణకుమారా! అవిదితప్రభావా! నిన్ను యోగులు గాంచనేరరు. పరమజ్ఞానయోగులు తెలియఁజాలరు. మేము నీస్వరూపమును కనులార చూడగల్గుట మా పుణ్యవిశేషమే గదా?

ఉ. కానరు యోగిపుంగవులు కానరు సాంఖ్యమతావలంబులుం
గానరు కర్మయోగులును గానరు భక్తివిశేషసిద్ధులుం
గానరు జ్ఞానసిద్ధులును కంజదళేక్షణ నిన్ను కన్నులం
గానగఁ జేయుటెల్ల తొలిగల్గిన పుణ్యఫలంబు గాదొకో.

శా. శోకంబల్లనహెచ్చె, తాపగరిమల్ శోషిల్లె నంగంబు ను
ద్రేకంబారగ శక్తిదూలె మనముద్వేగంబునుం జెందె నీ
లోకంబారెను భంగిశోచ నినునాలోకింప కీధావనిన్
శ్రీకారుణ్యపయోనిధీ! మనుదుమే చింతాగ్నిజీవింతుమే.

[ప్రవేశము — అక్రూరుఁడు]

అక్రూర — అమ్మా! దేవకీదేవి! నమస్కారములు. ఊరడిల్లుము. ఇంతలోననే నీనందనునిఁ దిలకింతువు లెమ్మా.

దేవకి — అన్నా! అక్రూరా! నమ్మియున్న నీయట్టివాఁడునైతము పయోముఖవిషకుంభమై నానందనుని హింసింప సమకట్టియుండ నాకూరట యెట్లుకలుగును? జీవితమెట్లునిలుచును?

అక్రూర—అమ్మా! ఎట్టికర్ణకంటకములగు మాటలనాడితివి? ఆకంసుని దురుద్దేశమునఁ దనతావుఁ దప్పి, క్రూరభాషణములకుఁ గడునోర్చి, కంసశాసనమున గళవళపడి, నాకుఁ గలిగిన యంతస్తాపదవానలమున మాడి వెలికివచ్చి పోవు నాజీవితలతను మొదలంట నేఁడు కోసివైచితివి. జననిరో! నాకు స్వామియై, నన్ను మన్నించుప్రోడయై, నాదైవదైవమైన గోవిందునికి నానోటివెంట కృత్రిమసంధానము వచింపవలయునే యని దుఃఖించి, దుఃఖించి, భవాదృశసాధ్వీమణి నానిష్కల్మషత్వము నెఱిఁగి, నాతాపముఁ బాపును గదా యని నమ్మియుంటినిగదా? ఊరివారందఱు నను దూషించుచున్నను, పశ్చాత్తాపవహ్ని ననుఁగాల్చుచున్నను, దుష్కృతమూలముగు నారకహాలాహలము నను లోలోన హింసించుచున్నను, పరమపురంధ్రిమతల్లియగు నీయాదరణమనెడి పట్టుకొమ్మ యొకటియైన లభించునుగదా యను నూరటచే విసికివిసికి పరితాపమువాడుచున్న నామానసతీవె నతిభారముగ మోసికొనియుంటినే? నాభక్తిభావనశీలముల నింతవఱకు నెఱిఁగియున్న నీకే కరుణగలుగకయున్న నాబృందావనమునందింకెవ్వరు నాయందక్కటికముఁ జూపఁగలరు? తల్లిరో! నను భీకరాగ్నిజ్వాలల నింతింతదహించియున్నను, సకల శస్త్రసంచయములచే నాయంగముఁ దుత్తునియలుగ ఛేదించియున్నను, నన్నొక తైలకటాహమునను౦చి చలచలకాచి మ్రింగించియున్నను, మహాయంత్రమునను౦చి సకలావయవముల వేఱుపఱచియున్నను, అంతయును సంతసమున భరించుచుంటినిగాని యిట్టి మర్మభేదనములై, జీవచ్ఛరీరహింసకములై, తాపాతితాపావహములై, పరతాపోద్రేకములై, నీయట్టి

సతీమణి నోటివెంట వెలువడిన యీ యపనిందా వాక్యముల నేఁ భరింపఁజాల. భరించి యిఁక బ్రదుకఁజాల. జననీ! మనో వాక్కాయ కర్మముల నేక్షణమునందైన, నేఘడియందైన, నే యామమునందైన, నేదినమునందైన, నా మానస మిట్టికల్మషావహ ఘోరవంచనకార్యమున కెడమిచ్చియుండిన మొగమె చ్చకములకైనను, మతిభ్రమచేనైనను యీ వేదాంతవీధికాలోలు, రక్షితలోకజాలు, కరుణాలవాలు, మణిమయకపోలు, భక్తావనశీలు, నాగోపాలబాలునెడ దుశ్చింతన మొనర్చియుం డుసేని మదీయజిహ్వాగ్రమున క్రిమికీటకములు జనించుఁగాక. అన్మదీయాంగంబునకు మూర్ఛ, క్షయ, కుష్ఠు, పాండురోగాదు లొక్కసారియె జనించి మలమూత్రములఁ బొరలాడి, కాక, క్రిమి, గృధ్రకంబులచే భుజింపఁబడుఁగాక; రౌరవాది నరక నివహంబులన్నియు, నన్నుఁ లోఁగొని దుర్గంధపూరితశోణితముల ముంచి నిమిషనిమిషమున కింతింత యెక్కువగ బాధింతురుగాక. ప్రాణావసానవేళయందు దిక్కులేక, నానోటనింత నీరుపోయువారైన లేక, స్మశానంబునఁబొరలాడి, ఘోరపిపాసాబాధితుఁడనైన, నాయవయవంబులు మంటకలియునుగాక. అమ్మరో! ఇందుకు ధర్మాధిదేవతయగు యముఁడును భువనైకరక్షకులగు త్రిమూర్తులును, యెల్లవేళల నెల్లచర్యల బాయకచూచు సూర్యచంద్రాష్టదిక్పాలాదిదేవతలును సాక్షులగుదురుగాక. ఇంతకును నమ్మవైతివేని నన్నిదె నీశాపాగ్నిచే దహింపుము. వలదనను. (అని చరణములఁబడును.)

దేవకి—(ఆలింగనము జేసికొని) అన్నా! నీయాత్మశుద్ధినరయక పల్కినమాటలకై గనలకుము. అక్రూరా! ఆకృష్ణుని నిందు దోడ్తేర కంసుఁడు తలచియున్నాఁడే. ఏమిచేయుదును? ఆ కృష్ణునితో

సీ. అలనాఁడు కలఁగాంచినట్టుల నినుఁబంపి
వంతఁగుందెదమంచు పలుకుమన్న
పరమాత్మ! నిను పుత్రవరునిగాంచియు దుఃఖ
మునుగాంచ మాపాప మనఁగదన్న
బంధనాలయములో బహుకాల మిఁక మేము
మనఁజాలమని నీవు వినుపుమన్న
అంతలో నొకసారి యమలమా నీరూపు
వెలయఁజూపుమటంచుఁ దెలుపుమన్న

ఆ. వె. కరుణమాని మమ్ము గాంచ నుపేక్షింప
మాఁదుప్రాప్తియించుఁ బలుకుమన్న
వేణుగోపబాలు వేడుకఁ దిలకించి
రాగదన్న శుభము తేఁగదన్న.

అక్రూర — అమ్మా! నీవేమియు భయపడకుము. కంసునకు కాల మాసన్నమైనది. ఏదేవుని, శక్ర, వహ్ని, వాయువులు శోషింపఁజేయ నేరవో, ఏపరంధాముని సంకల్ప వికల్పముల భువనములు జనించి లయించునో, అట్టివాని కంసుఁ డేమియుచేయఁజాలఁడు. రాజాజ్ఞోల్లంఘన పాపము రాకుండ నాగోపాలదేవునిఁగొని తెచ్చుటకై పోవుచున్నవాఁడ. ఆయుదంతము నీతో వచింపవచ్చితి. నాకానతిమ్ము. నేఁబోవలయు శీఘ్రకాలము. నీ కుమారుని నీయొద్దకుఁ దెచ్చెద.

(నమస్కరించును.)

(దేవకీ వసుదేవు లాశీర్వదింతురు యవనికపడును.)

శ్రీ

కృష్ణలీల నాటకము.

పంచమాంకము — ప్రథమరంగము.

బృందావనసమీపారణ్యము.

[ప్రవేశము — అక్రూరుఁడు.]

అక్రూరు — ఆహా! నేఁజేసిన తపంబెంతకలదో! నేనొనరించిన వ్రతసముదయం బెంతకలదో! ఆదేవదేవుని, నాశేషాహిశయనుని, నీలనీరదశ్యాముని, సోమనిభాస్యుని, నా సకలలోకాభినందనుని, నందనందనునిఁ జూచుభాగ్య మబ్బెకదా ?

ఉ. ఎట్టితపంబుచేయఁబడె? నెట్టిచరిత్రము లబ్ధమయ్యెనో?
యెట్టిధనంబు సర్వులకు నీఁబడెనో? తొలిబామునందు నా
యట్టివివేకహీనునకు నాదిమునీంద్రులు యోగదృష్టులం
బట్టఁగలేని యీశ్వరుని బ్రహ్మమయున్, హరిఁ జూడఁగల్గెడిన్.

అయ్యో! సద్భావనలేక, కంసుఁడొనర్చు వంచనవిధానమునకై నేఁ బోవుచున్నాఁడఁగదా? నాయట్టి దురాత్ముఁ డెందైననుండునే! మాగోవిందుని పాదారవిందసేవచే ధన్యుఁడగుటమాని యతని బాధించుటకై కొనితేఁబోవుచున్నాఁడుఁగదా? ఔరా! యిదియంతయుఁ బరసేవాప్రయాసమునఁగలిగిన యనర్థము కదా? లోకమున జను లేల స్వాతంత్ర్యము నపేక్షింపక, పరతంత్రమగు నుద్యోగముల నపేక్షించుచున్నారు? ఉదరపోషణమే ఫలితార్థమని యెంచి విద్యలనభ్యసించుట సైతము పరులసేవఁజేయుటకయ్యే యనుకొనుచున్నారు. అయ్యో! ఏది

మెట్లున్న నేమి? శ్రీకృష్ణమూర్తి దర్శనభాగ్యము కలుగును కదా? ఒకవిధముగ నాలోచింప కంసుఁడు నాకు పరమమిత్రుఁ డని తోఁచుచున్నది. ఆతనివద్ద నెందఱు సేవకులుండ లేరు? వారినందఱిని వలదని నన్ను శ్రీకృష్ణమూర్తినిఁ బిలుచుటకై పంపి యుండుటఁజూడ నాకంసునికి నాపైగల యకృత్రిమప్రేమానురాగము ను సూచింపుచున్నది.

ఉ. సూరులు దొల్లి యేవిభుని శోభితపాదనఖప్రభావళిన్
జేరి భవాంధకారములఁ జిక్కక దాఁటుదు రట్టిదేవునిన్
వైరముతోడనైనఁ బిలువన్ ననుఁబంచి శుభంబుఁ జేసె ని
ష్కారణమైన ప్రేమ పఱదె కంసునిఁబోలు సఖుండు గల్గునే.

ఆహా! అనేకభానుజితమై, యలంకృతమయూరపింఛమై, యతిప్రభామణికుండలమండితకర్ణమై, యమితదయారసమై, యంచితమందహాససుందరమై యొప్పారు నా నవకసనందనానందుని, నాయజరుద్రాదివందితపాదారవిందుని, నాగోవిందుని మోముఁ జూచుభాగ్యము కలుగునో కలుగదో తెలియదు. ఈదురాత్ముఁడు, కంసుని పంపునవచ్చినవాఁడు; వీనిదర్శింపఁ బాపమనియెంచి నాకు దర్శనమిచ్చునో? యివ్వఁడో? తెలియదు.

మ. ఇతఁడా కంసునిచేతఁ బంపువడి నన్ హింసింపనే తెంచినాఁ
డతిదుష్టుం డనిచూచునో సకలభూతాంతర్బహిర్వ్యాప్తసం
గతుఁడౌటం దలపోసి నన్ను సుజనుంగాఁ జూచునో యెట్టియు
న్నతిగావించున్ యేక్రియం బలుకునో నాభాగ్య మెట్లున్నదో.

(యోచించి) నేనేల చింతింపవలయు? సకలభూతాంతర్యామియై, సర్వజ్ఞుండగు నాపరాత్పరునకు నాహృదయశుద్ధి తెలియకుండునా? అవశ్యము నా కాముకుందుని సాక్షాత్సందర్శనభాగ్యము

బ్బుటకు నాదియము లేదు. మృగము లెడమునుండి కుడికేగుచు న్నవి. భళిరే! నేను సాయంకాలమునఁ జని యావైకుంఠమహి మానందము, నాబృందారకపురీరత్నానందము నాగోవింద పాదారవిందదివ్యరేఖామందిరము, సమేయభాగ్యబృందము నగు నాబృందావనముఁ జొచ్చి యందు నందునిమందిరము నొంది, యందుపరికాశించు దివ్యపరిచారోచిష్ణుల, సకలదానవజయిష్ణుల, దివ్యకౌస్తుభాలంకరిష్ణుల, రామకృష్ణుల దర్శించి సాష్టాంగదండప్రణామంబు లాచరించిన నాభక్తవత్సలుఁడు శ్రీలక్ష్మీకుచసంపత్కరమ్మై, భక్తిమోక్ష శ్రీకరమ్మై, సనకాదిచిత్త వశీకరమ్మై, భువనత్రయోద్ధారకరమ్మై, బ్రహ్మాదిమస్తకవిభాకరమ్మై వెలరారు నాయభయకరంబు, నాయాదలమోపిన నాతపంబు ఫలింపదే? నాభక్తి యీడేరదే? నాకోర్కె యీడేరదే? చూచెదఁగాక.

ఉ. మాపటివేళ నేను జని మాధవుపాదసమీపమందు దం
డాపతితుండనైన నతఁ డాసురకాలభుజంగవేగసం
తాపితభక్తలోకభయదారుణమైన కరాబ్జ మాఁదలన్
మోపి హసించి నాకభయమున్ గృపతోడుత నీయకుండునే.

(నిష్క్రమణము.)

పంచమాంకము - ద్వితీయరంగము.

బృందావనము - నందునిభవనము.

[బలరామ కృష్ణులును, యశోదయు, నందుఁడును
కూర్చుండియుందురు—గోపబాలకులు
సేవఁజేయుచుందురు.]

యశోద—అన్నా! కృష్ణా! నిన్ను మనగోపకులందఱు నితఁడెవ్వఁడో మహనీయుఁడని చెప్పుచున్నారే? నిజమా?

శ్రీకృష్ణ—అంతయు కల్ల. నాగరికత తెలియనిబాలకు లట్లు చెప్పుచున్నారు. ఇపుడు మహనీయులమని కుంకుమరేఖలు పెట్టి వేదాంతులమని రుద్రాక్షమాలికల ధరించుకొని యుండు లోకవంచకులు ప్రబలియున్నారు. గనుక నేనును నెమలిపింఛము ధరించిన వాఁడట్లు చెప్పుచున్నారు.

యశోద—అదికాదు నాయనా! బ్రాహ్మణులుకూడ నిన్ను దేవదేవుఁడని చెప్పుచున్నారే? దీని కేమనెదవు?

శ్రీకృష్ణ—బ్రాహ్మణులా! వారేమి, కొంచెము దక్షిణ యిచ్చిన, గావలసినంత పొగడుదురు.

యశోద—ఏమో! నీమహిమ మొక్కటియుఁ దెలియకున్నది.

సీసమాలిక.

యశోద—అన్న! మనయూరి చిన్న పెద్దలు నిన్ను
శ్రీహరియనిరేమొ చెప్పుమన్న;
శ్రీకృష్ణ—గోపబాలకుఁ జేడ గోవిందుఁ జేడ నా
పిచ్చిమాటలనింక మెచ్చకమ్మ;
యశోద—ఒప్పార గోవర్ధనోద్ధారి వసిద్విజుల్
పలికిరి యదియేమొ పలుకుమన్న;

శ్రీకృష్ణ—భోదనం బిడ మహారాజసి వినుతించు
నెమ్మి బాపలమాట నమ్మకమ్మ;

యశోద—బొజ్జలో లోకముల్ పోషింతువని గర్గ
ముని చెప్పె నదియేమొ వినుపుమన్న;

శ్రీకృష్ణ—వృద్ధులకెల్లదైనఁ బుద్ధిమాంద్యముగాదె
వారిమాటల వినవలవదమ్మ;

యశోద—సాక్ష్యమేటికి, నేను జగముల నీనోటఁ
జూచితి నదియేమి చోద్యమన్న;

శ్రీకృష్ణ—అమ్మ! చిత్తభ్రమణమ్మొ నీకయ్యెగా
కెటుఁ నోటను జగం బెఁయుఁ మ్మ;

యశోద—గీ. ఏమిరీతియొ, నీకథ యేమికలదొ
యేది తెలియదు గోపాల నీదులీల

శ్రీకృష్ణ—నీకుమారని కథలను నీవెఱుఁగవె
భ్రాంతినఁ బన్న చేకొమ్మ రాఁగనమ్మ.

బల—అమ్మా! మనకృష్ణుని నీవొప్పించఁగజాలుదువా? వానిమర్మము వానికే తెలియును.

నందుఁడు—కాంతామణీ! ఏమియుఁదెలియని పసికూన నేమేమొ పర్వతోద్ధారుఁడవని, లోకేశుఁడవని యూరక నాడికొనుట తగదు. ఇఁక లోకులందఱన్న నదివారికి నైసర్గికము. శక్తిలేని వస్తువులయం దొకఁడు మహిమయున్నదని భ్రాంతిపడెనా యందఱు వానినే యనుసరింతురు.

సీ. పసిఁడిశాలువ నెంతో భరముగ ధరియించు
నీపాపబలుకొండ నెత్తఁగలఁడె?
వేణువు మోయున నూనఁజాలని పట్టిఁ
డా ఫణిఫణసీమ నాడఁగలఁడె?

లేయెండకసిగందు లీలల బాలుఁడు
మేలికార్చిచ్చును మ్రింగఁగలఁడా ?
కనుల నెఱ్ఱఁజేసి కాంచిన లేపాటు
కూనరక్కసులను కూల్చఁగలఁడా ?
గీ. జాడ కానఁడు పరుషోక్తులాడఁగనఁడు
వేఁడుకలఁబోఁడు ఆటలనాడ లేఁడు
చూడఁజాలఁడు కోర్కెల వేఁడరాఁడు
వాఁడిమగఁడౌనె గోపాలబాలుఁ డకట.

శ్రీకృష్ణ—జనకా ! అంతయే! నేకనుమూసితినా! ఒక్కటియు లేదు. కనుంగు తెఱచితినా, అంతయుఁ గలదు. నాశక్తియే నాకు గాని, వేఱుశక్తి గానను. అన్నియు వింటును. అన్నియు నను వినలేవు. ఇట్టివానిని లోకు లేమేమో యనుకొందురు. వారిని మెప్పించుట మనకు సాధ్యమా ?

[ప్రవేశము—ఒక గోపాలుఁడు.]

గోపాల—గోపాలదేవా ! ఎవరో అక్రూరుఁడఁట; మధురాపురినుండి వచ్చియున్నాఁడు.

శ్రీకృష్ణ—అక్రూరుఁడా ? త్వరగా నతనిని బిలుచుకొనిరమ్ము.

గోపాల—భాగ్యము. (నిష్క్రమణము.)

[ప్రవేశము—అక్రూరుఁడు శ్రీకృష్ణునికి నమస్కరించును.]

శ్రీకృష్ణ—అక్రూరా ! కూరుచుండుము. మధురాపురిలో మా మాతామహుఁ డుగ్రసేనుఁడు క్షేమముగ నున్నాఁడా? మా మామ కంసునికి కుశలమా ?

అక్రూ—దేవా ! అందఱును క్షేమముగానున్నారు. అంతకంటె పూజనీయులగు వారి క్షేమమును మీ రడిగినను నడుగకపోయి

నను నేఁ జెప్పవలసియున్నది. నిను నందమునిఁగాఁ బడసినవారు సహితము ప్రమోదమానసులైయున్నవారు.

శ్రీకృష్ణ—నీవనునది మాజననీజనకులగు దేవకీవసుదేవులవిషయమా? వారిని పాదాభివందనముఁజేసి కుశల మడుగవలసి యున్నది. అక్రూరా! నీవు వచ్చునపుడు మాజననీజనకు లేమైనఁ జెప్పిరా? లేక ప్రాణావశిష్టులై వగచే నేమియుఁ బలుకరైరా?

శా. ని న్నాకంసుఁడు పంపఁగా వినిరొ, సన్వీక్షింపలేకుండిరో
అన్నీ చాత్ముని భృత్యుఁడంచు నినుమాటాడింపఁగా రోసిరో
కన్నీరింధర బార కంసుచరితల్ గాఢంబుగాఁ బల్కిరో
అన్నా! పల్కుము తల్లిదండ్రులిటు నన్నాశించిరో సుక్కిరో.

అక్రూర—దేవా! సర్వేశ్వరుఁడవగు నీకుఁదెలియని యుదంతము గలదా? అయినను వచించెద. నీజననీజనకు లాకంసునిచే బాధితులై దినమొక్క యుగముగా కాలము గడుపుచున్నారు. నీ వెప్పుడు చనుదెంచి పేరుమనిందారఁ దమ్ము బాధ విముక్తులఁ జేయుదువోయని యనవరతము నీ రాకకై యెదురు చూచుచున్నవారు. మఱియుఁ ద్రిలోకాధినాథుఁడగు భగవద్భక్తనూజుఁడు తమకు గలిగియుండియు నెనలేనికడ గండ్లకు లోనగుట తమ దురదృష్టమని వచింపుచుని చెప్పి యున్నారు.

శ్రీకృష్ణ—అక్రూరా! దేనికిని సమయము రావలయునుకదా? నేను దూరముననున్నను, వారికష్టదశ క్షణక్షణముననుు నామది యందు మెదలుచునేయున్నది. కానిమ్ము. అదియుండనీ. నీవు —— —— వచ్చితివి? నీరాక యేదియో యొకప్రశ్నమును సూచింపుచున్నది.

అక్రూర—దేవా! నీకంటె విశేషముగలవా? మీ మామ ధనుర్యాగముఁ జేయఁబూని మేనల్లుండ్రకు మీ సన్నిధానము నపేక్షించి, మిమ్ముఁదోడ్కొని రమ్మని నన్నుఁబంచియున్నాఁడు. రేపుప్రాతఃకాలముననే పయనము కమ్మనియుఁ జెప్పమన్నాఁడు.

శ్రీకృష్ణ—అట్లనా? మామామ కంసుని కల్లుండ్రపైన మిక్కిలిప్రేమ గనుక నే నాయన యానతి శిరసావహించి వచ్చెదను. తల్లీ! నా కానతిమ్ము. నేఁబోయి మా మామ యజ్ఞమును సాంగము జేసి వచ్చెదను. లోకమునకు సంతోషమును గలుగ జేసెదను.

యశోద—కుమారా! కంసుని యజ్ఞముతో మనకేమి? పెద్దవారు యింటికిఁబిలుచు టొక్కటియే గాని మర్యాదయుండదు. బీదవారు వారికంటి కగపడరు. ఇదియుఁగాక కంసునకు మనయందుగల యవ్యాజకరుణయందుమా యది పరమాద్భుతము. కట్టా! పూతనను బంపి, తృణావర్తాది రక్కసులం బంపి, నిన్నుఁ గడతేర్పఁజూడలేదా? నీమరణమునకై యనవరతము విఘ్నార్యుచున్నాఁడని మనము వినలేదా? అట్టిచోటికేల పోవలయు?

శ్రీకృష్ణ—జననీ! అట్లుకాదు. నేను కష్టపడను. మా మామకు దివ్యసుఖము నివ్వక మానను. నన్నుఁజూచిన సంతోషమున మా మామ యీలోకమున నుండునా! ఏమియు భయపడకుము. పూతనా శకటాసురులనుండి కాపాడిన నాఁటిదైవము నేఁడు లేఁడా? నా కార్యమంతయుఁ దుద ముట్టించి వచ్చెద. ముఖ్యము కంసునిపనిఁ దీర్చివచ్చెదను.

యశోద—తనయా! పోయిరమ్ము. నీమాట కేమియు బదులు చెప్పఁజాలను. అయిన నీవు జనించిననాఁటినుండియు నేనీప్రపంచ

ము నే మరచియుంటిని. లోకమోహనమైన నీ చిరుమేనును, లోకాద్భుతములగు నీబాలక్రీడలును, లోకోత్తరములగు నీ ముద్దులపలుకులును, నాయెదని నాటియున్నవి. నిన్నుఁ బుత్త్రుఁడని శాసింపఁజాలను. అన్యుఁడని యుపేక్షింపఁజాలను. నా గోపాలుఁడవని సంతసింపఁజాలను. వలదనఁజాలను. బోధింపఁజాలను. కుమారా! నామానసమును, నానర్వేంద్రియశక్తులును, నా కోర్కెలును, నా గారాబములును, నాపంచప్రాణములును, నీవేయని నమ్మియున్న దానను. నీవు తల్లివని భావించినను, గురువని మన్నించినను, పూజనీయురాలని యాదరించినను సరియే. నీవు లేని లోకమే నాకు లేదు. నిన్నుఁజూడనిలోకమే నాకు గానరాదు. గోపాలా! నీవు మరలివచ్చువఱకునునిమిష మొక్క బ్రహ్మకల్పముగాఁగడుపుచుండెదను నీకార్యములకు నీవు చేయనెంచిన కార్యములకు సత్యాధిదేవతలు సహాయులై యుందురుగాక. నీ శరీరావయవముల నశ్వినులును, వాయువును, ఇంద్రోపేంద్రులును, రక్షింతురు గాక. అన్నా! నీవెక్కడనిలచిన నదియే పరమపదము. నీవాక్యమే వేదవాక్యము. నీకృత్యము పరమార్థము. అట్టిచో నన్ను మఱవకుము నీ మాతయగు నా మాటలయందింత విశ్వాసముంచుము. ఈ రేపల్లెకు మరలి నీవు వచ్చువఱకును నే నీలోకమునే మరచియుందును.

సీ. మందారమబ్బిన మందభాగ్యురాలనై
 సురుతరామోదనై యుంటినన్న
నినుబోలుతనయుండు ననుఁజేరియుండనా
 యునుములకుఁ ఫలం బంటినన్న

అమృతబిందువులఁజిమ్ము నందమున నీసుద్దు
లాలించి యదిస్వర్గమంటి వన్న
నిమిషంబు గనకున్న నిఖిలంబు కానలోఁ
గాచినవెన్నెలై తోఁచు నన్న.

గీ. మిత్రశత్రులనారసి మెలఁగుచున్న
యెల్లదేవతలామోదమిత్తు రన్న
సేమ మొప్పారమతిమమ్ము చేరవన్న
పోయిరావన్న శుభములఁబొందవన్న.

శ్రీకృష్ణ—

సీ. పరమాత్మశక్తి యా చరుఁడైన వాఁడనై
మొనలేని యీచింత లేలనమ్మ?
మామామ మామహామహిమనచరియించు
ఘనశోకభద్రముల్ కలుగునమ్మ
కలుగదే విరహంబు చెలఁగదే ప్రియమదంబు
సుఖదుఃఖపర్యాప్తిఁ జూతుమమ్మ
శకటాదిసంహార సముదాయదయామహో
త్సవదైన మీనాఁడు గలుగఁడమ్మ?

గీ. చెలఁగి భవదీయ శుభతరాశీమకంలొంద
కలుగ వేమరితములంచుఁ దెలియవమ్మ
ఫలితకాంక్షత నేవేగవత్తునమ్మ
పరమశుభమున నన్నింకఁ బనుపవమ్మ.

యశోద—పోయిరమ్ము. మార్గమున నీకు శుభంబయ్యెడుఁగాక.

శ్రీకృష్ణ—తండ్రీ! వారు వానతీయరా?

నంద—కృష్ణా! నేనేమందును?

సీ. చిటిపాపఁడవో నీకు చెనటిపూతన బారి
గండమొక్కటి నాఁడు గలిగె నన్న
అందాఁక మంటిగో నాటాడ సుడిగాలి
గండమింకొక్కటి గలిగె నన్న
బాలలీలల నొక్క బాలుఁడై శకటాసు
రునిచేత కష్టముల్ గనితివన్న
అన్నరో! యొకనాఁడు కవ్వాగ సుఖందరి
గాంచక కష్టింపఁగంటివన్న
గీ. ఇపుడు కంసుని చెంతకు నేగకన్న
యేమికష్టము గలుగునో యెఱుఁగనన్న
పూని మామాట పాలింపఁ బోలునన్న
మమత నినుబాసి మేమెట్లు మనుదుమన్న.

కుమారా! నీవెవరవో, మేమెవరమో, తెలియఁజాలము. నీవు పోయిన నే శుభము కలుగునో యే యశుభము సంభవించునో తెలియదు. నీవంగారుసముచితాలాపములవినుచున్న బృందావనమున నున్న గోపాలురును, గోపకాంతలును, గోవులును, గోశిశువులునుఁ దమతమ యాహారములమాని నీవిరహదుఃఖమును సహింపఁజాలకుండును. కంసునిచే, నృశంసునిచే మాకెన్నియో కష్టములు కలుగుచున్నవిగదా? కృష్ణా! నీయభిమతమునకు మారాడఁజాలను. కావున పోయి రమ్ము. నీకార్యము సఫలమగుగాక!

శ్రీకృష్ణు—(తల్లిదండ్రులకు నమస్కరించి)

(అనుబంధము 44)

(గోపకాంతలఁజూచి) గోపకామినులారా! మదుదారకరుణా భూషితలారా! నాకానతిండు. మధురాపురిజేరి మామామకు

శాశ్వతసుఖమొసఁగి, సిద్ధార్థుఁడనయి లోకముదంబును, విబుధాలోకముదంబును, పారజనాస్మదీయాలోకముదంబును, నొసంగివచ్చెద. మీ నిర్మలచంద్రాలోకహృదయసీమలయందు కృపారసము ప్రతిఫలింపనన్నాశీర్వదించి పంపుఁడు. మీరును నిరంతర స్త్రీధర్మపరిపాలికలై, పాతివ్రత్యాలంకారవిరాజితలై యుండుఁడు.

గోపిక—కృష్ణా! నీ కిది ధర్మమా? నీ యాశ్రయమే సకలదురితలతాలవిత్రముగ, నీపాదారవిందధ్యానమే నిరుపమానవైకుంఠసోపానముగ, నీదయావీక్షణమే యక్షీణమోక్షాధిరాజ్యపదవిగా, భవదీయ సాక్షాత్కారమే బ్రహ్మానందవిభూతిగా నెంచుచున్నాల, మహోదధియందు, నావ జనులనుముంచినట్లపారభవసముద్రమున ముంపఁజూచెదవే?

2. వగోపిక—ఈ గుణహీనని, నీమహావంచకుని నమ్మి యున్నదంతయుఁ బాసి లేనిదాని కైమురుజూచుచున్నారు. ఇంక నితనిని పూజింపరాదు. మనమనోపాశములబంధింతము. ఇతఁడు నిర్బంధించిన గాని నిలువడు. నిలచినను కానుపింపఁడు. కనుపించినను సూక్ష్మాకారుండుగా నుండును.

1. వగోపిక—సీ. గుణహీనుఁడని పట్టకొనకూడదందమా
అమలసద్గుణజాలహారుఁ డితఁడు!
ఆకార్యశూన్యుఁడై యుంటనం చందమా
అఖిలలోకాకారుఁ డౌచునొప్పు
నొక్కచో నిలువక చిక్కడం చందమా
చిక్కబాసినవారి చెంతనుండు
ఇక్కడలేఁడు! తానెక్కడకలఁడని
చూతమా తలచిన చోటనుండు

గీ. వాని కనరాని, వెల్గులవాని కాని
రూపువాని తెనంతట నోపువాని
మదిఁ బాధించి సాధించి వదిలపఱచి
నిలువచేతము రారె యో నెలఁతలార.

కృష్ణ—అయ్యో! అళినీలాలకలారా! నేనెందువన పోవుదునా? నేఁబోవునది భువనపరిత్రాణమునకై యేగదా ?

సీ॥ భువనావనాలోల భవనాశనాశీల
జననమొందుట యింత కనఁగవలదె?
ఫలితాఖిలక్రియా కలితాలలక్ష్మియో
జ్వలుఁడౌచువచ్చుట తెలియవలదె?
ఖలవార సంహారములు మీఱ నోకలవ
కాలమంచును మదిఁగాంచవలదె ?
ఘటితార్థవిఘటనా ఘటితార్థఘటనార్థ
దైవకృత్యము దీని తలఁపవలదె ?
గీ. సంతతానంత పోత్సాహశక్తిమీఱ
పరమకల్యాణవాదముల్ పలుకవలదె
నిరుపమాశివసంతతి నెఱుపవలదె
భవ్యరీతిని నను నింకఁ బనుపవలదె.

2 గోపిక—కృష్ణా! సరసీజేక్షణా! పరమసౌహార్ద భాస్వరశీలుఁడగు నీకిది పాడియా ?

మ. సరసీజేక్షణ నీకటాక్షరుచి విస్ఫారామృతాసారణి
కరశాంతాఖిలతాపసంతతులమై కాలుష్యముఁ బాసి నీ
దరహాసామలచంద్రచంద్రికల నిత్యక్రీడతో నుండ ని
ష్ఠురతన్ మమ్ముఁటుఁబాయఁబాడియె జగత్కల్యాణసంధాయకా!

3 గోపి-శా. వైరాగ్యమలవృత్తిలేదు విలసద్భక్తిప్రభాయోగ మే
పారఁ జేదిటు శాంతిదాంతిగుణసద్భావంబు రానేర దీ
నారీజన్మము హేయమౌ మునివరుల్షవ్యప్రబోధంబునన్
జేరన్ రానిపదంబు కోరుటలు మాస్త్రీచాపలంబీశ్వరా.

4 గోపి-చ. జగములు తానెపెంచి భవసాగరదుఃఖతరంగమాలికన్
వగగనఁ జేసి పూర్వకృతపాపఫలంబునీకు సత్కృపాను
గతవిభావమెక్కుడిది నూతనవంచక వేఁటకానికిన్
వగచుమయూరి బాష్పముల పాపమటంచని జాలికల్గునే.

5 గోపి-చ. పురుషులకే దయారసము పుట్టదు నెమ్మదికర్కశంబనన్
పురుషవరేణ్యుఁడీవు కృపఁబూనగ నేర్తువెయాశ్రితావళిన్
పరమమనోవ్యథన్ వగలపాలొనరింతువు, పాపిబృందమున్
శిరులనొసంగజూతువు విశేషవిరుద్ధుఁడ వీవు మాధవా.

శ్రీకృష్ణ—కలవాణులారా! నాస్వరూపము మీహృదయసీమయందు తప్పనేరదు. మన్మూర్తిదర్శన పూజనసంసేవనంబులు మీ కెన్నటికినిఁ దప్పనేరవు. అదెట్లన్న వినుఁడు.

చ. తరుణుల పుణ్యరూపము, వ్రతప్రకరాంచిత సిద్ధరూపమున్
సురుచిరభక్తిభాగ్యపరిశోభితరూపము, పుణ్యతీర్థసం
స్ఫురదురురూప మాగమవిబోధితరూపము దేవరూపమున్
తిరమగుమోక్షరూపము పతివ్రతకెందులభర్తృరూపమున్.

చ. పతికెదురేగుచో రుచిరపాద్యమొసంగుచొ పీఁటనిల్పుచో
అతిశయభక్తితో జలకమాడఁగఁజేయుచొ పూజసల్పుచో
మతికమలాసన స్థితినమంచితరూపము నెన్నుకొల్వనా
కతులసపర్యఁ జేయుటయె యన్యముకాదది బుద్ధిమానుషు.

1 గోపిక—దేవాధిదేవా! చరాచరములు నీవయై వెలుఁగొందుచున్న వాఁడవయ్యును అజ్ఞానావృతచేతస్కులమై భవదీయమూర్తి

సందర్శనవిరహమును సహింపఁజాలకున్నారము. మాయా మయుఁడవైన నీసురుచిరమాయచే సరసిజాసనాదిమహా దేవతలు మోహితులై కడతేరఁజాలకున్నారఁట, మేమెం తెంతటివారము ? నీవెట్లును భక్తరక్షణమునకై, భక్తశత్రు రక్షణమునకై, భక్తకామినీరక్షణమునకై, భక్తపౌరజనరక్షణ మునకై, వెడలఁదలంచియున్నాఁడవు. పోడసూపనెంచి యు న్నాఁడవు. నిన్ను వద్దనఁజాలము. కావున పోయిరమ్ము. సర్వ శుభములతో మరల గోకులమును జేరుము. భవత్పునర్దర్శన ము, సుజ్ఞానదర్శనము, సుజనయోగదర్శనము, పరమతారక దర్శనము, మోక్షాధిరాజ్యదర్శనము శీఘ్రకాలమున నొసం గుము. అక్రూరా! నిన్ను మేమెంతయు నిందింపవలసియున్న ను స్త్రీచాపలమును మాని, పరమార్థదర్శనమూని, నిన్ను వేఁడువారము. ఎటుల మాకృష్ణుని సుఖముగఁ గొనిపోయెద వో, యెటుల మాగోపాలునకు నావంతయైన వంతగలుగనీ యక మధురాపురిఁ జేర్చి మధురకార్యసమారంభఫలమును జేకూర్చి మాకప్పగించెదవో, యెటుల మా పొగడికోలు వడసెదవో? వాసుదేవా! ఇదియే భవదీయ చరణారవిందము లకు నమస్కరించువారము.

(అందఱు నమస్కరింతురు.)

శ్రీకృష్ణ—గోపికామణులారా! మీ భక్తికి మెచ్చితిని. మీరెప్పుడు నెందు, యెటులఁదలఁచెదరో అటుల నాదివ్యతరస్వరూపము మీమానసవీథులందు తప్పక యుండుగాక! అక్రూరా! ప్రొ ద్దయినది. వెళ్లుదము రమ్ము.

(నిష్క్రమణము.)

పంచమాంకము—తృతీయరంగము.

మధురాపట్టణము—రాజనగరు.

[కంసుఁడుండును.]

కంస—ఔరా! నేఁ డేఁటో నాకారాటము కలుగుచున్నది. మనంబునకే కలయందైన నెఱుఁగని భీతికలుగుచున్నది. అనవరతము నాపగతుని నాగోపాలహతకుని స్మరించుచుండుటచేత నాకిట్టి మతిభ్రమకలిగియుండునా?

మ. మనమారాటకుఁజెందె, భీతికలిగెన్ మాంద్యంబుపైఁ గప్పె లో
నను ధైర్యంబుతొలంగె, లోకము పశూన్యంబౌచుఁ గాన్పించెనా
ఘనమౌ శక్తియుఁదగ్గె నేమిగతమో కంసుండఁగానో మహా
వనటల్ గ్రాఁడెదనేమొ కృష్ణుఁ డరియై బాధించునో నక్కటా.

[ప్రవేశము:—అక్రూరుఁడు.]

అక్రూర—కంసరాజేంద్రా! తమయానతి మేఱకు బలరామకృష్ణులఁ దోడ్తెచ్చియున్నాను.

కంసు—సెబాస్ అక్రూరా! ఇట్లుండవలయు. చూచిరమ్మన్నఁ గాల్చి రావలయు. వారి నాస్థానమునకుఁ దోడ్కొనిరమ్ము పొమ్ము.

అక్రూర—భాగ్యము.

(నిష్క్రమము.)

కంస—ఔరా! అక్రూరుఁడువచ్చి బలరామకృష్ణులఁ దోడ్తెచ్చితినని నంతనే నాకాలుసేతులు గడగడవణఁకఁ జొచ్చె. అయ్యో! నేఁడేల నాకీపిఱికితనము గలిగె? దుర్వారప్రతిపక్షగంధసింధురకుంభస్థలములఁజీల్చి యూణిముత్తియములను రాలఁజిమ్మెకిఁ దలబ్రాలుపోయఁజాలు నీవీరశిఖామణికి శాత్రవుఁడెదురై తెంచిన నీకాండిశీకత్వ మెక్కడనుండి వచ్చెను? హృదయమా! హృదయాంతరాళమగ్నచండవిక్రమప్రక్రమమా! ఏల

నీవిజృంభణముఁ జూపక చల్లపడి యెదవు? రస్స్మి నాయందు ప్రకాశింపుము. వీరవర్గనిందనీయము గు తుచ్ఛభయమా! అట్టె యీకంసుని నుండి వెడలిపొమ్ము. కరవాలమా! అరిమా లాకంధరపరిహారణకాలమా! నీవొక్కఁడవు నాహస్తమునం దు పదిలముగా నిలువుము. ఔరా! నే నెట్టి వెకలినై తిని? నామి త్రులగు జరాసంధాదులసహాయము నపేక్షింపక కృత్రిమో పాయమున కార్యము సాధింప సమకట్టితి నే? ఈబాలుఁడు ని క్కముగా నామారణకృత్యమునకై భూమి నవతరించిన యా హరియే యై యుండవచ్చునా? కానిమ్ము. వానిసామర్థ్యముఁ జూచెద గాక.

(నిష్క్రమము.)

పంచమాంకము—తురీయరంగము.

మధురాపట్టణము-రాజాస్థానము.

[కంసుఁడు, మంత్రులు, సేవకులు మొదలగువారుందురు]

కంస—మంత్రిపుంగవులారా! ఇంతటితోనే యాగోపాలుఁడు వీరా గ్రేసరుఁడని మీరు జంకరాదు. కువలయాపీడమును గజ మును సంహరించెనని గదా మీరింత భయపడసాగితిరి? ఆయేనుఁగు కముఁగడు ముసలిది. నేఁడో రేపో చావనై యుం డెను. అట్టిదానిని వధించు టొక్కయబ్బురమా! అదియు గాక యామాయా నాటకుఁడగు కృష్ణున కేదియో మంత్రమ న్యౌషధీప్రభావముండవచ్చును. దానికయ్యే నేను చాణూ రముష్టికాసురులను బంపియున్నాఁడను. ఇంకొక క్షణమునకు నాశత్రుపుమృతుఁడయ్యెనను వార్త చల్లఁగ వీనులార విని సంత సింతముగాక!

లంబ—నాకేమో ప్రశ్నము వానితో సంధి చేసి కొనుటయే యెం తయు భావ్యమని తోచుచున్నది. వాఁడెక్కడి బాలుండు చూచిన సురాధిపతినయిన క్రుందఁజేయు కువలయాపీడ ద్విరదరాజమును చంపుటయున్న సమస్తలోకముల జాపు ననుటయే.

ఉష్ట్రి—వాఁడు సంవర్తకాల సంరాజన్మధ్యందినమార్తాండుఁడు అస్మ దీయ దానవకాలాహుల వేరార్ప నిలాతలమున జనించిన పన్నగవైరి. వానితోడ వైరమే వలదని తోచుచున్నది.

[ప్రవేశము: శీఘ్రయానమున నొకసేవకుడు.]

సేవక—రాజేంద్రా! కాపాడుము; కాపాడుము. మృత్యుముఖము నుండి మమ్ములఁ దప్పింపుము.

కంస—సేవకా! ఏమి? యేమి? ఏమి మీ యాగడము? నీకు గలి గిన యాపదయేమి? వచింపుము.

సేవక—దేవా! ఏమిచెప్పుదును? అయ్యో! అయ్యో! ఇంకేమిగతి?

కంస—(కోపముతో) సేవకాధమా! సత్వరముగ వచింపుము. ఏల యాలస్యము సేసెదవు?

సేవక—(వణకుచు) అయ్యో! యేమి చెప్పుదును? మన చాణూర ముష్టికాసురులు—

కంస—వారికేమైనది? వారెందున్నారు?

సేవ—అబ్బా! ఏమిచెప్పుదును? వారు గోపాలకృష్ణుని బారికిబడిఁ జచ్చిరి.

కంస—హౌనా? హౌనా? నిజమా? చాణూర ముష్టికులు చచ్చిరా? (మంత్రులు మొదలగువారు భయము నభినయింతురు) దానవనాయకులారా! మీరేమియు భయబడకుడు, ఇఁక

వాఁడెందు పోవఁగలఁడు ? భీకరకంఠీరవము నెదుర్కొను మృగశాఖంబు వగిది, ఆకొన్న శార్దూలమును మార్కొన్న మేకపిల్లరంబుకీతి వాఁడు నాకుతొలి నుద్ధకాఁగలఁడు. రాఁక ఁడు. మద్భుజారాహురసనాగ్రమునకు వాని ప్రాణచంద్రుని నాహారంబు గావించెద.

[ప్రవేశము:—శ్రీకృష్ణుఁడు.]

శ్రీకృష్ణ—మామా! మీ కల్లుఁడై, రేపల్లెయందు పెరుగుచున్న బాలుఁడై యున్న గోపాలకృష్ణుఁడు నమస్కరించుచున్నాఁడు.

(అని నమస్కరించును.)

కంస—ఓరీ! నాకల్లుఁ డగుటకు నీకు సిగ్గిటికి కంద తగునా? వెన్న దొంగా! నీవే నా రేపల్లెయందింటింట పాలు, పెరుగు దొంగిలించుచు, ఆడవాండ్ర నంగాండిన దుష్టతన మొనర్చుచు, వారి చీరల నపహరించుచుండిన పాపకర్ముండవు? అధమా! వారు నాయొద్ద మొఱఁబెట్టుకొని యున్నారు. అందుకై నినుఁ బిలిపించితి. ఇపుడు నీవు నన్ డపరాధి వనుకొనుము గాని నామేన ల్లుఁ డవనుకొనకుము. పాపకార్యము లొనర్చినవాఁ డల్లుఁ డయినను సరియే, గొల్లవాఁడయినను సరియే. వానిని వధింప నేవలయు.

శ్రీకృష్ణ—మామా! ఏమి నీన్యాయము! ఏమి నీధర్మము! ఏమి నీ రాజ్యపరిపాలనము! నీసమానపాండిత్యము గొల్లవారి కెక్కడ రావలయు? వచ్చిన యల్లుండ్రకు మేనమామ ప్రేమాలింగనమో, కుశలసంభాషణమో, పరమాదరణమో చేయుట మాని కినుక గదిరిన కనుదామరలరక్తము గ్రక్కుచు మాటాడబోలు నే?

మ. పలుకో, పామరమో, మహాదరణమో పక్వాన్నముల్ పెట్టుటో
వలువల్ కట్టుటొ, సేమవార్త వినుటో, బాంధవ్యముల్ పెంచుటో
యిలమర్యాదలు మేనమామలకు తామే తేరవల్లుండ్రి నా
శలుపోవన్ మదికోపగింతురె మనీమల్ కంసభూపాలకా.

కంస—ఓరీ! నీవల్లుడవగుదువా? నీకు మర్యాద కావలయునా? మత్కరవాలనిశితధారాకాలభుజంగమునకు నీప్రాణవాయువులర్పించుటయే నాకు నీయెడ చేయదగిన మర్యాద. వెన్న దొంగవు నీకేల మానమర్యాదలు?

శ్రీకృష్ణ—మామా! ఆవెన్నను నీవు చూచియెఱుంగవు. ఆవెన్న నీకును నీసదృశులగు వారికిని పొంద నసాధ్యమైనది. జరామరణముల గలిగించనిది. సనకసనందనాదులకును పొందనసాధ్యమైనది. వేదవేదాంతములకైన కాననేరనిది మద్భక్తులకు మాత్రము పొందదగినది

సీ॥ పెరుగుచిలుకుటలేక పెరుగుచుండెడి వెన్న
అగ్నిలోఁ గరుగక నలరువెన్న
ధనమదాంధులు పొందతగక వెల్గెడి వెన్న
కాపీనధనులకు కలుగువెన్న
పాడిపంటలు లేక పరగుచుండెడి వెన్న
క్షీరసాగరమందు చెలగు వెన్న
భుజియింప క్షీణమై పోవకుండెడి వెన్న
కేలనంటగరాక గ్రాలు వెన్న

గీ. ఎంతకష్టించినను చిక్కకనయు వెన్న
లీలభవరోగముల పారదోలు వెన్న
చూడగానట్టి వెన్న నన్ జూచు వెన్న
కాంచదుర్లభ మావెన్న కంసమామా!

కంస—బాలకాధమా! సురాసురులు మదీయభ్రూసంచలనమున
సంచలించుచుందురు. అట్టి నాయెదుట నిర్భయుండవై, నిశ్శం
కుండవై, నిర్లజ్జుండవై సంభాషించుచున్నాఁడవే? మత్తగజేం
ద్రము పిపీలికగణముభంగి నిన్నొకనఖరాగ్రమున నణఁపఁజాలనా?
నీ వేశక్తినినమ్మి నన్నెదిరించెదవు?

శ్రీకృష్ణ—నాశక్తియా? వినుము.

మ॥ వరసృష్టిస్థితినాశశక్తి, భువనవ్యామోహనాశక్తి, శ్రీ
కరభక్తావనశక్తి, బ్రహ్మహరసాహాయ్యప్రదశక్తి, ని
ఖరఖడ్గోల్లసదాదిశక్తి, ఘనమోక్షద్వారచిచ్ఛక్తి, భా
స్కరసోమాంచితశక్తి, నాకు నదియే సైదోడు భూపాలకా.

కంస—బాలకా! నీకై పూతనను బంపితిని. అదిచిరకాలరోగార్తయై
నకతమున నిన్నుఁజూడఁగనే ప్రాణంబులవాసె తృణావర్త
శకటాసురాదు లన్ననో ముదుసలులైనందున నీచేఁజంపఁ
బడిరి ఇంతకే యింతగర్వమా?

సీసమాలిక.

కంస—హీనపూతనఁజంపినాఁనని పొంగకు
చాలత్రాళ్ళచెగట్టి చంపినైతు
శ్రీకృష్ణ—భక్తిత్రాళ్ళచె కట్టబడుదు నెగాని నీ
బంధముల్ ననుఁగట్టనైవఁగలవె
కంస—జలరాసిముంచి నీక్ బిటుకుమార్చెద కృష్ణ
చచ్చితి వింకెందు చనఁగ గలవు?
శ్రీకృష్ణ—జలరాసి మాయిల్లు, జలరాసి మామామ
ఆయబ్ధి నన్నేమిచేయు గలదు?
కంస—నీరూప మణఁగించి నీగుణంబులమార్చి
మదినున్న చింతల మానువాఁడ

శ్రీకృష్ణ—రూపమే లేదు నారూపుమామ పెద వెట్లు
ఓమామ నీచింత యుండదింక

కంస—కొండక్రిందనుస్వైచి దండించి, ఖండించి
పరలోకసుఖముల నరయువాడ

శ్రీకృ—కొండక్రిందను నేను నుండుదు నోమామ
పరలోకసుఖమె నీకర యునిత్తు

కంస—గీ. ఎందుదాగితి వోకృష్ణ నీ విన్నినాళ్ళు
నిపుడు వచ్చితి నాకార్య మెల్లదీర

శ్రీకృష్ణ—నీదుమదిలోన నుంటి నే నిన్నినాళ్లు
ఆర్తియేటికి నీపనిఁదీర్తుమామ.

కంస—బాలుఁడవు నీవు నాకు మారకుఁడవౌదువని కొందఱువచించిరి. అది యజ్ఞానవిజృంభితముగాని వేరుకాదు. నీవనఁగనేమి? నన్నుఁగనేమి? సంహరింతువనఁగనేమి?

ఉ. గోకులమందు నిన్ను మృతిఁగొల్పఁగ బాలకుఁ డొక్కరుండు ని
న్నాకొనియున్న బెబ్బులివిధంబున నంతకురీతినియున్నవాఁ డనఁ
వ్యాకులమందితేఁ గనఁగ బాలుఁడవీ విటు నన్వధింపుదే
ప్రాకటదంతఘట్టనల పాళ్ళమునఁ హరియింతు చూడుమా.

శ్రీకృష్ణ—దానవా! నీవు నాకు మేనమామవయ్యును దానవకృత్యములఁ జేయుటచే "దానవా" యని సంబోధించెద. నిన్నొకఁడేల చంపవలయు? దినదినము నీవొనర్చు నీచతరపాపకార్యములే నిన్ను దహింప నేతెంచుచున్నవి.

ఉ. చంపఁగ లేదు మృత్యువది చంపఁగ లేడు ప్రేతనాథుఁడుఁ
చంపఁగ లేరు బ్రహ్మ హరి శంకరు లాసురసిద్ధసాధ్యులుఁ
చంపఁగజాల రెవ్వియును సర్వవిధంబుల నీదుకర్మమే
చంపుచు నిన్ను నందుకు విచార మదేటికి కంసభూవరా.

చ. చెలియలిఁ జంపుపాపము, ద్విజేంద్రుల బాధలఁ జేయుపాప మా
వలువుర పాపల న్దునుము పాపము యజ్ఞములార్చు పాప మా
చెలువలబట్టుపాపము, విశిష్టులహింసయొనర్చు పాపముల్
కలఁగక నిన్నుజంపు నది గాంచెద విప్పుడె తత్ఫలంబునన్.

కంస—బాలకా! నిన్నుఁజూడ నాకేటికో కరుణగలుగుచున్నది. నీవు పసిబాలుడవు. నిన్ను జంపుదునా, వలదాయని సందియము కలుగుచున్నది. ప్రథమాపరాధముగావున మన్నింతునాయని యూహాయు జనించుచున్నది. నీవెవ్వఁడవు? ఎచ్చటనుండి వచ్చితివి? ఎట్లువచ్చితివి? చెప్పుము.

శ్రీకృష్ణ—కంసా! ఏమి నాకు నీకూతురునిచ్చి వివాహ మొనర్చెదవా? నాబాంధవ్యమేల నీకు? అప్పుడల్లుఁడు కానఁటివి. ఇప్పుడు కావలసివచ్చెనా?

కంస—బాలకా! ఇంక నిన్నుపేక్షింపఁ జాల.

(అనుబంధము 45)

శ్రీకృష్ణ—కానిమ్ము. భవాదృశ పాపనిచయకంటక ముక్తయై యీ వసుధ సుఖించునట్లుఁ జేసెద. ఇఁకమనినన్నాళ్లు మనజాలవు. ఇదె నిమనుగడకంత్యముకలుగును. అంతట పరికింపుము.

కంస—(దిక్కులు చూచి) ఆహా! ఇయ్యది యేమిమాయయో కాన రాదుగదా? నిజవీక్షణ పరంపరల శత్రువాహినీసందోహంబులు మొదలంటగాల్చి మదీయరూపము శత్రునారీజలంబుల కన్నులగట్టెడు. నే నెదిక్కుఁజూచిన, నేవస్తువుపరికించిన, నే సందులఁ గాంచిన కృష్ణమయమై కన్పించుచున్నది.

ఉ. ధరణిన్, వ్యోమమునం, దిశావితతినేత్ర్ద్రాజసౌధంబులన్
గిరులన్, దివ్యతరంగిణీచయములన్, కీలోర్మిమ్ములన్; శాలలన్

తరుల న్నాధుల వస్తుజాతముల మద్వైరిన్ కృష్ణు నేఁగాంచెదన్
అరరే చోద్యపుమంత్రివేత్త యిఁకఁ డాహా మోసమయ్యెన్గదా.
అకటా! సత్యముదూలె, మేను వణఁకఁ జొచ్చె. కృష్ణా! కృష్ణా! రాకు
ము. రాకుము! మేనమామనే? భళిరే వచ్చితివా! కాపాడుము.
కాపాడుము. దేవకీదేవి! నీవైన నీయన్నయందు కరుణింపుము.

శ్రీకృష్ణ—గమ్ము. నీ కింక శాశ్వతసుఖ మొసఁగెదను (అని మెడ
రేగి కంసుని క్రిందబడవైచును.)

[ప్రవేశము—నారదుఁడు యోగమాయ, బ్రహ్మ,
ఇంద్రుఁడు మొదలగువారు]

ఇంద్ర—దేవా! లోకములు చల్లనయ్యె. నీదయావలోకమున కృతార్థు
లమైతిమి.

బ్రహ్మ—గోవిందా! నీకృపారస మెంతని కొనియాడవలయు? భక్తు
లకై యవతరించి లీలామానుషుఁడవై లోక కంటకులఁ బరి
మార్చితివి.

మాయ—గోపాలా! నీయాజ్ఞానుసారమున కాళి, పాలి మొదలగు
రూపములఁదాల్చి నీదర్శనమునకై వేచియుంటిని. పరమపురు
షుఁడవైన నిన్ను గాంచఁగల్గె. తమయానతిచే శుద్ధ మాయా
రూపిణియగు నాదిశక్తి, లక్ష్మీదేవి భీష్మపుత్రియందు రుక్మిణీ
నామమున జనియించి యున్నది.

నారద—దేవాదిదేవా! పుండరీకాక్షా! వాచామగోచరుండవగు
నిన్ను గాంచఁగల్గె. ధన్యులమైతిమి, కృతార్థులమైతిమి.

యోగ—సీ దండంబు బ్రహ్మాండ పుండరీకకరండ
మండితనాభిప్రభాండ నీకు

బ్రహ్మ—జోహారు వైదేహా భాహారిహృద్గేహా సా
హార్ధవర్తనోత్సాహా నీకు

నారద — వందనం బరుణోందు సుందరేకుణబృంద
నందితహరిశతానంద నీకు

ఇంద్ర — జేజే బుధాజీవ రాజీవనాజీవ
రాజితవారిదరాజి నీకు

నారద-సీ. ప్రణతి నికురంబములు దివ్యభావ నీకు
పరమసాష్టాంగములు చక్రపాణి నీకు
నిరుపమాంజలులు పరమపురుష నీకు
వరనమస్కారములు గోపబాల నీకు.

[ప్రవేశము:- దేవకీవసుదేవులతో నక్రూరుఁడు]

దేవకి — (కుమారు నాలింగనముఁ జేసికొని) కృష్ణా! కృష్ణా! ఎన్నిదినములకు నిన్నుఁ గాంచగల్గితిమి ? ఎంత కాలమునకు "తనయా" యని సంబోధింప గలిగితిమి? ఈదినమే కదా సుదినము? అన్నా! గోకులబాలా! నీతల్లిని గంటివా ?

శా. అన్నా గోకులబాల మాముక తపస్సామోదలీలా నిను
గన్నారన్ కనుగొంటి నేఁడు మదిసత్కాంతౌఘంబబ్బెగా
ఎన్నాళ్ళయెను నిన్నుఁగానక కృపాహీనాత్మనై తోసితిన్
అన్నా! నీజనని క్షమింపవె దయాహాసంబునన్ బ్రోవవే.

వసుదేవ — తనయా! నినుఁగాంచు కుతూహలముననే చెఱసాలయందు కనరాని కష్టములొందియును జీవింపఁగంటిని. రేపల్లెయందు నీకుశలవార్తలవిని యెపుడు నినుఁగాంతుమో యని దినమొక్క యుగముగాఁ గనుపుచుంటిమి. నేఁడు నీదివ్యరూపము కంటిమి. మావంశభూషణము గంటిమి.

ఉ. కంటిమి భాగ్యకల్పకము కంటిమి పున్నెముప్రోవు నిన్నుగా
కంటిమి వంశభూషణము కంటిమి కామితకామధేనువున్

కంటిమి మానిధానమును కంటిమి మాదగుముద్దుకృష్ణునిన్
కంటిమి జన్మపావనత కల్మషనాశన కంజలోచనా.

శ్రీకృష్ణ—జననీజనకులారా! నాకొఱకై యెంతయో శ్రమించితిరి. నాకొఱకై కష్టనిష్ఠురముల బడితిరి. అకటా! ఇంతవఱకు మిమ్ముల గాంచ నేరకపోతిని. నాతల్లిదండ్రుల నేఁడుఁ గాంచగంటి. అమ్మరో! హతభాగ్యుఁడగు నన్ను నందనునిగా బడయుటచే నెంత దరిలేని దుఃఖసముద్రమున మునిఁగితివిగదా?

సీ. హతభాగ్యుఁడగు నాదు కతమున కడలేని
కష్టము లిఁ దాకఁ గంటివమ్మ
జనకులసంతాపమును లెఁ జేసిన క్రూరు
కొమరుఁ జూడగ నేల కోరితమ్మ
తంత్రములఁ గాక నాతమ్ము లిహింసించు
కలుషుని నన్నేల గంటివమ్మ
అమ్మరో! యిన్నాళ్ళు నెమ్మితల్లినిఁ జూచు
భాగ్యహీనత యుండ వలసెనమ్మ

గీ. కన్నతల్లిని నేను నేకంటినమ్మ
కనులకెంతయు పండువు కలిగెనమ్మ
ఘనత నాకోర్కె ఫలియింప గంటివమ్మ
జనని నన్నింక పాలించి పెనుపుమమ్మా.

(అని తల్లిదండ్రులకు నమస్కరించును.)

నారద—బ్రహ్మాదులారా! ఇట్టి సంతోష సమయమున నీదేవదేవుని, గోవిందుని, నందనందనుని స్తోత్రమొనర్చుచు మంగళము పాడుదము. (అనుబంధము. 46)

మంగళము.

అనుబంధములు.

1. కాపిరాగము—రూపకతాళము.

అందఱు॥ వనధిశయన-మాధవా-ఘనా-ఘనా-ఘనా
భవరశీల-శ్రితవిలోల-జలజలోచనా
వరదా-నా-రా-యణా-భక్తపాలనా॥ వనధి॥

2 బేహాగురాగము- ఆదితాళము.

భూదేవి—ఆలించి పాలింపవే- నామొఱ
ఈలోకమున్ బ్రోవవె-ముకుంద-ముకుంద॥ ఆలించి॥

పాపులచే నతి- బాధలం జెందితి
ప్రోపిచ్చి రక్షింపవే-ఏపారగా నను
కాపాడవే-వర-సద్భక్త సంరక్షణా॥ ఆలించి॥

(3) 1-వ పాటయే

4. శంకరాభరణరాగము - రూపకతాళము.

అందఱు—సంత-సంబు-నెంతో-నిండెగా
మదిలోననూ-భాసురగతి-కరమరుదుగ॥ సంత॥

బ్రహ్మ—శ్రీ-నా-థుం-డున్-బ్రోచున్-మిమ్మున్॥ సంత॥

ఉగ్ర—దేవకి-నీపతి-తోడను-దీపిత-మోదమునందుము॥ సంత॥

వసు—కాంతా-యీధరణిన్-ఎంతో- వరయశమున్ సతో- షము
వెలుగున్-ఘనతన్-సతిగ-నతివ-నినునె-గను టను॥ సంత॥

దేవకి—మేలాయే-నినుపతిగనునేగాంచన్-నిరతము నినుసేవింతున్
ఘనకరుణను పాలింపు-సారశుభం-బారయుచున్-ధీరమ
తిన్ బ్రోచు మవున్-సరసిజనయనుండు నెపుడును॥ సంత॥

కంస—అమ్మా రమ్మా-యశమును చేకొమ్మా,-కొమ్మా నమ్మా-
దము నిటు గైకొమ్మా - పొమ్మా పొమ్మా - తనయునితో
రమ్మా-నీపతితో- దీపితమా - పతివ్రతావ్రభావముఁ నిత్యం
బును గైకొమ్మా॥ నంత॥

5 ఇంగ్లీషునోటు—ఏకతాళము.

సైనికులు—చనుఁడందమార-సురల్ వెండుబార-ధరఁ యేపుమీర
అరుల్ దారిపార-మహాధీరులారా-మదిశూరతఁ మీరగ-
తారలు-వ్రాలఁగ-ధారుణిసోలఁగ వీరులారా॥ చను॥

చంద్రుఁడా యుపేంద్రుఁడా-మహేంద్రుఁడేదిసఁగా
నొంచి-వధించి-ద్రుంచి-సంచ-రింపుడీ-కంసనామముఁ
వినిన-కనిన-జగములెల్ల-తల్లడిల్లగా॥ చను॥

6.7 బేహాగ్ రాగము—పంజాబితాళము.

నారద—సురవరనుతచరణా-స్వరమణా
కరివరావనా-సరసిజనయనా
ధరణి ధరోద్ధరణా- విగమనా॥ సుర॥

మత్స్యకూర్మ-కిటినృసింహ-వామనపరభూభృద్ద్విరామ
దానవారి-రామచంద్ర-దీనానతభరణా॥ సుర॥

8. ధీరశంకరాభరణరాగము.—అటతాళము.

నారద—జయజయ-కంసరాజేంద్రా-జగన్నుతకీర్తి-గుణసాంద్రా
జగన్నుతకీర్తి-గుణసాంద్ర-జగన్నుతకీర్తిగుణసాంద్రా
దుర సద-శైలసమవర్తి-ధరాధరధైర్య-విస్ఫూర్తి॥ జయ॥

9 బిళహరిరాగము—ఏకతాళము.

కంస — కానవా-నారదా-నాశక్తి-నాయుక్తి-నావ్యక్తి-నారక్తి॥
కానవా॥

జగంబులన్-తలంగఁ-జేయుచుఁటుఁగవే
యేటికి-మాటలు-మాటికి-భీతియు-లేకటు-బల్కితి
జ్ఞానము చేటుగ॥ కానవా॥

(10) 8 వ పాటయే.

11 ఇంగ్లీషునోటు - ఆదితాళము.

కంస — ఇదె వెళ్ళెదఁ-ఇలనొంచెదన్-చెండాడెదఁ-అరివరములఁ-విష్ణుఁ-గిష్ణుఁ-భ్రష్టుఁ జేతుఁ-రుద్రుని-నిద్రిన్-గావింతుఁ॥ యిదె॥

యుశంబెల్లఁ-వెసఁ మీరెఁ-సుల్ పారఁ-ధరఁ మీరఁ
భూరిత్రివిక్రమ-విక్రమ మొప్పక-రాక్రమలక్ష్మిని-నొందెదను॥

12, జంజూటి రాగము-ఏకతాళము.

వసు— వనమెంత-వింత-సంతతంబు-నించెగాదె-నీరేజనేత్రి॥ వన॥

దేవకి— సురసాలసాల-నారికేళము ల్-మీరెను నాథా॥ సుర॥

వసు— అరవిందములు-దులవిందగతు-పెమ్మదలుఁ

దేవకి— మదియందమున్-కందరందగన్-మధుబిందులన్
తగ్రెలుగ॥ సుర॥

వసు— కాసారముల్-క సాంతన్-ధీరంబులై-రాజిల్లెగా

దేవకి— శుకపికంబులున్-సురచిరంబులై - వరరుతంబులన్ - ధర
చెన్నారెగా.

కదళీ-దళలీ-నమునా-కపురంబల రెనుగద ||సుర||

వసు—సుమ సముదయములు నెల్లందుఁ - ప్రియుదముననరగ నె
వ్వేళఁ - వసుర భ్రతతనరేఁగా - సరసిజముఖగను ఘన
రీతిఁ
జలనూల్-గిరులఁ-కరగన్-కలికిరలు తెలుగుల ||వన||

13 సారంగరాగము-ఆదితాళము.

కంస—వదలనేచంపక పగతుఁ
కరుణాకలపక - శాంతివిడక - వంతగనక - నొంచన - చెల్లి
యతైనినే-పల్లనశాత్రవుఁ - డుల్లసమూరగపుట్టడే - ఉల్లము
నందుల -నొల్లకు ప్రేమను- తల్లడముందఁగఁ జేయనే-బాయనే
దేవకీ||వదల||

14 కమాజురాగము ఆదితాళము.

దేవకి—నన్నేలవే-అన్నాకృపచేత
కన్నారనన్ను-మన్నించియింక-యిన్నాతిచూచి ||నన్ను||
చెల్లెలినిచంపగనిటు నుల్లంబునొప్పునా - ఉల్లాసమంతబో-
కల్లలనమ్మవంత- పెల్లొందఁజేయకు|| నన్ను||

వసు—చెన్నార ప్రేమను-సంపన్నారవిందనేత్రి
చిన్నారిసోదరి-నీవన్నంగ_చంపయిటు-అన్నాతగవౌన|| చిన్నార||

15 ధన్యాసిరాగము అటచాపుతాళము.

దేవకి—కరుణాత్మురిల కలరే-అరసి బ్రోచువారలేర
చెరసాలబడి శోకా-కరులైతి మకటకటా ||కరు||
కంసుఁడుకుల పాంసనుండయి-కన్నపుత్రులఁజంపెనయ్యో
వంశనాశనమయ్యోనాహా-వంశాకర నీరజాక్షు ||కరు||
తొలిజన్మమున నేను-బాలురె దటిఁ జంపితినొంటో
కలుషకృత్యముఁ జేసినానో-ఆపాపమామానసా న ||కరు||

16 లావణి

గోపాల-బాలసుర-లాలనలోల-కృపాకర-సద్గుణలీలా-
గుణశీలపాల - మునిజాలహృదుజ్వల - సుందర - భాస్వర
ఫాలాగోవింద-గోవింద ॥౧॥

గోవిందనందవర-నందన-నందదమంద-విభందనబృందా-
బృందవనసుమ-రందబిందుచయ-సుందరచరణానందా-
ఆనందా-ఆనందా ॥౨॥

శ్రీసంగర-రంగ-విమలాంగ-సుభృంగ-సురంగదపాంగ-
తరంగా-తరంగ.రింగ-ధవళాంగ-భుజగము-సంగత
సంస్ఫురి-తాంగ-స్ఫురితాంగా-స్ఫురితాంగ ॥3॥

17 ఆనందభైరవిరాగము-అటచాపుతాళము.

దేవకి—వసు—బాలా మమ్మిటుబాసి చనదే- మరల నిన్నుగాంచగ
మాకుకలదే ॥బాల॥

పున్నమచందరు-జోలి నీమోమును యెన్నడు॥ గన నున్న
వారము- కన్నతండ్రిరో ముద్దుబాల ॥బాలా॥

సుకుమార మాభాగ్య - మకలంకమనియుండ-వికలరీతిని-
నకట నిన్నిటు-ప్రకటవనములందోలుటాయె ॥బాల॥

18 సారంగరాగము-అటతాళము.

అందఱు—శ్రీకంస-రాజచంద్ర-ధైర్యసాంద్ర ॥శ్రీకంస॥
లోకచక్ర-విక్రమాఢ్య-వక్రదేవ-దండధర
కరుణా-నతజనభరణ ॥శ్రీకంస॥

రాజరాజ- సార్వభౌమ- రాజమూడ- దివ్యప్రేమ- రమణాజ
నచయభరణా ॥శ్రీకంస॥

19. జంఝూటిరాగము-అటతాళము.

దేవకి—కావుకావురాజేంద్రా
అలుకేల-కో ||కావు||
కనకోడలౌగదా-కవికరంబు చూపుమా
తునుమగ-పాడియే ||కావు||

20. బెహాగ్ రాగము-ఏకతాళము.

కంస—చండశాస-నుండ నేను.కపకవినక
పలుకవలదు-కినుకపొడమిక ||చండ||
అల్లుడైన చెల్లెలైన-పెల్లుకత్రులైనవారి
విలుకుమార్చి-పలుకుమార్చి-కలతకోర్చి-నలచెదర ||చండ||

21. ఇంగ్లీషునోటు-ఏకతాళము.

కంస|| పలువా-తులువా-నగవా-గనవా
తెగవేయుదునిక-పగదీర ||పలువా||
కలువంబడర-పలుకగ దగునే ||పలువా||
వైరమొదవంగ నిట్టాడగ- మీరి మదమును నణగింతుగ-
నీదురుధిరము నింటింటన్-మేదినినిక పారింతున్ ||పలువా||

22. హిందూస్థానిభైరవి రాగము-రూపకతాళము.

కంస —ఇదేమిచిత్రమో-మహానుభావమో
మదీయ్యశక్తిశూలెనో-వికారమో
చిన్నశిశువు-మిన్నుకెగసె.ఎన్నజాలనే
ఏమిసేతునో-శోకం-బాయెన్ ||ఇదేమి||

23. కమాజురాగము ఏకతాళము.

యశోద|| రారగోకుల-సుందరరా రా-యిందిరవర రార
బిరబిర-యిందిరవర రార-బిరబిర-యదువీర ||రార||

వరగుణజాలా-సురుచిరఫాలా-సురసుతఘనలీలా
రారనందన-యదుకుల బాలా-వరదగోపాలా
బిరబిర-వరదగోపాలా॥ రార॥

శుభ్రఖ్యాతిని-సుబ్రహ్మణ్య-సుకవిని నేలుటకు-రాగదే-
సుక-విని-నేలుటకు_సుజనపోషణా-శుభకర రార
సరసిజముఖ రారా_బిరబిరా॥ ॥రార॥

24. మధ్యమావతి రాగము - ఏకతాళము.

యశోద—జో జో జో-ముద్దులగోకులబాల
జో జో జో-సురుచిరఘనశీల॥ జో॥

లాలిసద్గుణ - మణిగణజాల - ఇందిరాముఖ - పంకజలోల
సుందరాంచితా- శశినిభఫాలా- ధీరమునీశ్వర - సముదయ
ఫాలా॥ జో॥

సుగ్రీవాభయము - నొసంగినరామ - ఆవాలిని మదమణచిన
రామ॥ సుగ్రీవా॥

వానరసేనలుజలధినిఁజేరి-వాసిగసేతువుగట్టఁగమీర
పూని వేడినగరువముమీర-సాగరమంతయుపొంగుచుమీరె॥

25. బేహాగ్ రాగము - ఏకతాళము.

శ్రీకృష్ణ—లక్ష్మణా - ధనువునిటు-కొని తెమ్మా
దివ్యబాణములనీ-వందిమ్మా ॥లక్ష్మణా॥

జలధినినొంచెద-లలితస్త్రములఁ - కఁటవకొనర్చెను-కరుణ
నుచూపకక- కాలముతీరిన - దందిమ్మా-వీనికాలముతీరిన-దం
దిమ్మా॥ లక్ష్మణా॥

ఎంతని వేడిన - నెనరుచు మార్గము - వింతగ నివ్వెరవేసుక
నల్పెదు - అంతయు చేతును - చేకొమ్మా - వీనినంతముఁ జే
యుదు చేకొమ్మా॥ లక్ష్మణా॥

26 మోహనరాగము - అటతాళము.

ఉద్ధవ—గోపతనయ-సుగుణచయ
ప్రోవుమమ్మ-శుభమెనయ
కోపముడుగు-మునినిలయ-వరసదయ శ్రీ గోప॥

శ్రీకృష్ణ — లెమ్మభయము వలదుగన-మోద మొదవు భక్తిఘన,
రామడంచు తలచితినా జగదవన శ్రీ॥ లెమ్మ॥

27 యదుకులకాంభోజిరాగము - అటతాళము.

పూతన.—ఈజగముల నాపేరన్న-బెగడొందరె నన్నుగన్న
నగరములు నగములుఁగుల॥ ఈ॥
ధరణీసురులువర-తరుణీజనములుధర-కరకర-
బడుచుచు-బడుగిడపా-దృష్టిగన్న-నెట్టివారు
తట్టుకొను వారలే-పట్టివారి-నట్టుచంపు
నట్టిజగ-జెట్టినేనౌదు॥ నీజగ॥

28. బేహాగ్ రాగము-ఆటతాళము.

పూతన—ననుఁజూడలోకులు-ఘనమోహ-మును నొంద-లేరే
చేరరారే-వేడలేరే-పొందరారే॥ నను॥
కులుకుల-తళుకుల-బెళుకులగాంచి-హార్దమైన వేడడే
వాల్కంటిచూపుల-వలలోన జేరి-హారుఁడైన వేడడే
జనులెంతటివారలు ఆ-మునులెంతటివారలు ఆ-
ఘనమోహినినౌదునుగా॥ నను॥

29. కాపిరాగము - ఏకతాళము,

యశోద—ముద్దాడ-గలుగునదియే గా
మోదభాగ్యా-మిలలోన। ముద్దాడ।
చేరికుమారుల - చెలువము గాంచి-మీరిముఱిపెముల నించు-
కలుకులువినుచును - వరముదమునుగని - సుగుచిరం - తనయు
లనెంతో - పరమాదరణా। ముద్దాడ॥

30. బేహాగ్ రాగము - ఏకతాళము.

శ్రీకృష్ణ—భళి— నాలీలఁదెలియంగ-నెవ్వారలున్నారో॥ భళి॥
పసిబాలుండనై - బహువేసంబులఁ - వరనందాదులఁ
వడినాడించుచుఁ - నాటకమునాడుచును - లోకంబు
నేలుదుఁగదా॥ భళి॥

31. మోహనరాగము - ఏకతాళము.

యశోద—రమ్మా నాసుం-దరముద్దులకృష్ణా-చేరఁగ॥
వలపుల నించుచు-చెలువముగాంచుమ
వరలోకమోహాకరరోచనా॥ రమ్మా॥
తేనియలొలికెడు-తియ్యనిపలుకుల
మానకముద్దుల నొసఁగుచుతనయా॥ రమ్మా॥
మౌక్తికహారముల్-బొజ్జపై వెలయఁగ
ముఱిపెము పించెడి-రాజగోపాలా॥ రమ్మా॥

32 పీలురాగము - ఏకతాళము.

శ్రీకృష్ణ। అమ్మాబుట్టుబంగారు-బండినాకియ్యవే॥ అమ్మా॥
బండిని నియ్యవే - గుఱ్ఱంబునియ్యవే
బండినినెక్కుదు-వనుగునెక్కుదు-పోక్కుచు. క్లిక్లి
మెల్లంగ-మెల్లంగ, నర్-నర్-నర్-॥ అమ్మా॥

రంగారు అంగీలు-సొంపారు టోపీలు
ఇంపారవిల్లంది-యుద్ధంబుచేసేరు-కొట్టేను-ఫట్-ఫట్
వీరుండ-ధీరుండ-సై-సై-సై॥ అమ్మ॥

33 శ్రీరాగము - ఏకతాళము.

బాలురు — సంతసము-నిండారగా-బంతులాటలాడుదము
అదెబంతి కనుమింక-అతివేగవిడిచెదను॥ సంత॥
1 బాలుడు — అందఱు-కొనుండు దీని-కుందగ జేసెద-చిటికలోన॥ సంత॥
ఉద్ధవ — చూడరాగరువమేల-చెండును వట్టెద-వేడుకలర॥ సంత॥
శ్రీకృష్ణ — వృక్షముల్-తనర నెక్కి-వేడుకనాటల-నాడుదము॥ సంత॥
2 బాలక — కాతరం-బేలదాగి-యూతలనాడుద-మిందు జేరి॥ సంత॥

34 తోడిరాగము-అటతాళము.

శ్రీకృష్ణ — రారా-రాజును నే నెతి-లేరా
నన్నింక సేవచేయంగ రారా॥ రారా॥
మింటిలోకమేలగా-ధీరతపుట్టినవాండరా
చెన్నుమీరనాడు-మన్ననంబునొంద-నెన్నిమీరలింక
నన్నుం జేరియుండ-సన్నుతింపు డెల్లవేళ॥ రారా॥
బాలురు — దేవా-లోకాధిపాలుండ-ఏవ
వేదాంతవేద్యుండీవకావ॥ దేవ॥
దేవమార్గము నేలవా-మానుటెల్లను బోవవా
నిన్ను నెన్నంజాల—మన్న మమ్ముంబాల-నమ్మిచేయులీల
లెన్నవేడువార-మన్న మమ్ము బ్రోవవేలా-గోపబాలా॥ దేవ॥

35 బేహాగ్ రాగము-ఏకతాళము.

చంద — వైరంబు మీకింత-సేయుట తగదు
పూర్వంబుచూపుట-మేలుకాదు॥ వైరంబు॥

కమల—సరివైరము మా కేమి లేదు లేదు
పద్మ—వట్టి నేరము మోపుట-సరికాదు
చంద—అమ్మ నీవిట్లు-చేయరాదు
రక్తాక్షి—వీరిమాటల-నమ్మరాదు
పద్మ— }
కమల— } భళీరే-బళిరే-భళీరే-భళిరే-నీమాట మెచ్చేముగా
రక్తాక్షి—ముయ్ నోర్
చంద—ఛీ-పో వైరంబు॥
చంద—చంగావిపావడ - నే తెచ్చియిత్తుగా - బంగరు మడియాలుచేయింతుగా॥ చంగావి॥
పద్మ— }
కమల— } పుట్టు వైరంబు మాకెట్లు-తప్పునుగా
రక్తాక్షి—గట్టి పోరకతో కొట్టినతప్పునుగ
చంద—మీతో కష్టంబు వచ్చిందిగా
రక్తాక్షి—తల కెక్కించుకొన్నావుగా
పద్మ— }
కమల— } పోవే-పోవే-పోవే-పోవే-నీమాటసాగదుర
రక్తాక్షి—ముయ్ నోర్
చంద—ఛీ-పో వైరంబు

66 బేహాగ్ రాగము-ఏకతాళము.

శ్రీకృష్ణ—నను-నల్లుండు తనయుండు-నంచందరున్నారుగా
ఘనమోహంబు-పైకి కల్పించితిగా
వెన్న పాల్మీగడల్ - యెల్లవారిండ్లలో
వాసిగ నతిసిగ్గొని-కీడిచ్చించి మీరుదుడుగదు॥ నను॥

37 కాపిరాగము-ఏకతాళము.

యశోద॥ నిన్నింక సైరింపరా - తుంటరికృష్ణ॥ నిన్నింక॥

నీచోరతనముల - నీతుంటరితనముల-మన్నింపనిక మీఁద-

వినుము కనుము-మదినింక॥ నిన్నింక॥

ఇల్లిల్లు వెదకి నే-నెంతెంతో-యలసితి

నేమన్న విడనింక-తిట్టికొట్టి-కట్టివేతు॥ నిన్నింక॥

38 జంఝూటిరాగము-ఏకతాళము.

శ్రీకృష్ణ॥ అసత్యమీపలుకు-వినోదం బసత్యమీపలుకు

అమ్మరో-అబద్ధమేయగుఁగా-వినోదం॥ బసత్య॥

నన్నుఁదినను నే-నమ్మరో వెఱ్ఱినె-మన్నింపవె వలదే

యశోదా॥ అసత్య॥

భూమికినాకును-ప్రేమమును నిక్కము-ఈ మాటెక్కడిదే-

యశోదా॥ అసత్య॥

39 శంకరాభరణము—ఏకతాళము.

యశోద—నిలునిలు బాలక-యెందులకఁజెగెను-కట్టెదనునినుకొట్టెదను

చెలఁగకుమా-కలఁగకుమా-పలుదోవలపా - రఁగనేలనుము

ద్దులకృష్ణా-ముద్దులకృష్ణా॥ నిలు॥

శ్రీకృష్ణ— దయగనుమానను-తల్లిరో వలవదు - కట్టకుమానను కొట్టకు

మా మన్ననచే నెన్న వెనక-ఎన్నఁడు తప్పుల నే చేయను నను

కట్టకుమా-నను కొట్టకుమా॥ దయ॥

40 మోహనరాగము—ఆదితాళము

గంధర్వులు—నంద-నందన-ఇందిరావరా-యింక బ్రోవుమా॥
సుందరార-విందలోచన-బంధమోచనా
మానిశాపము-బాపియిట్లుల-హీనులైతిమి॥ నం॥
కానవార్జున-తరువులైతిమి-కంటి మిముకృప
నీదు-పాద-నీరజాతము-లాదరంబున
మాదుమదిని-పాదుకొలిపి-మనుపుమాధవా॥ నం॥

41 ఖరహరప్రియ రాగము-ఏకతాళము

శ్రీకృష్ణ—శా-ర-శారద చంద్రు-డలరెను-సుందరాకార॥ శా॥
కైర-వము-లను-మీ రగజాల-వారము నారగ
రాజిలెను గదా
చోరుజారులు-సారగర్వంగాక-గనమునింపుచు-మోగ
ముపెంచుచు-భూరిప్రేమనింద॥ శా॥
సాధుమాన-సమున్నతి చల్లదనము విల్లసిల్ల-కలువప్రేమ-
కళలధామ-కలితభామ-ఈచందమామ-అకసంబునందా-
వికసించేగ॥ శా॥

42 జోగిసావేరి రాగము—ఏకతాళము.

గోపికలు—రారెముదం-బారకృష్ణుల-జూడగా-కోరిక లింపారగా-సుద
తులార-కోరికలింపారగా॥ రారె॥
సరోజనేత్రునిన్-సరోజనాభునిన్ సరోజజాంచితున్
సరోజజార్చితున్

భామరో మా-భాగ్యమెల్లమీరగా-భక్తియుసొంపారగా-
వనజముఖి-భక్తియుసొంపారగా॥ రారె॥
వినోదశీలుఁడే-మనోహరాంగుఁడే-వేణుగోపాలుఁడే- వేద
వేద్యుఁడే
మనసెల్లకృష్ణుని-యందునిలచి - మన్నాథు కడకేగుదము-
లలనా-వెన్నునిశరణొందుదము-కలికీ-సమ్మోదమునుగొం
గుదము॥ రారె॥

43 మోహనరాగము—రూపకతాళము.

గోపికలు—సారసలోచన మోహరి-వరతాపసజాలలోల॥ సారస॥
యుగబాలా శృతిజాలా-మృదుఫాలా శ్రీధవనీ-కరముకరుణ
భక్తినొసఁగి-అరసిమమ్ము-బ్రోవుదేవ॥ సారస॥
గోపాలాకరుణఁజూపి-పాపములన్నియుఁబాపి- మోక్షపదవి
మాకునొసఁగి-మనుపుమునో వాసుదేవ॥ సారస॥

44 సావేరిరాగము—ఆదితాళము

యశోద—శుభముమీరగా-మధురకువేడ్క-చనుమాతనయ॥ శుభ॥
శ్రీకృష్ణ—మనం-బులో-నశో-కమే-లనోజనని
పోయవత్తునా-కనుమతినిచ్చి-పనుపకే-వలదె॥ మనం॥
యశోద—గోవింద నినుగనుచును నానంద-మునుగనితిని యానంద
నినువిడన్-భరమయెన్-వనటచేన్-మనసునగన ॥శుభ
శ్రీకృష్ణ—మనో-వ్యసనమేలకో- జననిరో వెసన్. మరల నిన్ - కని
దనుగద ॥మనం॥

యశోద—నీ-మురిపెపుకలుకుల నెపుడునువిందురా-దినదినమున్-మన
మునసీ-గుణముల నే-ఎట్లురా-మేమున్-మరతుము ॥శుభ॥
శ్రీదయితుండు శుభమిచ్చురా-ఆమోదముగలుగునుమూర్ధ
మునరా - ఘన-యశే-మున-మరి-మను- గనువరసుగుణ
మణి-కరుణగని ॥శుభము॥

45 ఇంగ్లీషునోటు ఏకతాళము.

కంస—ప్రబలఖడ్గధారనీశిరంబుఁజీల్చెదన్-చీల్చెదన్-చీల్చెదరా
బ్రతికిపో-లేవుబాలకా-యీ-నా-డురా

నినుధరబడనలచి-మించెదరా-మించెదరా-మించెదన్

వైరంబారన్-పోరినినుజంపన్-భారంబంతయుతే బాయున్
వీరుఁడౌచు పెలసెదన్ - దర్కవింక బాలకా - బాలకా -
బాలకా ॥ప్రబల॥

46 మోహనరాగము-ఏకతాళము.

కమలా-నాధా-విమలవిభా-కమలా-నాసా- కలుషహారా॥
ప్రముదా-భాసా వరఫలదా - కమలా-నాభాఘనకరుణా
కరివరదా- సురవినుతా- హరివదనా-మురహారణా- సురు
చిర నారదాది-వంద-నీయ్య-శ్రీ ॥కమలా॥

పామలోలా - సాధుపాలా - వేదలీలా సారశీలా- భాను
జాలా-మంధరధారణ - మానివిభావన- కారణ సత్కరు
ణా-సూ-బ్రహ్మా-ణ్యా-వందితా ॥కమలా॥

మంగళం